సాహితీ
గత వారం పుస్తకాలపై సమీక్షలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం : fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
8-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 128, పేజీలు : 10+4 వెల : 6.50

ఈదురుగాలులకు కదిలిన గూడ్సు, ఆరుగురు మృతి 2లో
ఉద్యోగం మానేస్తున్నారని 8 మంది హత్య 5లో



## వైద్య విధాన పరిషత్ రద్దు

### కేబినెట్ నిర్ణయం
### - సమాచార మంత్రి వేణు

**విజయవాడ, జూన్ 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి వైద్య విధాన పరిషత్ (ఏపివివిపి)ని రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి అందులో పని చేస్తున్న 14,653మంది సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగాలలో నియమించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ విషయాన్ని సమాచార పౌరసంబంధాలశాఖా మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ(వేణు) స్పష్టం చేసారు. బుధవారం సాయంత్రం మంత్రి వేణు సిఎం జగన్ అధ్యక్షత జరిగిన మంత్రిమండలి సమావేశంలో నిర్ణయాలను వివరిస్తూ వైద్యపరిషత్ రద్దు ప్రతిపాదన సుదీర్ఘకాలం నుంచి ఉంద న్నారు. ఈ వ్యవస్థను రద్దుచేస్తూ మంత్రివర్గం నిర్ణయంతీసుకుందన్నారు. పౌరసరఫరాల కార్పో ≫2

# 10 వేల మంది 'పెర్మనెంట్'

## కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ

- జిపిఎస్ పేరిట కొత్త పెన్షన్ విధానం
- గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్‌కు రూ. 445కోట్ల రుణాలు
- గ్రూప్- 1, 2 పోస్టుల భర్తీకి ఆమోదం
- టెన్త్‌లో ఉత్తమ విద్యార్థులకు అవార్డులు
- రాష్ట్రంలో 6840 కొత్త పోస్టుల మంజూరు
- సిఎం జగన్ అధ్యక్షతన కేబినెట్ భేటీలో నిర్ణయాలు

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు-2023(జిపిఎస్) పేరుతో కొత్త పెన్షన్ విధానం అమలు, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, 12వ పిఆర్సీ ఏర్పాటుకు సిఎం జగన్ అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రి మండలి సమావేశం నిర్ణయించింది. బుధవారం ఉదయం 11గంటలకు వెలగపూడి సచివాలయంలో సిఎం జగన్ నేతృత్వంలో కేబినెట్ సమావేశం ప్రారంభమైంది. ఈ సమావేశం 63 అజెండా అంశాలను కీలకంగా తీసుకుని చర్చను ప్రారంభించింది. సిపిఎస్ ఉద్యోగుల కోసం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ బిల్లు ప్రవేశపెట్టింది. సిఎం జగన్ తన ప్రజా సంకల్పపాదయాత్రలో భాగంగా సిపిఎస్‌ను రద్దు చేస్తామని ప్రకటించారు. అయితే వాగ్దానం అమలు చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందంటూ ఉద్యోగ సంఘాలు ఆందోళన చేస్తున్న పరిస్థితులున్నాయి.

ఎట్టిపరిస్థితుల్లో సిపిఎస్‌నురద్దుచేస్తామని ప్రభుత్వం ఉద్యోగ సంఘాల నాయకులతో జరిపిన చర్చల్లో స్పష్టం చేసింది. ఈ క్రమంలో నేడు జరిగిన మంత్రి మండలి సమావేశంలో సిపిఎస్ రద్దు చేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. సిపిఎస్ స్థానంలో కొత్తగా గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ ప్రవేశపెట్టేందుకు మంత్రి మండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల



భద్రత కోసం సీపీఎస్ స్థానంలో ఏపీ జీపీఎస్ బిల్లు తీసుకొని వచ్చినట్లు ప్రతిపాదన ఆమోదం సందర్భంగా సిఎం జగన్ వెల్లడించారు. సిపిఎస్ రద్దు చేస్తే అందుకు ప్రత్యామ్నయంగా ఉద్యోగులకు పూర్తి స్థాయి ప్రయోజనం కలిగించేదిశలో నూతన పెన్షన్ విధానం అమలు చేయాలని సిఎం జగన్ అధికారులకు తెలిపారు. గతంలో ఉండే ఒపిఎస్ పథకానికి సమానంగా ఉండేలా జిపిఎస్ అమలవుతుంది. ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తరువాత 50శాతం పెన్షన్ తగ్గకుండా చర్యలు తీసుకుంటారు. గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ ముసాయిదాకు మంత్రిమండలి ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. గ్యారెంటీడ్ పెన్షన్ స్కీమ్ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్-1, గ్రూప్-2 పోస్టు భర్తీకి నిర్ణయం తీసుకుంటున్నట్లు ఏపీ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది .మొత్తం 1000 వరకు పోస్టులను భర్తీ చేసేందుకు సిఎం జగన్ సూత్రప్రాయం అంగీకరించారు.

అందుకు అనుగుణంగా మంత్రి వర్గం సమావేశంలో ప్రతిపాదిత అంశాన్ని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసే చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. పిఆర్సీని క్రమం తప్పకుండా తీసుకుని వచ్చే దిశలో 12 వేతనసవరణకు అంగీకరించింది. ఉద్యోగుల వేతనాలను భారీగా సవరిస్తూ, వారికి పూర్తి స్థాయి ప్రయోజనాన్ని కల్పిస్తూ 12వ పీఆర్సీ ఏర్పాటుకు మంత్రి వర్గం ఆమోదం తెలిపింది. ఈ అంశాన్ని ఇటీవల మంత్రుల కమిటీతో ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల్లో ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు ఈ అంశంపై మంత్రిమండలి కీలక నిర్ణయం తీసుకుంది. 2022 జనవరి1వ తేది నుంచి ఉద్యోగులందరికి ఏరియర్స్‌తో 2.73శాతం డిఎ వర్తింపచేయనుంది. దీనిపై ఇటీవల జరిగిన మంత్రుల కమిటీసమావేశంలో ప్రభుత్వం కీలక వాగ్దానం చేసింది. మంత్రివర్గంలో ఆ ≫2

## 'ముందస్తు' ఉండదు

### అన్నీ షెడ్యూలు మేరకే: సిఎం జగన్

**విజయవాడ,జూన్ 7, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ముందస్తు ఎన్నికల ఉహాగానాలకు సిఎం జగన్ చెక్ పెట్టేసారు. వచ్చే ఏడాది షెడ్యూల్డ్ ప్రకారమే ఎన్నికలు జరుగుతాయని తెల్చిచెప్పారు. ఎపిలో సార్వత్రిక ఎన్నికలు జరగడానికి ఇంకా సమయం ఉన్నప్పటికి సిఎం జగన్ ప్రభుత్వాన్ని రద్దు చేస్తారు, ముందస్తు ఎన్నికలకు వెళ్తారు అని విపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి, అంతే కాకుండా తామె ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధమేనని ప్రకటిస్తున్నాయి. ఆ దిశలో విపక్షాల ప్రయత్నాలు ప్రారంభించాయి. ఈ క్రమంలో బుధవారం జరిగిన మంత్రిమండలి సమావేశం అనంతరం ముందస్తు ఎన్నికలపై మంత్రులతో ఆయా అంశాలపై సిఎం జగన్ మాట్లాడుతూ స్పష్టతను ఇచ్చారు. ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయని తెల్చిచెప్పారు. ఎన్నికలకు ఇంకా మిగిలి ఉన్నది తొమ్మిది నెలలేనన్నారు. ఈ తొమ్మిది నెలలు మనం కష్టపడితే మన అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి స్థాయి గెలుపు మనదేనన్నారు. తొమ్మిది నెలలు పాటు కష్టపడండి, మిగిలినదంతా తాను చూసుకుంటానంటూ మంత్రులతో సిఎం జగన్ తెలిపారు. జనంతో కలిసి ఉండటానికి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరిం ≫2

## కోర్టులో కాల్పులు
### బుల్లెట్ గాయాలతో గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మృతి
3లో

## ఒడిశా రైలు దుర్ఘటన సిగ్నల్ వైఫల్యం కాకపోవచ్చు!
5లో

## ఖరీఫ్‌కు 'మద్దతు' పెంపు



### రైతులకు శుభవార్త చెప్పిన కేంద్రం
### సాధారణ వరి రూ. 2,183, పెసలు రూ. 8,558, వేరుశెనగ రూ. 6,377

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త :** రైతాంగానికి కేంద్రం శుభవార్త చెప్పింది. 2023-24 ఖరీఫ్ సీజనుకు సంబంధించి పంటలపై కనీస మద్దతు ధరను పెంచుతూ కీలక నిర్ణయించింది. ఈ మద్దతు ధర పెంపునకు బుధవారం కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో వివిధ పంటలకు కనీస మద్దతు ధరలను పెంచేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నేపథ్యంలో వరి క్వింటాలుకు 143 రూపాయలు చొప్పున, మూంగ్ దాల్ క్వింటాలుకు 803 రూపాయలు చొప్పున, రాగులు క్వింటాలుకు 268 రూపాయలు పెంచింది. సాధారణ వరి క్వింటాలుకు ప్రస్తుతం 2,040 రూపాయలు ఉండగా దానికి అదనంగా 143 రూపాయల మేర పెంచిన కేంద్రం 2,183 రూపాయలుగా నిర్ణయించింది. అలాగే ఎ గ్రేడ్ ధాన్యానికి కనీస మద్దతు ధర ప్రస్తుతం 2,060 రూపాయలు ఉండగా, దానికి అదనంగా 163 రూపాయలు పెంచిన కేంద్రం, క్వింటాలు 2,203 రూపాయలుగా ఖరారు చేసింది. అదేవిధంగా పెసలు కనీస మద్దతు ధర ప్రస్తుతం 7,755 రూపాయల ఉండగా, దాన్ని 10.4 శాతం మేర పెంచి క్వింటాలుకు 8.558 రూపాయలు చేసింది. హైబ్రిడ్ జొన్నలు క్వింటాలు కనీస మద్దతు ధర 2.970 రూపాయల ఉండగా, దానికి 210 రూపాయలు పెంచి 3,180 రూపాయలకు, రాగులు క్వింటాలు 3,578 రూపాయలు ఉండగా, దానికి 268 రూపాయలు పెంచి 3,846 రూపాయలు, వేరుశెనగ క్వింటాలుకు 3,578 రూపాయల నుండి 268 రూపాయలు పెంచి 6,377 రూపాయలు చేసింది. సజ్జలు ఎంఆర్‌పి రూ.150 పెరిగి ధర రూ.2500కు చేరింది. పత్తి మధ్యస్థాయి పింజ రూ.6,620,పత్తి పొడువుపింజ రూ.7020 కనీస ధర నిర్ణయించింది.

## నీటి నిల్వలు పుష్కలం: మంత్రి అంబటి

### ప్రకాశం బ్యారేజివద్ద డెల్టాకు సాగునీరు విడుదల చేసిన మంత్రి

**విజయవాడ,జూన్7,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మూడు పంటల సేద్యానికి అనుగుణంగా సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలున్నాయని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు స్పష్టం చేసారు. ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ తరుణం ప్రారంభ కావడానికి ఇంకా నెల వ్యవధి ఉన్నా ముందుగానే సాగునీరు విడుదల చేస్తున్నామన్నారు. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద ఖరీఫ్ సీజన్ వ్యవసాయ అవసరాల కోసం కృష్ణా డెల్టాకు 1000 క్యూసెక్కుల నీటిని మంత్రి అంబటి రాంబాబు బుధవారం ఉదయం విడుదల చేసారు. ఆయనతో పాటుగా మంత్రి జోగి రమేష్, విజయవాడ నగర కేంద్ర, పశ్చిమ నియోజకవర్గాల శాసనసభ్యులు మల్లాది విష్ణువర్ధన్, వెల్లంపల్లి శ్రీనివాస్, దూలం నాగేశ్వరరావు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఢిల్లీరావులు, ఇరిగేషన్ అధికారులు కృష్ణమ్మకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి, పూలు, పండ్లు, గాజులు, పసుపు, కుంకుమ, సారెను సమర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి మాట్లాడుతూ కృష్ణా, గుంటూరు జిల్లాల కాల్వలకు నీరు విడుదల చేసినట్లు తెలిపారు. గతంలో జూన్ నెలాఖరుగాని, జూలై మొదటివారంలోగాని నీరు వదిలేవారన్నారు.

అయితే ముఖ్యమంత్రి జగన్ ముందస్తు ప్రణాళికతో రిజర్వాయర్‌లో నీరు సమృద్ధిగా ఉందన్నారు. నీరు ముందుగానే విడుదల చేయడం వలన ఖరీఫ్ సాగు ముందు ఆరంభమగుతుందన్నారు. మూడు పంటల సాగుతో పాటు ప్రకృతి విపత్తుల నుంచి రైతులకు ఇబ్బంది ఉండదన్నారు. పులిచింతలలో 34 టీఎంసీల నీరు ఉందన్నారు. అక్కడి నుంచే నీటిని రైతుకు అందిస్తున్నామన్నారు. పట్టిసీమ నుంచి తీరు తెచ్చే అవసరం ప్రస్తుతం లేదన్నారు. సిఎం జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత సాగునీటికి కొరత లేదన్నారు. వరదలు వచ్చినప్పుడు తట్టుకోవడానికి సన్నద్ధంగా ఉనా న్నమన్నారు. విజయవాడలో కృష్ణానది ముంపు ప్రమాదం ఉన్నచోట రిటైనింగ్ వాల్ కట్టడం వలన ఎంతో ప్రయోజనం ఉందన్నారు. ప్రస్తుతం విడుదల చేసిన నీటి వలన 13 లక్షల ఎకరాల డెల్టాకు ప్రయోజనం లభిస్తుందన్నారు. నీటిని విడుదల చేసినందున రైతులు త్వరగా నారుమళ్లు, పంటలు వేసుకోవాలని రైతులను కోరుతున్నట్లు తెలిపారు. మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ వరుణదేవుడి ఆశీస్సులతో ప్రాజెక్టులన్ని జలకళలో నిండిపోయాయన్నారు. రైతులకు సిఎం జగన్ పాలనలో దిగుబడి అధికంగా వచ్చిందన్నారు. మద్దతు ధర కుడా లభించిందన్నారు. ఈ రోజు కృష్ణా డెల్టా వాసులకు పండుగ రోజనన్నారు.



బుధవారం విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద డెల్టాకు సాగునీటిని విడుదల చేస్తున్న మంత్రిఅంబటిరాంబాబు

## వానలు.. వచ్చేశాయ్!



### రేపు కేరళను తాకనున్న నైరుతి పవనాలు, ఆంధ్ర, తెంగాణకు వర్షసూచన

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** మండుటెండల్లో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు భారత వాతావరణ శాఖ శుభవార్త చెప్పింది. మరో 24 గంటల్లో దేశంలోకి నైరుతి రుతు పవనాలు ప్రవేశించనున్నాయి. ఈ మేరకు ఈ విషయాన్ని బుధవారం భారత వాతావరణ శాఖ (ఐఎండి) తాజాగా ప్రకటన చేసింది. నైరుతి రుతుపవనాలు తొలుత కేరళ తీరాన్ని తాకనున్నాయని వెల్లడించింది. ఆ తర్వాత క్రమంగా దేశంలోని అన్ని ప్రాంతాలకు రుతు పవనాలు విస్తరించనున్నాయని తెలిపింది. దీని ప్రభావంతో కేరళ, తమిళనాడు, లక్షదీప్, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. కాగా తీవ్ర తుపానుగా మారిన సైక్లోన్ బైపర్ జాయ్ వల్ల వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా ఈ నెల 4వ తేదీన రుతుపవనాలు కేరళకు రానున్నట్లు మే నెలలో భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అండమాన్ నికోబర్ దీవుల్లో రుతుపవనాల రాక మందగించడంతో మరల అది కూడా వాయిదా పడినట్లు మంగళవారం వెల్లడించింది. అయితే బైపర్ జాయ్ తీవ్ర తుపాను కారణంగా రుతుపవనాల కదలికలో మార్పులు చోటు చేసుకుని వాటి విస్తరణ వేగంగా జరిగింది. దీనికి తగినట్లుగా దక్షిణ అరేబియా సముద్రం మీదుగా గాలులు వీస్తున్నాయని వాతావరణ శాఖ వివరించింది. ఈ గాలులు క్రమంగా బలపడుతున్నాయని చెప్పింది. అలాగే ఆగ్నేయ అరేబియా సముద్ర ప్రాంతంలో ఆకాశం మేఘావృతమై ఉందని, ఇవన్నీ రుతు పవనాల రాకకు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది. కాగా తమిళనాడులో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.



### ఔను! వాళ్లిద్దరు కౌగిలించు కున్నారు.. ముద్దులు కూడా..

తిరుమల ఆలయం సమీపంలో సినీ నటి కృతిసనన్, దర్శకుడు ఓంరౌత్ తీరు వివాదాస్పదం
3లో

## ఠాకూర్‌తో రెజ్లర్ల భేటీ



### కేంద్ర మంత్రికి 5 డిమాండ్లు ప్రకటించిన రెజ్లర్లు
### 15 దాకా ఆందోళన వాయిదా

**న్యూఢిల్లీ, జూన్ 7:** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటోన్న బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్‌కు వ్యతిరేకంగా రెజ్లర్లు చేపట్టిన నిరసనలో బుధవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ ఆందోళనపై స్పందించిన కేంద్రప్రభుత్వం వారిని మరోసారి చర్యలకు ఆహ్వానించింది. ఈ క్రమంలోనే కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ ఠాకూర్‌తో రెజ్లర్లు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ముందు రెజ్లర్లు 5 డిమాండ్లను ఉంచినట్లు తెలుస్తోంది. బుధ వారం ఉదయం బజ్‌రంగ్ పునియా, సాక్షి మాలిక్ చర్చల నిమిత్తం అనురాగ్ ఠాకూర్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా రెజ్లర్లు 5 డిమాండ్లను కేంద్ర మంత్రి ముందుంచినట్లు తెలిపింది. ఆ డిమాండ్లు ఇలాఉన్నాయి. భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవిని మహిళకు అప్పగించాలి. బ్రిజ్ భూషణ్ గానీ, ఆయన కుటుంబసభ్యులుగానీ రెజ్లింగ్ సమాఖ్యలో భాగంకాకూడదు. రెజ్లింగ్ సమాఖ్యలో అవినీతి ఆరోపణలువచ్చిన నేపథ్యంలో పాలక మండలికి పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి. ఏప్రిల్ 28న జంతర్‌మంతర్ వద్ద జరిగిన ఉద్రిక్తతల కారణంగా మాపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను రద్దు చేయాలి. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి. కాగా ప్రభుత్వంతో రెజ్లర్లు చర్చలు జరపడం వారంలో ఇది రెండోసారి.



బుధవారం సెర్బియాలోని బెల్‌గ్రేడ్‌లో మహాత్మాగాంధీ విగ్రహంవద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# పరిహారం కోసం తప్పుడు క్లెయిమ్‌లు!

**భువనేశ్వర్, జూన్7:** ఒడిశా రైలు ప్రమాద ఘటన మిగిల్చిన విషాదం యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేస్తే కొంత మంది దురాశపరులు చనిపోయిన వారి ఆత్మలు కూడా క్షోభించేలా ప్రవర్తిస్తూ మరింత గాయపరుస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే పరిహారం సొమ్ములు కాజేయడానికి ఎంతకైనా తెగిస్తున్నారు. ఇంకా ఎవరూ గుర్తించని మృతదేహాల వద్దకు వచ్చి అవి తమవారివేనంటూ లేని కన్నీళ్లను ఒలకబోస్తున్నారు. ఆదివారం చోటుచేసుకున్న ఓ ఘటనతో ఒడిశా ప్రభుత్వ అధికారులు రైల్వే అధికారులను అప్రమత్తం చేశారు. ఒడిశా రైలు ప్రమాదంలో మృతిచెందిన ప్రయాణికుల మృతదేహాలను భద్రపరిచిన బాలాసోర్‌లోని తాత్కాలిక శవాగారం వద్ద అధికారులు బిజీగా ఉన్నారు. కొంతమంది బాధితులు తీసుకొచ్చిన పత్రాలను పరిశీలిస్తున్నారు. ఇంతలో 40 ఏళ్ల ఓ మహిళ అక్కడికి వచ్చింది. తన పేరు గీతాంజలి దత్తా అని, తాను కటక్ నుంచి వచ్చానని తెలిపింది. జూన్2న ప్రమాదానికి గురైన కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ రైల్లో తన భర్త ప్రయాణించాడని అతడి ఆచూకీ తెలియడంలేదని అధికారులకు చెప్పింది. అధికారులకు ఆమె కొన్ని ఫొటోలు చూపించి అందులో ఆమె భర్త ఉన్నారేమో చూసుకోవాలని పోలీసులు సూచించారు. ఆమె కొన్ని ఫొటోలను చూసిన తర్వాత ఓ వ్యక్తి ఫొటో చూపిస్తూ అతడే తన భర్త అని చెప్పింది. అయితే అలా చెపుతున్నప్పుడు ఆమె ముఖంలో ఎలాంటి విచారణ లేకపోవడాన్ని ఓ అధికారి గుర్తించారు. ఆమె ప్రవర్తనా తీరుపై అనుమానం వచ్చి పక్కకు తీసుకెళ్లి విచారించారు. కటక్‌లో ఆమె ఎక్కడ ఉంటారో చిరుమానా అడిగి తెలుసుకుని అక్కడి పోలీసులను అలర్ట్ చేశారు. కటక్ జిల్లాలోని బారంబాలో ఆమె భర్త బతికే ఉన్నారని అక్కడి పోలీసులు కాసేపటి తరువాత చెప్పారు. గీతాంజలిని అదుపుకలోకి తీసుకుని గట్టిగా మందలించడంతో మృతులకు కుటుంబాలకు ప్రభుత్వం అందించే పరిహారం కోసం తాను అలా చేసినట్లు అంగీకరించింది. ఆమెను మందలించి వదిలేసిన పోలీసులు ఆ తర్వాత అధికారులను అప్రమత్తం చేశారు.

అయితే కథ ఇంతటితో ముగిలేదు. కటక్ వెళ్లిన తర్వాత గీతాంజలికి చేదు అనుభవం ఎదురైంది. ఆమెపై ఆమె భర్త బిజయ్ దత్తా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నేను చనిపోయినట్లు చిత్రీకరించి, ప్రజాధనాన్ని కాజేసేందుకు ప్రయత్నించిన మోసపూరిత చర్యలకు పాల్పడిన నా భార్యపై కఠిన చర్యలు తీసుకోండి అంటూ బిజయ్‌దత్తా తన ఫిర్యాదులో కోరారు. బిజయ్, గీతాంజలి గత 13 ఏళ్లుగా వేర్వేరుగా ఉంటున్నారు.

ఒడిశా ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలకు ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల పరిహారం ప్రకటించింది. ప్రధాని నరేంద్రమోడీ రూ.2 లక్షల పరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున పరిహారం అందిస్తామని రైల్వే మంత్రిత్వశాఖ ప్రకటించింది. ఈ సొమ్మును కాజేసేందుకు కుట్రపూరిత చర్యలకు పాల్పడే ముప్పు ఉన్నట్లు తాజా ఉదంతం బహిర్గతం చేసింది.

# 10 వేల మంది 'పెర్మనెంట్'

≫ మేరకు నేడు తీర్మానం చేసారు. ఉద్యోగులకు అంటే కొత్తగా ఏర్పాటైన జిల్లా ఒప్పంద కాంట్రాక్టు కేంద్రాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు అద్దె అలవెన్సు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. మంత్రి మండలి సమావేశంలో హెచ్‌ఆర్‌ఏను 12శాతం నుంచి 16శాతానికి పెంచుతూ తీర్మానం చేసారు. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ఆమోదం తెలిపింది.దీని వలన 2014 జూన్2నుంచి పనిచేస్తున్న 10వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు ప్రయోజనం జరుగుతుంది.జగనన్న అమ్మఒడి పథకాన్ని జూన్ 28వ తేదిన అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.18.58లక్షల వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్ల స్మార్ట్ మీటర్ల బిగింపునకు రూ.6,888 కోట్లు వ్యయం చేసేందుకు మంత్రివర్గం ఆమోదించింది.గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్ నెట్ కోసం రూ.445 కోట్ల రుణాల కోసం కెబినెట్ అనుమతినిచ్చింది రాష్ట్రంలోని కొత్త మెడికల్ కళాశాలలకు 706 పోస్టుల భర్తీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.చిత్తూరు డైరీ ప్లాంటుకు చెందిన 28 ఎకరాల భూమిని లీజు ప్రాతిపదికన ఇచ్చేందుకు కేబినెట్ అంగీకరించింది. ఏపీ పౌరసరఫరాల కార్పోరేషన్ ద్వారా రూ.5వేల కోట్ల రుణ సేకరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.పదో తరగతి పరీక్షల్లో ప్రతి కనబర్చిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ప్రధానం చేయడానికి నిర్ణయించింది.జూన్12 నుంచి 17వ తారీఖు వరకు పాఠశాల విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి విద్యాకానుక వారోత్సవాలను నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించింది. విశాఖపట్టణంలో మార్చిలో జరిగిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో ఎంవోయూలపై సంతకాలు చేసిన పలు కంపెనీలకు భూమిని కేటాయించాలనే నిర్ణయానికి కేబినెట్ ఆమోదం తెలిపింది. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న గ్రూప్-1, గ్రూప్-2 పోస్టు భర్తీకి నిర్ణయం తీసుకుంటున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. మొత్తం 1000 వరకు పోస్టులను భర్తీ చేసేందుకు సిఎం జగన్ సూత్ర ప్రాయం అంగీకరించారు.అందుకు తగినట్లుగా మంత్రిమండలి సమావేశం గ్రూప్-1,గ్రూప్-2 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపింది.రాష్ట్రంలో 6,840 కొత్త పోస్టుల మంజూరు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఇందులో పోలీసు బెటాలియన్ ఖాళీలు 3,920 పోస్టులు ఉన్నాయి.2,118కొత్త మెడికల్ కాలేజీలతో సహ మరి కొన్ని శాఖల్లో ఖాళీ పోస్టులు ఉన్నాయి.ఇవన్నీ భర్తీ చేయడానికి మంత్రిమండలి ఆమోదించింది. బీసి రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో రెగ్యులర్ ఉద్యోగుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. సహకార సంఘాల్లో సూపర్ న్యూమరీ పోస్టుకు, కడప మానసిక వైద్య కళాశాలల్లో 116 పోస్టుల భర్తీకి మంత్రిమండలి ఆమోదం తెలిపింది.సీతారగారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అప్‌గ్రేడ్‌కు ,కొత్తగా 23 పోస్టులకు కేబినెట్ ఆమోదం తెలిపింది.పలాసలో కిడ్నీ రిసెర్చ్ సెంటర్, దయాలసిస్ యూనిట్‌కు 41 మెడికల్ ఆఫీసర్లకు ఆమోదం కేబినెట్ ఆమోదం తెలిపింది.476 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో నైట్ వాచ్‌మెన్ పోస్టులకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది.ఆ గ్రికల్చర్ మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్‌లో డిప్యూటీ ఈఈ పోస్టును ఈఈగా అప్‌గ్రేడ్ చేసారు.రాష్ట్రంలోని వివిధ శాఖల్లో గుర్తించిన శాఖల్లో ఖాళీలన్నింటిని భర్తీ చేయాలని ఈ సమావేశంలో సీఎం జగన్ ఆదేశించారు.కొత్తగా నిర్మించి అయిదు మెడికల్ కాలేజిల్లో ఈ విద్యాసంవత్సరం నుంచి 706 వరకు విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్న నేపథ్యంలో వారికి నాణ్యమైన ఆధునిక వైద్యవిధానం అందాలని సిఎం జగన్ వ్యాఖ్యానించారు.

# 'ముందస్తు' ఉండదు

≫చండి. మనం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా చెప్పగలిగామన్నారు. గడప, గడపకు కార్యక్రమంలో మన ప్రజాప్రతినిధులు,ఇంటింటికి వెళ్లిన సందర్భంలో ప్రజలనుంచి వచ్చిన సమస్యలను పరిష్కరించడానికి మంచిచొరవ చూపించారన్నారు.జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి మంచి స్పందన వచ్చిందన్నారు. ప్రతి పథకాన్ని అవినీతికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. ఉద్యోగులు ఏళ్ల తరబడి ఉద్యమిస్తున్న సిపిఎస్ రద్దు కార్యక్రమాన్ని అమలు చేయగలిగామన్నారు. 10వేల మంది ఒప ్పంద ఉద్యోగులకు క్రమబద్దీకరించామన్నారు.మనం ఏమీ చేయలేమని విపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.అయినప్పటికి ప్రజలతో ఉంటున్నారంటే,దానికి కారణం చేస్తామన్న పనులు 98శాతం దాకా పూర్తి చేసామన్నారు.చెబితే జగన్ చేస్తాడనే నమ్మకం ప్రజల్లో ఉందన్నారు.మనం ఇప్పటికన్నా మంచి ప్రభావితమైన రీతిలో వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధిస్తామన్నారు.చంద్రబాబు ఎత్తులు,జిత్తులు జనం నమ్మరన్నారు.మీరు చేయాల్సిందల్లా మనం చేసిన,చేసిన పనులు ప్రజలకు వివరించాలన్నారు. ప్రజలతో మనం ఇంట్రాక్ట్ అవుతన్న సందర్భంలో కొంతమంది విపక్షాల అభిమానులు పలు ఎత్తుగడలు వేస్తుంటారన్నారు.వాటిని కుడా సమన ్వయంతో తట్టుకోవాలన్నారు.ఎన్నికలకు ఇంకా 9 నెలలు కాలం ఉందనే అలసత్వం లేకుండా ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలన్నారు.



బుధవారం నవీముంబయిలో టిటిడి ఆలయ నిర్మాణం భూమిపూజలో పాల్గొన్న మహారాష్ట్ర సిఎం ఫడ్నవిస్, టిటిడి చైర్మన్ సుబ్బారెడ్డి తదితరులు

# కెనడాలో 700 మంది భారత విద్యార్థుల ఆందోళన

**కెనడా, జూన్ 7:** కెనడాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన భారతీయ విద్యార్థుల్లో సుమారు 700 మంది భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. ఫేక్ అడ్మిషన్ లెటర్లతో దేశంలోకి అడుగుపెట్టారని ఆరోపిస్తూ వారందరిని ఇండియా పంపించేందుకు కెనడా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఇమ్మిగ్రేషన్ అధికారులు ఈ విద్యార్థులకు నోటీసులు జారీచేశారు. చదువు పూర్తిచేసి ఉద్యోగాలు చేసుకుంటున్న వారికీ నోటీసులు అందాయి. దీంతో విద్యార్థులంతా ఆందోళనకు దిగారు. కెనడాలోని వివిధ వర్సిటీల్లో చదువుతున్న ఇండియన్ స్టూడెంట్లు, వివిధ ఉద్యోగాలుచేస్తున్న వారు రోడ్డెక్కారు. నోటీసులు అందుకున్న వారిలో ఎక్కువ మంది పంజాబ్‌కు చెందిన వారేనని సమాచారం. మిస్సిసాగా సిటీలోని కెనడా బార్డర్ సర్వీస్ ఏజెన్సీ (సిబిఎస్ఎ) ప్రధాన కార్యాలయం ముందు భారతీయ విద్యార్థులు ఆందోళన చేస్తున్నారు. లంగర్ తరహాలో రోడ్డుపైనే వంటలు చేసుకుని తింటూ, రాత్రుళ్లు కూడా అక్కడే నిద్రిస్తున్నారు. చదువులో టాపర్లుగా ఉన్న తమకు ఫేక్ అడ్మిషన్ లెటర్లతో కెనడా రావాల్సిన అవసరం ఏముందని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. తమలో కొంత మంది ట్రావెల్ ఏజెంట్ల చేతిలో మోసపోయామని చెప్పారు. బాధిత విద్యార్థులపైన చర్యలు తీసుకోవడమేంటని వారు నిలదీస్తున్నారు. సాయం చేయాలంటూ ఇమ్మిగ్రేషన్ వ్యవహారాల మంత్రి సియాన్ ఫ్రాజర్‌ను అభ్యర్థించగా, న్యాయం చేస్తామంటూ ఆయన హామీ ఇచ్చారని విద్యార్థులు చెబుతున్నారు. కాగా కెనడాలోని కొంతమంది రాజకీయ నాయకులు ఈ ఆందోళనలకు మద్దతుగా నిలుస్తున్నారు.

# ఈదురుగాలులకు కదిలిన గూడ్స్

## చక్రాల కిందపడి ఆరుగురు దుర్మరణం

**ఝాజ్‌పూర్,జూన్ 7:** ఒడిశాలో ఐదురోజులక్రితం జరిగిన మూడురైళ్ల ఢీ ప్రమాదం మరువకముందే వరుసవెండి ప్రమాదాలు ఎదురవుతున్నాయి. సికింద్రాబాద్ అగర్తలా ఎక్స్‌ప్రెస్‌రైలులో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడింది. అదేవిధంగా బెంగాల్‌లోని కోల్‌కత్తా సెక్షన్‌లో అజ్మీర్‌వెళ్లే రైలులో షార్ట్‌సర్క్యూట్ ఏర్పడటంతో ప్రయాణీకులు బెంబేలెత్తిపోయారు.ఇపుడు తాజాగా మరో రైలు ప్రమాదంజరిగింద. ఇక్కడి ఝాజ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో గూడ్స్‌రైలుకు చెందిన నిరుపయోగ బోగీ చక్రాలకింద నలిగి ఆరుగురు కార్మికులు మృతిచెందారు. రైల్వేస్టేషన్‌లో కొంత కాలంగా ఇంజన్‌లేని గూడ్స్‌రైలు నిలిపి ఉంది. బుధవారం రైల్వేమరమ్మతులు చేయడానికి కార్మికులు రాగా ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీనితోగూడ్స్‌బోగీ కింద రైల్వే కార్మికులు తలదాచుకున్నారు. ఆ సమయంలో భారీ ఈదురుగాలులకు బోగీలు కదలడంతో రైలు చక్రాల కింద నలిగిపోయి ఆరుగురు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మరికొందరికి తీవ్ర గాయాలయ్యాయి.

# అత్యంత ఖరీదైన నగరంగా న్యూయార్క్



**వాషింగ్టన్, జూన్ 7:** ప్రవాసులు నివసించడానికి ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన నగరంగా న్యూయార్క్ నిలిచింది. గతంలో ఈ స్థానంలో ఉన్న హాంకాంగ్ ఇప్పుడు ద్వితీయ స్థానానికి చేరింది. మరోవైపు అద్దెలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో సింగపూర్ ఈ జాబితాలో తొలి ఐదు స్థానాల్లోకి ఎగబాకింది. అధిక ద్రవ్యోల్బణం, అద్దెలు పెరగడమే న్యూయార్క్‌లో ప్రవాసులు నివసించడం అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిందని 'ఈసీఏ ఇంటర్నేషనల్స్ కాస్ట్ ఆఫ్ లివింగ్ ర్యాంకింగ్స్ 2023' నివేదిక తెలిపింది. జెనీవా, లండన్ ఈ జాబితాలో వరుసగా మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి. గత యేడాది 13వ స్థానంలో ఉన్న సింగపూర్ ఈ సారి ఏకంగా తొలి ఐదు నగరాల జాబితాలోకి ఎగబాకడం విశేషం. సాధారణంగా ఆసియా నగరాలు ఈ జాబితాలో కిందకు వెళుతూ ఉంటాయి. ఇతర ప్రాంతాలతో పోలిస్తే ద్రవ్యోల్బణం తక్కువగా ఉండడమే దీనికి కారణం. కానీ ఈ సారి ట్రెండ్‌కు భిన్నంగా సింగపూర్‌పైకి ఎగబాకింది. ఈ జాబితాలో ఇస్తాంబుల్ ఏకంగా 95 స్థానాలు పైకి ఎగబాకి 108వ స్థానంలో నిలిచింది. అధ్యక్షుడు ఎర్డోగాన్ ఆర్థిక విధానాల వల్ల ఇటీవల టర్కీలో ధరలు 80శాతం పెరిగాయి. ఇదే ఇస్తాంబుల్ తక్కువ సమయంలో ఖరీదైన నగరంగా మారడానికి దోహదం చేసింది. వినియోగ వస్తువులు, సేవల ధరలు, అద్దెలను ఆధారంగా చేసుకొని ఈసీఏ ఇంటర్నేషనల్ ఈ జాబితాను సిద్ధంగా చేస్తుంది. 120 దేశాల్లోని మొత్తం 207 నగరాలకు ర్యాంకులను కేటాయిస్తోంది.రష్యా నుంచి వలసలు పెరుగుతున్న నేపథ్యంలో దుబాయ్‌లో అద్దెలు దాదాపు 33 శాతం పెరిగాయి. దీంతో ఈ నగరం జాబితాలో 12వ స్థానంలో నిలిచింది. ఐరోపాకు చెందిన చాలా నగరాలు ఈ జాబితాలో పైకి ఎగబాకాయి. కానీ నార్వే, స్వీడన్ సిటీలు మాత్రం బలహీన కరెన్సీల కారణంగా కిందకు దిగజారాయి. తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా ఫ్రాన్స్ నగరాలు కూడా ఖరీదైన నగరాల జాబితాలో కిందకు వెళ్లాయి. బలహీన కరెన్సీ, తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా ఫ్రాన్స్ నగరాలు కూడా ఖరీదైన నగరాల జాబితాలో కిందకు వెళ్లాయి. బలహీన కరెన్సీ, తక్కువ ద్రవ్యోల్బణం కారణంగా చైనా నగరాలు కూడా ప్రవాసులు నివసించడానికి ఖరీదు విషయంలో అనువుగా మారాయి.

# వైద్య విధాన పరిషత్ రద్దు

≫రేషన్ ద్వారా రూ.5వేల కోట్లు రుణసేకరణకు మంత్రి మండలి ఆమోదం తెలిపిందన్నారు. సిఎం జగన్ అన్ని వర్గాలకు ప్రయోజనం కల్పించే దిశలోనే నిర్ణయాలు తీసుకుంటారన్నారు.అన్నట్లుగానే ఉద్యోగులు సిపిఎస్‌ను రద్దు చేసి జిపిఎస్‌ను అమలులోకి తీసుకుని వచ్చిందన్నారు.అనంతపురం,సత్యసాయి జిల్లాలో విండ్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు మంత్రి మండలి ఆమోదం తెలిపినట్లు స్పష్టం చేసారు.రూ.5లక్షల లోపు ఆదాయం ఉన్న దేవాలయాలను కమిటీలకు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఈ ఆలయాల నిర్వహణ బాధ్యత అర్చకులదేనన్నారు.ఐదేళ్ల పాటు ఈ నిర్ణయం అమలులో ఉంటుందన్నారు.పాడి రైతులకు సరైన ధర కల్పించామన్నారు. ఇవాళ పాలసేకరణ పెరిగిందన్నారు.పాల ధర పెరిగిందన్నారు.అమూల్ వల్ల పాడి రైతులకు మేలు జరిగిందన్నారు. పాఠశాలలు ప్రారంభం అయ్యేనాటికి విద్యాకానుక కిట్స్‌ను విద్యార్థులకు అందించాలని మంత్రివర్గం నిర్ణయించుకుందన్నారు.మూడవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంపుకు నిర్ణయాన్ని మంత్రి మండలి తీసుకుందన్నారు.విశాఖ మానసిక వైద్యశాలలో 11 పోస్టుల భర్తీకి నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఒడిశా రైలు ప్రమాద ఘటనల్లో మృతులకు కేబినెట్ సంతాపం తెలిపినట్లు వెల్లడించారు.బాధితుల కోసం 50 అంబులెన్స్ పంపించినటు ్ల తెలిపారు.ఇందుకు మంత్రిమండలి సమావేశం ఆమోదం తెలిపిందన్నారు.రాష్ట్రంలో ఆధార్‌కార్డుకు చట్టబద్ధతను కల్పించారు. ఆంధ్రప్రదేశ్ ఆర్డినెన్స్-2023 ద్వారా చట్ట సవరణ చేసారు.దీని వలన ఆధార్ కార్డు లీగల్ ఐడెంటీ వస్తుంది,ఈ ఆర్డినెన్స్‌ను మంత్రి వర్గం ఆమోదించింది. 2017- డెఫ్ ఒలింపిక్స్ టెన్నిస్‌లో మిక్స్‌డ్ డబుల్స్‌లో కాంస్య పతకం విజేత ఇండియన్ డెఫ్ టెన్నిస్ కెప్టెన్ కుమారి షేక్ జాఫ్రిన్‌కు సహకార శాఖో డిప్యూటీ రిజిస్ట్రార్ గ్రూప్-1 సర్వీసు కింద నియమాకం చేసేందుకు మంత్రి సమావేశం నిర్ణయించింది.,సమచార పౌరసంబంధాల రాష్ట్ర కమీషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**8-6-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర
పంచమి రా.10-41; శ్రవణం రా.10-51
శే.వర్జ్యం ఉ.05-42;
తిరిగి వర్జ్యం తె.02-34 ల 04-03
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది. చర్చలు వాయిదా.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. రుణాలు తీరుస్తారు.

**మిథునం:** బంధు, మిత్రులతో మనస్పర్థలకు అవకాశాలున్నాయి.

**కర్కాటకం:** రుణాలు చేస్తారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**సింహం:** వ్యాపారులకు ఆశించిన లాభాలు ఉండకపోవచ్చు. విద్యార్థులకు విజయం.

**కన్య:** వృథా సంచారం చేస్తారు. ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** గృహ, భూ వసతులు ఏర్పాటు చేసుకుంటారు. విద్యార్థులకు బాగుంటుంది.

**వృశ్చికం:** సాహిత్య సభల్లో పాల్గొంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** వృత్తి ఉద్యోగాల్లో వున్నవారికి బాగుంటుంది. శుభ వార్తలు వింటారు.

**మకరం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కుంభం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. రుణాలు చేస్తారు.

**మీనం:** సోమరితనం దరిచేరనివ్వకండి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - SINGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 155144
2nd Prize Rs.7000/- 58069
3rd Prize Rs.3500/-
19432 20365 41968 49674 60954
62230 67203 70064 70411 79332
4th Prize Rs.200/-
1390 1642 2885 3431 4343 4466 5671
8524 8703 9506
5th Prize Rs.100/-
0029 1628 6630 7564 7733 7785 7841
8197 8709 9063
6th Prize Rs.50/-
0066 1569 2722 4506 6151 7414 8924
0184 1616 2832 4543 6174 7530 8991
0198 1621 2852 5097 6306 7647 9229
0305 1708 2876 5147 6421 7671 9290
0424 1717 3122 5232 6588 7884 9413
0440 1724 3435 5276 6727 7918 9490
0443 1880 3497 5327 6743 7931 9796
0622 2002 3543 5521 6931 8025 9819
0642 2316 3664 5576 6954 8440 9874
0871 2370 3748 5642 6964 8519 9977
0963 2449 4027 5864 6988 8534
0977 2529 4084 5868 7038 8551
1010 2556 4115 5931 7149 8592
1182 2626 4139 6033 7236 8683
1526 2631 4471 6093 7395 8849

DAY - KUIL SERIES Dr No:190
1st Prize Rs.100000/- 639591
2nd Prize Rs.7000/- 79651
3rd Prize Rs.3500/-
17385 60688 66142 74922 81842
88026 93223 96029 99281 99624
4th Prize Rs.200/-
0746 1051 1661 3349 3566 5444 5480
6006 8152 9350
5th Prize Rs.100/-
0828 1110 1213 1615 1641 1868 1933
2115 5466 9043
6th Prize Rs.50/-
0098 1364 2907 3979 5211 6786 8526
0170 1500 2987 4000 5359 7051 8562
0349 1562 3078 4101 5448 7353 8675
0432 1591 3154 4129 5470 7465 8777
0519 1617 3254 4147 5553 7543 8850
0546 1625 3383 4314 5619 7729 9271
0629 1949 3513 4364 5869 7855 9462
0696 1969 3564 4532 5961 7910 9485
0786 2123 3699 4601 6070 8016 9695
0788 2207 3722 4701 6264 8221 9861
0867 2424 3750 4802 6275 8254
0871 2573 3767 5051 6296 8289
1050 2662 3823 5072 6382 8340
1179 2743 3832 5105 6490 8375
1197 2795 3854 5150 6624 8410

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - ROSA SERIES Dr No:190
1st Prize Rs.100000/- 623329
2nd Prize Rs.7000/- 09361
3rd Prize Rs.3500/-
04122 19132 21793 28898 29486
65246 66329 69100 71068 85846
4th Prize Rs.200/-
0077 0215 1234 2248 2753 5633 6119
6206 7588 8928
5th Prize Rs.100/-
0909 3157 4226 4349 4805 6857 7079
7651 7858 8857
6th Prize Rs.50/-
0165 1509 3093 5024 6197 7610 9355
0371 1612 3287 5107 6199 7757 9479
0391 1733 3344 5209 6327 7864 9550
0531 1737 3364 5216 6386 8071 9562
0535 1757 3781 5397 6443 8103 9580
0561 1990 3786 5463 6491 8152 9755
0709 2035 3793 5497 6516 8244 9765
0844 2075 3818 5548 6836 8305 9792
0890 2198 3854 5554 6881 8443 9831
1059 2393 3902 5663 7096 8639 9878
1203 2574 4027 5717 7338 8756
1213 2744 4141 5852 7398 8923
1242 2751 4599 5881 7478 8929
1460 2889 4852 6048 7490 9105
1474 3014 4992 6054 7533 9316

DAY - DEAR SERIES Dr No:190
1st Prize Rs.100000/- 489765
2nd Prize Rs.7000/- 11959
3rd Prize Rs.3500/-
05423 06572 15355 18747 26627
62247 75570 87175 95817 99115
4th Prize Rs.200/-
1141 4157 4850 5309 6352 7015 7197
9011 9357 9892
5th Prize Rs.100/-
1264 1492 2014 3031 3454 4966 7062
8083 8222 9009
6th Prize Rs.50/-
0048 2718 4151 5700 6842 8342 9164
0367 2735 4163 5735 6865 8353 9241
0464 2830 4252 5885 6931 8373 9283
0525 2918 4283 5890 7055 8535 9444
0531 2967 4357 5903 7201 8548 9485
0755 3041 4489 5908 7232 8565 9527
0816 3068 4555 5984 7390 8627 9714
0947 3109 4586 6062 7668 8823 9728
1066 3123 4668 6154 7710 8831 9782
1479 3270 4710 6287 7816 8833 9828
1582 3310 4844 6577 7840 8848
1629 3477 5041 6582 7846 8864
1841 3925 5144 6620 7855 8876
1921 3990 5603 6655 8047 8971
2248 4034 5634 6793 8210 9088

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - THANGAM SERIES Dr No:190
1st Prize Rs.100000/- 747643
2nd Prize Rs.7000/- 75269
3rd Prize Rs.3500/-
09125 25920 34759 59533 78524
78601 83241 86019 86422 95642
4th Prize Rs.200/-
0364 2483 2662 4040 4253 5733 5942
7000 7482 7486
5th Prize Rs.100/-
0274 1139 2013 2278 2354 4374 5991
7257 7544 9014
6th Prize Rs.50/-
0106 1833 3556 5077 6522 7856 9314
0298 1938 3675 5136 6547 7924 9362
0342 2127 3805 5419 6664 8005 9601
0394 2173 3818 5580 6829 8103 9622
0553 2337 3904 5603 6971 8255 9671
0621 2696 4056 5690 7080 8392 9718
0696 2699 4074 5715 7128 8415 9829
0730 2713 4102 5823 7195 8599 9841
0743 2763 4150 5834 7303 8732 9930
0929 2775 4476 5836 7323 8794 9934
1106 2905 4495 6016 7437 8857
1134 3075 4684 6056 7512 8922
1159 3122 4723 6083 7697 8930
1771 3296 4743 6268 7764 9215
1796 3297 4896 6302 7769 9294

DAY - VAIRAM SERIES Dr No:49
1st Prize Rs.50000/- 417482
2nd Prize Rs.7000/- 41053
3rd Prize Rs.3500/-
02181 06796 25161 26347 67685
75903 76227 79750 94836 99020
4th Prize Rs.200/-
2743 3558 3981 4962 5095 7533 7700
8370 9083 9960
5th Prize Rs.100/-
0998 1583 2447 2586 3146 3236 4169
4752 7077 8799
6th Prize Rs.50/-
0203 1387 2043 3362 4694 7627 9220
0333 1468 2108 3444 4785 7784 9230
0446 1692 2164 3478 4839 7818 9287
0483 1722 2165 3552 4929 8170 9449
0512 1759 2254 3568 5620 8284 9452
0525 1843 2340 3810 5663 8285 9521
0683 1852 2523 3845 5919 8288 9566
0736 1913 2834 3848 6071 8432 9736
0866 1928 2843 3903 6113 8435 9744
0898 1964 2866 3948 6153 8460 9856
0961 1979 2892 3991 6246 8499
1146 1996 2900 4031 6545 8554
1153 2000 3267 4077 7051 8717
1199 2002 3300 4263 7355 8888
1211 2018 3356 4581 7457 8969

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - NALLANERAM SERIES Dr No:190
1st Prize Rs.50000/- 549904
2nd Prize Rs.7000/- 19543
3rd Prize Rs.3500/-
05018 05627 09386 54206 61880
64080 77724 84479 85053 93604
4th Prize Rs.200/-
0289 0725 2445 2844 3012 3881 4362
4738 4797 7281
5th Prize Rs.100/-
0733 2078 2143 2432 2680 3422 3865
4714 5556 9426
6th Prize Rs.50/-
0010 1612 3040 4115 5738 7717 9154
0071 1702 3053 4155 5873 7720 9185
0106 1720 3286 4327 5899 7911 9187
0122 2151 3360 4330 5974 7917 9323
0215 2280 3565 4380 6161 8068 9408
0273 2326 3620 4387 6295 8069 9455
0352 2329 3644 4572 6315 8074 9582
0749 2510 3662 4794 6605 8256 9583
0886 2554 3686 4867 6630 8308 9680
1114 2790 3777 4933 6670 8354 9977
1250 2909 3791 5012 6716 8621
1279 2957 3990 5062 6997 8780
1309 2988 3997 5083 7020 8982
1399 3007 4015 5280 7333 9041
1466 3010 4108 5630 7495 9143

DAY - MANI SERIES Dr No:49
1st Prize Rs.50000/- 647762
2nd Prize Rs.7000/- 06336
3rd Prize Rs.3500/-
02030 22324 40108 43445 55365
69384 72057 75730 77103 90511
4th Prize Rs.200/-
1899 4141 4694 4813 5859 6357 6437
6803 8189 8196
5th Prize Rs.100/-
0138 0249 2264 2443 4006 6079 6954
7840 8945 9310
6th Prize Rs.50/-
0033 1373 2780 4299 6168 7801 9357
0056 1618 2946 4426 6339 7807 9380
0166 1627 2951 4770 6428 8136 9651
0205 1632 2964 4792 6470 8167 9672
0253 1765 3001 4804 6682 8249 9700
0528 1766 3112 4940 6875 8269 9716
0809 2038 3166 5016 6907 8932 9809
0886 2044 3235 5030 6982 8951 9870
0936 2215 3266 5354 7001 8986 9919
1014 2299 3320 5522 7069 8997 9924
1049 2401 3618 5793 7071 9000
1153 2428 3663 5798 7117 9107
1180 2465 3913 5951 7118 9143
1270 2532 3955 5996 7511 9225
1351 2740 4124 6084 7566 9356

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:07/06/23

DAY - KUMARAN SERIES Dr No:190
1st Prize Rs.50000/- 745841
2nd Prize Rs.7000/- 34379
3rd Prize Rs.3500/-
00974 14054 25475 28032 56503
67581 68641 81620 84360 95763
4th Prize Rs.200/-
1505 2689 3964 4237 4578 4989 5903
5936 7062 9462
5th Prize Rs.100/-
1072 1168 1893 5996 7431 7572 8027
8167 9102 9642
6th Prize Rs.50/-
0161 2254 3646 5060 6513 8382 9621
0336 2315 3649 5624 7096 8420 9628
0443 2445 3692 5802 7223 8551 9668
0598 2674 3758 5848 7232 8709 9730
1098 2698 3820 5929 7307 8716 9761
1179 2916 4009 5930 7394 8831 9806
1333 3110 4035 5972 7485 8842 9870
1640 3167 4070 6047 7541 8916 9873
1720 3252 4077 6134 7551 9026 9965
1734 3322 4331 6173 7556 9078 9966
1793 3401 4546 6197 7653 9225
1966 3422 4626 6268 7773 9313
2092 3462 4658 6336 7812 9314
2125 3494 4968 6387 7955 9483
2169 3627 4981 6425 8143 9579

DAY - VISHNU SERIES Dr No:190
1st Prize Rs.50000/- 454354
2nd Prize Rs.7000/- 43919
3rd Prize Rs.3500/-
16305 23613 35118 58816 82140
92911 93134 94758 95575 95781
4th Prize Rs.200/-
0043 0331 2376 2867 2897 3799 9186
9582 9841 9984
5th Prize Rs.100/-
0815 1476 2339 2444 2710 5657 6539
6980 7581 7950
6th Prize Rs.50/-
0047 1495 2721 4050 5637 7360 9225
0060 1737 2848 4183 5827 7390 9269
0202 1758 2880 4206 5962 7682 9413
0275 1876 2884 4238 5967 7686 9526
0610 1912 2917 4439 6184 7820 9542
0752 1992 2986 4682 6190 7861 9594
0958 2159 3151 4855 6206 7967 9914
0972 2172 3277 4872 6285 8057 9923
1043 2283 3418 4985 6353 8116 9948
1177 2452 3496 5230 6389 8126 9995
1204 2461 3542 5304 6524 8329
1245 2520 3638 5327 6802 8625
1316 2592 3841 5360 6937 8645
1361 2637 3864 5385 7210 8701
1397 2659 3999 5632 7327 8937

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:07/06/23

SWARNALAXMI SERIES Dr No:190
1st Prize Rs.50000/- 859233
2nd Prize Rs.7000/- 61444
3rd Prize Rs.3500/-
15520 26847 37409 48169 48984
59729 72307 83421 94139 94645
4th Prize Rs.200/-
0269 3533 4032 4391 5415 6044 6358
7655 9186 9253
5th Prize Rs.100/-
0789 1528 1587 2378 3228 3557 5662
6134 7295 8182
6th Prize Rs.50/-
0011 1520 2848 3983 5452 7021 8827
0051 1646 2897 3989 5590 7269 8858
0166 1682 2977 4002 5682 7371 9107
0196 1742 2982 4094 5786 7592 9133
0337 1744 3107 4183 5895 7705 9397
0441 1770 3125 4451 5980 7800 9536
0609 1980 3178 4488 6130 8121 9741
0636 2016 3196 4845 6246 8159 9746
0654 2283 3204 5013 6266 8259 9831
0798 2327 3263 5030 6447 8340 9970
0805 2336 3264 5173 6491 8425
0848 2465 3449 5190 6572 8448
1195 2504 3624 5300 6762 8549
1285 2673 3776 5314 6903 8590
1329 2751 3929 5339 7001 8823

DAY - LION SERIES Dr No:49
1st Prize Rs.50000/- 836708
2nd Prize Rs.7000/- 58375
3rd Prize Rs.3500/-
14713 25193 25924 36534 47442
58876 69436 71624 82626 93452
4th Prize Rs.200/-
2146 2625 3818 4114 4639 5734 6256
7178 7705 8163
5th Prize Rs.100/-
0996 1309 1492 2757 3135 3725 4115
4579 7027 7149
6th Prize Rs.50/-
0020 1613 3191 5474 6267 7168 8346
0025 1776 3226 5478 6270 7257 8351
0119 1798 3233 5595 6289 7258 8499
0141 1889 3360 5645 6334 7371 8577
0332 1942 3422 5674 6336 7392 8706
0367 1962 3440 5694 6347 7408 8762
0447 2086 3521 5695 6365 7628 8943
0513 2217 3595 5727 6368 7732 9758
0598 2264 4824 5758 6369 7780 9783
0732 2295 4998 5760 6413 7810 9999
0985 2583 5098 5763 6461 7872
1144 2665 5309 5823 6674 7874
1222 2891 5418 6042 6811 7977
1417 2995 5426 6128 6871 7980
1549 3153 5452 6215 7087 8025

# ఔను! వాళ్లిద్దరు కౌగిలించుకున్నారు..ముద్దులు కూడా..

## తిరుమల ఆలయం సమీపంలో సినీ నటి కృతిసనన్, దర్శకుడు ఓంరౌత్ తీరు వివాదాస్పదం, మండిపడుతున్న భక్తులు, ప్రజాసంఘాలు



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో 'ఆదిపురుష్' చిత్రం దర్శకుడు ఓమ్‌రౌత్, సినీనటి కృతి సనన్‌ను హగ్‌చేసుకుని, ముద్దులు పెట్టడం వివాదాస్పదంగా మారింది. దేవుడి పట్ల భక్తి విశ్వాసాలతో,రామాయణం ఇతిహాసంతో ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్మిత మైన 'ఆదిపురుష్'చిత్రం ప్రీరిలీజ్ తిరుపతిలో జరిగిన తరువాత దర్శకుడు ఓమ్‌రౌత్, సినీనటి కృతి సనన్‌తో కలసి బుధవారం ఉదయం తిరుమలకువచ్చారు. ఉదయం విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో ఇద్దరూ చిత్రబృందంతో కలసి దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయంలో రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం తీసుకున్నారు. శ్రీవారితీర్థప్రసాదాలు అందుకున్నారు. దర్శనానంతరం ఆలయం వెలుపలకు వచ్చిన సినీనటి కృతి సనన్, దర్శకుడు ఓమ్‌రౌత్ ఇద్దరూ పదిఅడుగులు ముందుకేసి వైభవోత్సవ మండపం సమీపంలో ఇద్దరూ హగ్ చేసుకున్నారు. ఆ తరువాత ముద్దులు పెట్టుకుని వీడ్కోలు పలికారు. ఈ చేష్టలతో ఒక్కసారిగా అక్కడ ఉన్న భద్రత సిబ్బంది, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా రంగానికి చెందినవారైనా ఆలయసాంప్రదాయాలు, మర్యాద పాటించరా?అనే ప్రశ్నలు, విమర్శలు వెల్లువెత్తాయి. సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కోలువైన తిరుమల ఆలయం పరిసరాలు పవిత్రంగా భావిస్తారు. అలాంటిది బుధవారం ఉదయం ఏకంగా వైభవోత్సవ మండపం వద్ద ఇలా వికృత చేష్టలు చేసుకోవడంతో అటు భక్తులు ఇటు ప్రజాసంఘాలు, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, సినీ దర్శకుడు త్రిపురనేని చిట్టిబాబు కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవదేవుని సన్నిధిలో ఇలాంటి చిల్లరపనులు ఏంటని భక్తులు మండిపడుతున్నారు. బాలీఉడ్ కల్చర్ అయినా దేవుని చెంత ఇలా చేయడం తప్పుకాదా?దేవుని పట్ల భక్తితో ఉండటం గోప్పఅని వ్యాఖ్యానించారు. ఏకంగా చిత్ర యూనిట్‌పైనే భక్తులు తమ కోపాన్ని వ్యక్తం చేశారు. తిరుమల ఆలయం సమీపంలో ఆదిపురుష్‌చిత్రం నటి కృతి సనన్, దర్శకుడు ఓంరౌత్ చేసిన తీరు పెద్ద వివాదంగా మారింది. గతంలో ఏకంగా ఓ సినీనటి, భర్తతోకలసి పాదరక్షలు ధరించి ఆలయం ముందు ఫోటోఫోజులుకు దిగి, చివరకు భక్తుల ఆగ్రహంతో క్షమాపణలతో సరిపెట్టేశారు. తాజాగా బుధవారం ఉదయం ఆలయం సమీపంలో జరిగిన ఈ చేష్టలపై అటు టిటిడి అధికారులు ఇటు భద్రత విభాగం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాల్సిందే. ఇదిలా ఉండగా తిరుమల ఆలయం ముందు సినీనటి, దర్శకుడు ముద్దులు పెట్టుకోవడం జుగుప్సాకరంగా ఉందని. వెంటనే భక్తులకు క్షమాపణలు చెప్పాలని బిజెపి నాయకులు రమేష్‌నాయుడు, భానుప్రకాష్‌రెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ సంఘటన్ ప్రతినిధి తురగా శ్రీరామ్ డిమాండ్ చేశారు.



## నేడు జమ్మూ ఆలయంలో మహాసంప్రోక్షణ

### భక్తులకు గోవిందుని దర్శనం

**తిరుమల,జూన్ 7ప్రభాతవార్త ప్రతినిధి:** మంచుకొండ జమ్మూకాశ్మీర్‌ప్రాంతంలో మజీన్ గ్రామంలో నిర్మాణం పూర్తిచేసుకున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మహాసంప్రోక్షణకు ముహూర్తం సిద్ధమైంది. ఆలయంలో శాస్రోక్తంగా బుధవారం ఉదయం వైదిక కార్యక్రమాలు జరిపించిన అర్చకులు యాగశాలలో కార్యక్రమాలు, జలాధివాసం, రత్నన్యాసం, ధాతున్యాసం, విమానకలశస్థాపన, బింబస్థాపన(విగ్రహప్రతిష్ట)సాయంత్రం మహాశాంతి తిరుమంజనం, రాత్రి శయనాధివాసం నిర్వహించారు. నేటి ఉదయం 7.30గంటల నుండి 8.15గంటల వరకు మిధున లగ్నంలో మహాసంప్రోక్షణ నిర్వహించనున్నారు. ఉదయం 9.30గంటల నుండి భక్తులకు స్వామివారి దర్శనం ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఢిల్లీ ఆలయ సలహామండలి అధ్యక్షురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, కంకణభట్టార్ రామకృష్ణ దీక్షితులు, డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, శివప్రసాద్, ఇఇ సుధాకర్, డిప్యూటీ ఇఇ రఘువర్మ, ఇఇ ఎలక్ట్రికల్ చెంగల్రాయలు, ఎఇఒ కృష్ణారావు, ఎఇ సీతారామరాజు, సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఆలయ ఇన్‌స్పెక్టర్ సాయికృష్ణ అర్చకులు పాల్గొన్నారు.



## శ్రీవారి ఆశీస్సులతో దేశప్రజలు సుభిక్షంగా ఉండాలి

### విద్యాప్రసన్నతీర్థస్వామి

**తిరుమల, జూన్ 7 ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో దేశంలోని ప్రజలు సుభిక్షంగా ఉండాలని,అందరికీ ఆయురారోగ్యాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు దక్షిణ కర్నాటక కుక్కేసుబ్రమణ్యమఠం పీఠాధిపతి హెచ్‌హెచ్ విద్యాప్రసన్న తీర్థ స్వామి తెలిపారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు చేరుకున్న స్వామికి టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన డిప్యూటీ ఇఒ హరీంద్రనాథ్, ఆలయఅర్చకులు సాంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న విద్యాప్రసన్న తీర్థస్వామి తొలుత ధ్వజస్తంభం మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని దేవదేవుని దర్శనం చేసుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# కమీషన్ల కోసమే స్మార్ట్‌మీటర్ల ఏర్పాటు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

**గుంతకల్లు టౌన్, జూన్ 7 ప్రభాతవార్త :** అదాని ఇచ్చే కమీషన్ల కోసమే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. అదానితో చేతులు కలిపి విద్యుత్ వినియోగదారులపై మోయలేని భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం మోపుతోందన్నారు. బుధవారం అనంతపురం జిల్లా గుంతకల్లులోని స్థానిక పార్టీ కార్యాలయంలో రాష్ట్రకార్యదర్శివర్గసభ్యులు జగదీష్‌తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. గత జూన్ నెలలోనే విద్యుత్ చార్జీలు మూడు మార్లు పెంచడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తూచా తప్పకుండా పాటిస్తున్నారన్నారు. పక్క రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆ సంస్కరణలు వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజల పక్షాన నిలబడ్డారన్నారు. అలాగే పోలవరం ప్రాజెక్ట్‌ను 2020 డిసెంబర్ చివరికి పూర్తి చేస్తామని మూడుమార్లు తేదీలు మార్చినా పూర్తిచేయలేకపోయారన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రజలను మభ్యపెట్టేందుకే అమలుకాని హామీలు ఇస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మిస్తున్న నవయుగ కంపెనీని పక్కన పెట్టి రివర్స్ టెండరింగ్ పేరుతో ఇతర కంపెనీలకు పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం పనులు అప్పచెప్పారన్నారు. పూర్తిస్థాయి నీటి మట్టం 150 అడుగుల ఎత్తుకు నిర్మించాల్సిన పోలవరంను 135 అడుగులకు కేంద్ర ప్రభుత్వం కుదించిందని పేర్కొన్నారు. ప్రాజెక్ట్ 150 అడుగుల ఎత్తు వుంటే కృష్ణా, డెల్టా, రాయలసీమకు నీరు తరలించడం సులువు అవుతుందని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చెప్పడం జరిగిందని గుర్తుచేశారు.

అలాగే కర్నాటక ప్రభుత్వం నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్ట్ వల్ల రాయలసీమ తీవ్రంగా నష్టపోయే ప్రమాదం వుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కలుగచేసుకుని అప్పర్‌భద్ర ప్రాజెక్ట్‌ను అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీ ప్రభుత్వం నాలుగేళ్ల కాలంలో ఒక ప్రాజెక్ట్ కాదుకదా కనీసం ఒక కాలువ కూడా నిర్మించలేకపోయిందని ఎద్దేవాచేశారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై వామపక్ష, ప్రతిపక్షపార్టీలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎండగడతామని ఆయన తెలిపారు. అనంతరం జగదీష్ మాట్లాడుతూ దేశంలోనే అనంతపురం జిల్లాలో వేరుశనగ పంటను రైతులు అత్యధికంగా 25 లక్షల ఎకరాల్లో పండించే వారన్నారు. విత్తనాలు, మందులు, ఎరువుల ధరలు పెరగడంతో కేవలం 6 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగుచేస్తున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి నాణ్య మైన విత్తనాలతో పాటు ఎరువులు, మందులు సబ్సిడీతో పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్, జిల్లా కార్యవర్గసభ్యులు గోవిందు, నియోజకవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు రాజేష్‌గౌడ్, మండల కార్యదర్శి రాములరాయల్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సిఎంచే 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' ఆటోలకు పచ్చజెండా

### తాడేపల్లిలో ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి సురేష్



సిఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించి మంత్రి ఆదిమూలపు సురేష్

**గుంటూరు,జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 'క్లీన్ ఆంధ్రప్రదేశ్' (క్లాప్) కార్యక్రమంలో భాగంగా తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి జూన్ 8న 26 జిల్లాలకు సంబంధించి 516 ఆటోలకు జెండా ఊపి ప్రారంభించనున్నందున అక్కడి ఏర్పాట్లను మంగళవారం సాయంత్రం పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, పురపాలక ,పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీలక్ష్మీ, గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, గుంటూరు మేయర్ కావటి మనోహర నాయుడు,తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మలతో కలిసి పరిశీలించారు.

సిఎం కార్యక్రమానికి సంబంధించి సభాస్థలి ఏర్పాట్లు, బారికేడ్లు, వాహనాల పార్కింగ్, పారిశుధ్యం తదితర ఏర్పాట్లపై అధికారులతో మంత్రి సురేష్ చర్చించి తగిన సూచనలు జారీ చేశారు. డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, డిపిఓ కేశవరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోర్టులో కాల్పులు

## బుల్లెట్ గాయాలతో గ్యాంగ్‌స్టర్ సంజీవ్ మృతి

### లాయర్ దుస్తుల్లో వచ్చి కాల్పులు జరిపిన దుండగులు

### ఇద్దరు పోలీసులు, ఓ మహిళ, బాలికకు గాయాలు

### లక్నోలో దారుణ ఘటన

**లక్నో జూన్7:** ఉత్తరప్రదేశ్‌లో దారుణం చోటుచేసుకుంది. కోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్‌ను ప్రత్యర్థులు కాల్చి చంపారు. లాయర్ దుస్తుల్లో వచ్చిన ఓ వ్యక్తి హత్యకేసులో నిందితుడి ఉన్న సంజీవ్‌జీవి అనే గ్యాంగ్‌స్టర్‌పై కాల్పులు జరిపాడు. ఈ కాల్పుల్లో సంజీవ్ జీవా అక్కడిక్కడే దుర్మరణం పాలయ్యాడు. లాయర్ దుస్తులు ధరించి వచ్చిన దుండగుడు ఒక్కసారిగా కాల్పులకు తెగబడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. దీంతో అక్కడ ఉన్న వారు అంతా ఏం జరుగుతుందో తెలుసుకునే లోపే సంజీవ్ జీవా కుప్పకూలిపోయాడు. ఈ ఘటనలో అక్కడే ఉన్న మరికొంతమంది కూడా గాయపడినట్లు అధికారులు వెల్లడించారు. లక్నో సివిల్ కోర్టు ముందు ఈ ఘటన చోటు చేసుకుంది. గ్యాంగ్‌స్టర్ అతీక్ అహ్మద్ అతని సోదరున్ని కాల్చి చంపిన 2 నెలలకే అలాంటిదే మరో సంఘటన చోటు చేసుకోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాల్పుల్లో చనిపోయిన ముక్తార్ అన్సారీతో గ్యాంగ్‌స్టర్ సంజయ్‌జీవాకు సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు తెలిపారు.

బిజెపి ఎమ్మెల్యే బ్రహ్మదత్ ద్వివేది హత్యకేసులో ముక్తార్ అన్సారీ ప్రధాన నిందితుడిగా ఉండగా సంజయ్ జీవా రెండో నిందితుడిగా ఉన్నాడు. ఈ హత్యకేసు విచారణలో భాగంగా పోలీసులు సంజీవ్ జీవాను బుధవారం కోర్టుకు తీసుకువచ్చారు. ఈ క్రమంలోనే కాల్పులు చోటు చేసుకున్నాయి. కాల్పుల తర్వాత దుండగులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో పక్కన ఉన్నవారికి కూడా గాయాలైనట్లు తెలుస్తోంది. కోర్టు హాలు సమీపంలోనే ఈ సంఘటన మధ్యాహ్నం 3.30 గంటలకు జరిగింది. వెనుక వైపు బుల్లెట్ గాయాలయ్యాయి. ఇద్దరు పోలీసులు కూడా గాయపడ్డారు. ప్రస్తుతం వారిప్రాణాలకు ముప్పులేదు. ఒకమహిళ ఆమె చిన్నపిల్లకూడా గాయాల పాలయినట్లు తేలింది. సంజీవ్‌జీవాను ఆసుపత్రికి తరలించగా అక్కడ వైద్యులు చనిపోయినట్లు ధృవీకరించారని లక్నో పోలీస్ జాయింట్ సిపి ఉపేంద్ర అగర్వాల్ వెల్లడించారు. దాడికి పాల్పడిన నిందితుడినికూడా అరెస్టుచేసినట్లు తెలిపారు.

నిందితుడితోపాటు మరికొందరు ఆతనికి మద్దతుగా వచ్చారు. వీరిలో ఒకరిని పట్టుకుని న్యాయవాదులు పోలీసులకు అప్పగించారు. గ్యాంగ్‌స్టర్ సంజీవ్ ఆకుపచ్చరంగు టీషు, నీలిరంగుడెనిమ్స్ ధరించి వచ్చాడు. లక్నోలోని కైసర్‌బాగ్ ప్రాంతంలో ఉనన స్థానిక కోర్టుకు తీసుకువచ్చారు. కోర్టు హాలులోకి ప్రవేశిస్తుండగానే ఆతనిపై కాల్పులుజరిపారు. సంజీవ్ జీవాపై డజనుకుపైగా క్రిమినల్‌కేసులు నమోదయి ఉన్నాయి. రాష్ట్రంలో అనేక క్రిమినల్ సిండికేట్లను కూడా నడిపాడు. కొన్నేళ్లపాటు జైలులో ఉన్నాడు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో 50కిపైగా క్రిమినల్‌కేసులున్నట్లు పోలీసులు తెలిపారు. తూర్పు ఉత్తరప్రదేశ్ ప్రాంతంలో కొందరు ప్రముఖ గ్యాంగ్‌స్టర్లతో సంబంధాలున్నాయి. వారిలో ముక్తార్ అన్సారీ కూడా ఒకరు. అయితే పోలీసు తనిఖీలను తప్పించుకుని రివాల్వర్‌తో కోర్టుగదిలోకి ఎలా రాగలిగాడన్నది అంతుబట్టకుండా ఉంది. ఆదిశగా కూడా పోలీసులు దర్యాప్తుచేస్తున్నారు.

## హజ్‌యాత్రను ప్రారంభించిన డిప్యూటీ సిఎం అంజాద్ బాషా



బుధవారం నంబూరులోని మదర్సా నుంచి హజ్ యాత్రకు బయలుదేరి బస్సును జెండా ఊపి ప్రారంభించిన డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

**గుంటూరు, జూన్ 7, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం గుంటూరుజిల్లా నంబూరులోని సిరాజుల్ ఉలూమ్ మదర్సాలో ఏర్పాటుచేసిన తాత్కాలిక హజ్ హౌస్ నుంచి బుధవారం ఉదయం మొదటి రోజు హజ్‌ల బస్సును డిప్యూటీ సిఎం, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జకీయా ఖానం, ఎపి హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ షేక్ గౌసుల్ అజామ్, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, గుంటూరు 'పశ్చిమ' ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య , మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్ బాషా పచ్చజెండా ఊపి ప్రారంభించారు. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ చేరుకున్న పిదప 170 మంది ప్రయాణికులు విమానంలో సౌదీ అరేబియాలోని జెద్దాకు బయలుదేరి వెళ్లారు. 41 రోజుల పవిత్ర హజ్ యాత్రను ముగించుకుని మదీనా నగరం నుంచి హాజీలు విజయవాడకు చేరుకుంటారు. ఈకార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారులు జియాఉద్దీన్, డిఎస్ హాబిబుల్లా, ముఫ్తీ సయ్యద్‌షా, గుంటూరు వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తియార్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై అత్యాచారయత్నం

**కందుకూరు(నెల్లూరు),జూన్7,ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరులో మంగళవారం అర్ధరాత్రి ఓ మహిళపై ముగ్గురు అగాంతకులు అత్యారానికి ప్రయత్నించబోయారు. సమీపంలో ఉన్న పెట్రోల్ బంక్‌లోని పనిమనుషులు పట్టుకుని నిరోధించి వారిని చితకబాది పోలీసులకు అప్పగించారు. అర్ధరాత్రి 11గంటల సమయంలో పామూరు రోడ్డులో బస్సు కోసం వేచియున్న మహిళను ముగ్గురు వ్యక్తులు గమనించి కాపుకాసారు.ఊర్లకు వెళ్లే ట్రిపుల్ ఆటోలా వచ్చి ఆ మహిళను ఎక్కించుకున్నారు.ఏ ఊరు అని అడిగి మాచవరం వైపు ఆటోను పోనించారు.ఊరి బయట ఉన్న పెట్రోల్ బంకు వద్ద ఆపి వారి మనసులో ఉన్న కర్కస బుద్ధిని బయటపెట్టారు.ఆమెను బలవంతంగా దించి నిర్మానుష్య ప్రదేశంలో బలత్కారానికి తెగబడ్డారు. చీకట్లో అలజడులు,కదలికలకు గమనించిన పెట్రోల్ బంకు వర్కర్లు దగ్గరకు వెళ్లి ముగ్గురు వ్యక్తులను పట్టుకుని చితకబాది పోలీసులకు సమాచారం అందించారు. ముగ్గురిని అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విజయవాడ మీదుగా వెళ్లే పలు రైళ్లు 9వరకు రద్దు

**విజయవాడ,జూన్7, ప్రభాతవార్తప్రతినిధి:** ఒడిశా రైలు ప్రమాద ఘటన నేపథ్యంలో పలు ట్రైన్స్ రద్దును ఈ నెల 9వ తేది వరకు కొనసాగిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు 22831 హవ్‌డా-శ్రీసత్యసాయి ప్రశాంతి నిలయం 12839 హవ్‌డా- చెన్నయి సెంట్రల్, తాంబరం-సంత్రాగచ్చి, 22503 కన్యాకుమారి- దిబ్రూగడ్, 12864 బెంగుళూరు-హవ్‌డా,2288 బెంగుళూరు -హవ్‌డా, 22832 శ్రీసత్యసాయి ప్రశాంతినిలయం- హవ్‌డా 18048 వాస్కోడిగామా-షాలిమార్,12503 బెంగుళూరు -అగర్తలా -హవ్‌డా, 18048 వాస్కోడిగామ-షాలిమార్,12503 బెంగుళూరు- అగర్తలా రైళ్లు రద్దయ్యాయి, ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన నేటి రైళ్లు రద్దు అయ్యాయి.

## మహారాష్ట్రవాసులకు తిరుమల బాలాజీ ఆశీస్సులు

### నవీముంబైలో వెంకన్న ఆలయనిర్మాణానికి భూమిపూజ



**తిరుమల,జూన్ 7ప్రభాతవార్తప్రతినిధి:** మహారాష్ట్రప్రజల చిరకాల కోరికను నెరవేర్చి మనల్ని ఆశీర్వదించడానికి తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి(బాలాజీ) నవీముంబైలో కొలువుదీరనున్నారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే సంతోషం వ్యక్తం చేశారు. 'వేంకటరమణా గోవిందా' అంటూ ముఖ్యమంత్రి షిండే రాబోయే రోజుల్లో ముంబైలోనే శ్రీబాలాజీ దర్శనం చేసుకునే అదృష్టం మహారాష్ట్ర ప్రజలకు లభించనుందని చెప్పారు. నవీముంబైలోని ఉల్వేలో మహారాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 10 ఎకరాల స్థలంలో వందకోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం ఉదయం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉప ముఖ్యమంత్రి దేవేందర్‌ఫడ్నవీస్, రేమాండ్స్ సంస్థ అధినేత గౌతమ్‌సింఘానియా, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, టిటిడి బోర్డు సభ్యులు మిలింద్‌నర్వేకర్, అమోల్‌కాలే,రాజేశ్‌శర్మ, సౌరభ్‌బోరా, సిడ్కోవిసి డాక్టర్ సంజయ్‌ముఖర్జీ, టిటిడి ఎస్‌ఇ జగదీశ్వర్‌రెడ్డి,మహారాష్ట్ర అధికారులు పాల్గొన్నారు.

తిరుమలలో ఉన్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం తరహాలోనే నవీముంబైలో బాలాజీ ఆలయం నిర్మాణం జరగనుందని ఛైర్మన్ సుబ్బారెడ్డి వెల్లడించగా, దివ్యకార్యంలో భాగంకావడం నా అదృష్టమని గౌతమ్‌సింఘానియా తెలిపారు. తిరుమలకు వెళ్లి బాలాజీని దర్శించుకునే అదృష్టం అందరికీ ఉండదని, అందుకే అలాంటి భక్తుల కోసం ముంబైలోనే బాలాజీ ఆలయం రానుందన్నారు. ముంబై ట్రాన్స్‌హార్బర్ లింక్‌లోని 22 కిలోమీటర్లు పొడవైన సింగిల్ బ్రిడ్జి త్వరలో మహాలక్ష్మి ఆలయానికి అనుసంధానించబడుతుందన్నారు. ఈ పనులన్నీ బాలాజీ ఆశీర్వాదంతో జరుగుతున్నాయని మహారాష్ట్ర సిఎం, ఉపముఖ్యమంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇక్కడ ఆలయ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం పూర్తిసహాయ సహకారాలందిస్తుందని తెలిపారు. అందరి సహకారంతో ఆలయాన్ని అత్యంత వేగంగా నిర్మిస్తామన్నారు. అనంతరం మహారాష్ట్ర సిఎం షిండే,ఉపముఖ్యమంత్రి పడ్నవీస్, రేమాండ్స్ అధినేత సింఘానియాలను శ్రీవారి పుష్పప్రసాదం చిత్రపటం,ప్రసాదాలతో సత్కరించారు.

## సిపిఎస్ రద్దు అపోహాలు మాత్రమే

### ఉద్యోగులకు ఒపిఎస్ కావాలి

### టిటిడి చీర్ల కిరణ్ డిమాండ్



**తిరుమల, జూన్ 7ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవత్సరాలుగా సిపిఎస్ రద్దుచేసి పాతపెన్షన్ పున:ప్రవేశపెట్టాలని నాలుగు లక్షలమంది ఉద్యోగులు అడుగుతుంటే బుధవారం ఉదయం మంత్రివర్గ సమావేశంలో ఓపిఎస్ రద్దుచేసి, జిపిఎస్ అమలుచేస్తున్నామని చెప్పిన ప్రకటన అవాస్తవమని, సిపిఎస్ రద్దుచేయలేదని టిటిడి ఉద్యోగుల సంక్షేమసంఘం నేత, రాష్ట్ర సిపిఎస్ ఉద్యోగుల నేత చీర్లకిరణ్ తెలిపారు. అయితే ఉద్యోగులు కోరుకుంటున్నది ఓపిఎస్ కావాలనిడిమాండ్ చేశారు. సిపిఎస్ రద్దయినట్లు సామాజికమాధ్యమాల్లో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమన్నారు.

గత కొన్నేళ్లుగా సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ కావాలని 4లక్షలమంది ఉద్యోగులు అడుగుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సిపిఎస్ స్థానంలో జిపిఎస్ తో ఎరుగైన స్కీంను ఇస్తామని ప్రభుత్వం చెబుతున్న మాటలు ఉద్యోగులకు నష్టమేనని అన్నారు. విలీనం అయిన ఆర్టీసి, సచివాలయ ఉద్యోగులతో కలసి 4లక్షల మంది లక్షలాదికళ్ళతో ఎదురుచూస్తున్న ఒకేఒక ఓపిఎస్ కావాలని డిమాండ్ చేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
టెండర్ నోటీసు
కార్యనిర్వాహక ఇంజనీరు (ర.భ) డివిజను, ఏలూరు వారు క్రింద వివరించిన టెండర్ నోటీస్ నెం.06/టి.ఒ/2023-24, తేదీ: 30.05.2023లో 2 పనులకు మొత్తం విలువ సుమారు రూ.33.00 లక్షలకు టెండర్ ఆహ్వానించడమైనది. టెండర్ స్వీకరించు తేదీలు: 07.06.2023 నుండి 21.06.2023 వరకు. తదుపరి వివరములకు ఆఫీసు వేళలలో సంప్రదించవలెను. ఫోన్: 08812-230361.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (ఆర్ & బి) డివిజను, ఏలూరు.
DIPR.No. 9735/CL/Advt/1/1/2022-23 తేదీ: 07.06.2023

వార్త

ఈ ప్రపంచంలో రోత పుట్టించే దుర్మార్గాలు ఎక్కువగా మాటల మూలంగానే జనిస్తాయి.

-బర్క్

# ఆకస్మిక నిరసనలతో జనం పాట్లు!

ఎందరో నాయకులు, మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించిపెట్టిన సమ్మె, ధర్నాలాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. ఒక నియమ నిబంధనలంటూ లేకుండా ఎవరికి వారు ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో కొంత అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు మరో దారి లేనప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పు లేకపోవచ్చు.కానీ చెప్పాపెట్టకుండా ఆకస్మికంగా ఇలాంటి కార్యక్రమాలు చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. తమ గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదనో, మురికి కాలువలు నిర్మించలేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి మామూలు రోడ్లపైనే కాదు ఏకంగా జాతీయ రహదారులపై కూడా ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీకావు. అత్యవసరంగా ఆస్పత్రికి వెళ్లేవారు, సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతోముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలనుకునేవారు, విమాన ప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు ఇలా ఒక్కరేమిటి రాస్తారోకోలో ఇరుక్కున్న దేశవ్యాప్తంగా లక్షలాది మంది పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు సుప్రీంకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళనల పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. ఇక ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. 1858లో దేశంలో బ్రిటిష్ ప్రత్యక్షపాలన ప్రారంభం కావడంతో భారతీయ కార్మికుల కోసం 1859లో వర్క్‌మెన్ బ్రీచ్ఆఫ్ యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంత వరకు తొలికార్మిక చట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించినమేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. 1890లో బెర్లిన్‌లో జరిగిన అంతర్జాతీయ కార్మిక మహాసభ భారతదేశంలో ఉన్న కార్మికుల పరిస్థితులను మెరుగుపరచాలని తీర్మానించింది. అప్పటికీ చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశం లేకపోయినా లోకమాన్యబాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబాయిలో కార్మికలోకం సంఘటితమై తీవ్ర నిరసన తెలిపింది. ఆ నిరసన సమ్మెతో సంఘటితం కావడం ఆరంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో దేశంలో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభించారు. 1920 ట్రేడ్ఆఫ్ డిస్ప్యూట్ యాక్ట్ అమలులోకి వచ్చింది. అదే యేడాది అక్టోబరు 30న లాలలజపతిరాయ్ నాయకత్వంలో ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఏర్పాటయింది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇదేచట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెంది ఎన్నో మార్పులు, చేర్పులు చేశారు. ఇలా ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా సమ్మె ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులులభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు, నిరసనలకు ధర్నాలకు ప్రజా మద్దతు ఎంతోఉండేది. రానురాను పరిస్థితి మారిపోతున్నది. ఈ హక్కును కొందరు దుర్వినియోగం చేస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు నిర్వహించే పరిస్థితులు ఏర్పడ్డాయి. గత యేడాది ఆకస్మిక ఆందోళనల్లో ప్రధానమంత్రి కూడా ఇరుక్కుపోయిన సంఘటన చోటు చేసుకున్నది. గత యేడాది జనవరి మొదటివారంలో పంజాబ్‌లో ఒక కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్నమోడీకి అనూహ్య పరిణామం ఎదురైంది. బహుశ భారతదేశ చరిత్రలో ఏ ప్రధానికి అలాంటి అనుభవం జరిగి ఉండకపోవచ్చు. పంజాబ్‌లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు బఠిండా విమానాశ్రయంలో దిగి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో ఫిరోజ్‌పూర్‌లోని ఉసేనివాలాకు వెళ్లాల్సి ఉంది. హెలికాప్టర్ ప్రయాణానికి వాతావరణం సహకరించకపోవడంతో రోడ్డుమార్గంలోనే ప్రధాని బయలుదేరారు. మరో ముప్పై నిమిషాల్లో ప్రధాని కాన్వాయ్ గమ్యస్థానానికి చేరుకుంటున్న దశలో అకస్మాత్తుగా వందమందికిపైగా రైతులు కాన్వాయ్‌ని అడ్డుకున్నారు. ఎంతకీ పరిస్థితి మెరుగుపడకపోవడంతో పావుగంటపైనే రోడ్డుపైనే వేచి చూసిన ప్రధానితిరిగి విమానాశ్రయం చేరుకొని కార్యక్రమాలు రద్దుచేసుకొని ఢిల్లీ వెళ్లిపోయారు. ఈ సంఘటనపై కేంద్రహోంశాఖ తీవ్రంగానే స్పందించింది. ఆ దర్యాప్తు ఏమైందో ఇప్పటికీ తెలియదు. దేశప్రధానికి ఇలాంటి పరిస్థితి ఎదురైతే మామూలు ప్రజల సంగతి ఏమిటి? తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంలో ఎలాంటి తప్పులేదు. దానికో పద్ధతిఉండాలి. దాన్ని ఆచరించాలి. అంతేకానీ తమ ఇష్టానుసారంగా ఎప్పుడు పడితే అప్పుడు రహదారులపైకి వచ్చి గంటల తరబడి రాస్తారోకోలు చేస్తామనడం సమంజసంకాదు. ప్రజలను ఇబ్బందిపెట్టడం ఏరకంగా న్యాయం కాదు. ప్రజల్లో ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. వినడానికి కటువుగా అన్పించినా ఇది వాస్తవం.

ప్రపంచాన్ని మార్చదలచినవాడు ముందుగా తనను తాను మార్చుకోవడం నేర్చుకోవాలి.



సోక్రటీస్

మార్పు చెందడానికి మార్గాలు లేని రాజ్యం జీవన వనరులు లేని రాజ్యం వంటిది.



ఎడ్మండ్ బర్క్

# ఒయు పరిస్థితుల్లో మార్పు వచ్చేదెప్పుడు?

**యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి. వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి చాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యూరిటీగార్డ్సు, పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు. విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసి భుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది.**

డా.పెంటకృష్ణ

తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యకు తలమానికం ఉస్మానియా యూనివర్సిటీ. ఈ సమాజానికి ఎంతో మంది మేధావులు, రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలను అందించడంలో కీలకభూమిక పోషిస్తోంది. అటువంటి యూనివర్సిటీ నేడు ప్రభుత్వ నిర్లక్ష్యం, అధికారుల అనాలోచిత నిర్ణయాల వలన కునారిల్లుతుంది. పరిశోధనలకు కాలపరిమితి విధించి విద్యార్థుల అడ్మిషన్లు రద్దుచేయడం, తక్షుల పేరిట నిధులవృధా. ఈ విధంగా విద్యార్థి, అధ్యాపకుల వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ ఒకరకంగా వర్సిటీని నిర్వీర్యం చేశారు. అందువలన జాతీయస్థాయిలో ఒయు ర్యాంకు 64వ స్థానానికి పడిపోయింది. తిరిగి మళ్లీవర్సిటీ పునర్వైభవం అంటూ అబద్దపు రాతలురాస్తూ వాటిని నిజం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఇంతకుముందు విసిలు అలా కాకుండా మొదట అవర్లోనే క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠం బోధించి ఆ తరువాత పాలనవ్యవహారాలలో నిమగ్నమయ్యేవారు. ఆ విధంగా తనతోటి ఆచార్యులకు కూడా మార్గదర్శకంగా నిలిచేవారు. కానీ ప్రస్తుత వర్సిటీలో అటువంటి పరిస్థితులు లేవు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం కెజి నుండి పిజి వరకు ఉచిత విద్యను అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. కానీ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ విద్యార్థుల ఫీజులను భారీగా పెంచారు. ప్రస్తుతం యూనివర్సిటీలో అమలులో ఉన్న ఫీజులను ఒకేసారి పదింతలుగా పెంచారు. ఈ ఫీజులు ప్రైవేట్ కాలేజీల యూనివర్సిటీలలో ఉన్న విధంగా ఉన్నాయి. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రభుత్వ యూనివర్సిటీలో ఫీజులు పెంచడం అనేది పరోక్షంగా ప్రైవేట్ యూనివర్సిటీలను ప్రోత్సహించడమే అవుతుంది. అందువలన గ్రామీణ ప్రాంతాల నుండి ఒయుకు చదువుకోవడానికి వచ్చే పేద విద్యార్థులకు ఈ నిర్ణయం ఆశనిపాతమైంది. దీనితో విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. కావున వెంటనే యూనివర్సిటీ యాజమాన్యం ఫీజుల పెంపు విషయంలో మొండిగా పోకుండా పునరాలోచించి ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి. పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేయవద్దు అని అన్ని విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. మేము పరిశోధనలకు పెద్దపీట వేస్తున్నామని చెప్పుకోవడం కాదు. నాణ్యమైన పరిశోధనలు జరగాలంటే విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలనే దృఢ సంకల్పం ఉండాలి. అందుకు ఆచరణాత్మక పనివిధానంతోడవ్వాలి. అలా కానప్పుడు అది అబద్దమే అవుతుంది. యూనివర్సిటీలో నాణ్యమైన పరిశోధనలు జరగాలి. అవి సమాజానికి ఉపయోగపడేవిధంగా ఉండాలి. కానీ ఒయులో పరిశోధన విద్యార్థులకు గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి ఫెలోషిప్‌లు ఇవ్వకపోవడం వలన వారు తమ పరిశోధనలు సకాలంలో పూర్తి చేయలేకపోతున్నారు. కానీ పరిశోధన విద్యార్థులంతా ఖచ్చితంగా వారి కాలపరిమితిలోనే తమ పరిశోధనలు పూర్తి చేయాలి.లేదంటే అడ్మిషన్లు రద్దు చేస్తామని సర్క్యులర్ జారీ చేయడంతో చేసేదేమీ లేక కొందరు తమ పరిశోధనలు పూర్తి చేశారు. కానీ ఇంకావందల మంది తమ పరిశోధనను పూర్తి చేయలేకపోయారు. దానితో వారి అడ్మిషన్లు రద్దు అయ్యాయి. ఇటువంటి అనాలోచిత నిర్ణయాల వలన నాణ్యమైన పరిశోధనలు జరుగకపోగా అసలు పరిశోధనల ఉద్దేశ్యం నీరుగారే ప్రమాదం ఉంది. ఇటువంటి పనుల వలన యూనివర్సిటీకి గాని, సమాజానికి కానీ ఎటువంటి ప్రయోజనం ఉండదు. ఒయులో రీసెర్చ్ సెంటర్లను చూస్తే ఒకింత బాధ



కలుగుతుంది. ప్రాంతీయ పట్టణ పర్యావరణ అధ్యయన కేంద్రం అనేది ఒయులోని ఒక రీసెర్చ్ సెంటర్. తొమ్మిది రాష్ట్రాలకు చెందిన దీని ప్రాంతీయ కార్యాలయం ఒయులో ఉంది. ఇక్కడ పట్టణ పర్యావరణ సంబంధిత సమస్యల పరిష్కారాలకై మునిసిపల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమే కాకుండా పరిశోధనలు కూడా చేపడతారు. ఈ సెంటర్‌కు నిధులు గ్రాంట్ల రూపంలో కేంద్రంలోని మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ నుండి వస్తాయి. ఈ సెంటర్లో గత ఐదేళ్లుగా విధులు నిర్వహిస్తున్న 12 మంది టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని అకారణంగా తొలగించారు. ఎందుకు ఈ ఉద్యోగులను తొలగించారో ఇప్పటివరకు ఎటువంటి సమాధానం లేదు. అయినా ఈ ఉద్యోగుల వలన అటు రాష్ట్ర ప్రభుత్వంపై కానీ వర్సిటీపై కానీ ఒక రూపాయి కూడా ఆర్థిక భారం పడదు. ఇది ఇలాఉంటే ఈ మధ్యనే ఒయులో మూడు కొత్తగా రీసెర్చ్ సెంటర్లు నెలకొల్పారు. కానీ ఈసంస్థలకు నిధులు లేవు. కేవలం అలంకారప్రాయంగా మాత్రమే వాటికి బోర్డులు తగిలించారు. అక్కడ సిబ్బంది కూడా లేరు. ఇది ఒయులో రీసెర్చ్ సెంటర్ల వాస్తవ పరిస్థితి. ప్రభుత్వం నుండి యూనివర్సిటీకి రావాల్సిన బ్లాక్ గ్రాంట్ నిధులు వర్సిటీకి తేవడంలో విసిలది ప్రధాన పాత్ర ఉంటుంది. ఈ నిధులు తీసుకురావడంలో విసిలు అలసత్వం ప్రదర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా వర్సిటీలు నేడు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీకి ప్రభుత్వంనుండి ప్రతినెల ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లకు మాత్రమే నిధులు విడుదల చేస్తుంది. కానీ వర్సిటీ అభివృద్ధికి అంతర్గత నిధులతోనే కాలం వెళ్లదీస్తున్నాయి. ప్రభుత్వం వర్సిటీలకు ఇవ్వాల్సిన బ్లాక్ గ్రాంట్‌నిధులు ఇచ్చి యూనివర్సిటీలని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంది. వాటిని ప్రభుత్వంతో మాట్లాడి తెచ్చుకునే పని విసిలపై ఉంది. అప్పుడుమాత్రమే యూనివర్సిటీలు ఆర్థికంగా మనుగడ సాధింగలుగుతాయి. వర్సిటీల టీచింగ్ పోస్టుల భర్తీని ఉమ్మడి నియామక రిక్రూట్మెంట్ బోర్డు ద్వారా భర్తీ చేయాలనే ప్రభుత్వ ప్రతిపాదనలను మొదట ఆమోదించింది ఒయు వైస్ ఛాన్సలర్. ఈ నిర్ణయం యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసేవిధంగా ఉంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నిబంధనలకు వ్యతిరేకం. చివరకు వర్సిటీల ఉమ్మడి నియామక రిక్రూట్‌మెంట్ బోర్డు బిల్లును గవర్నర్ రాష్ట్రపతి పరిశీలనకు పంపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ బిల్లును విరమించుకొని వర్సిటీలలో పాతపద్ధతిలోనే అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీచేయాలి. దానికి ప్రభుత్వంపై వైస్ ఛాన్సలర్లు ఒత్తిడి తీసుకురావలసిన అవసరం ఎంతైనా ఉంది. వర్సిటీల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా ఉన్న ప్రభుత్వనిర్ణయాలు ఏమైనావాటికి ఆమోదం తెలిపేటప్పుడు వైస్‌ఛాన్సలర్లు ఒకటికి రెండుసార్లు ఆలోచించవలసిన అవసరం ఎంతో ఉంది. వర్సిటీలలో నియామకాలు ఆలస్యం కావడానికి ప్రభుత్వ నిర్లక్ష్యంతోపాటు విసిల వైఖరి కూడా ప్రధాన కారణం. యూనివర్సిటీ విసి అంటే విద్యార్థులు, అధ్యాపకులకు ఎప్పుడూ అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలి. వర్సిటీని అభివృద్ధిపథంలో ముందుండి నడిపించాలి. కానీ విసి చాంబర్ ముందు నిత్యం ఇరవైమంది సెక్యూరిటీగార్డ్సు, పదిమంది పోలీసులను కాపలా పెట్టుకొని పాలన సాగిస్తుండడం దురదృష్టకరం. తన పాలన మంచిగా ఉన్నప్పుడు ఎటువంటి తప్పుడునిర్ణయాలు తీసుకోనప్పుడు అంతమంది పోలీసుల పహారాలో పాలన చేసే అవసరం ఏమొచ్చింది. ఇంతకముందు విసిలు ఎవరూ ఇలాచేయలేదు. విద్యార్థులు, అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాల్సిన బాధ్యత విసిభుజస్కంధాలపై ఉంది. కానీ సమస్యలు పరిష్కరించాల్సిన వారే కొత్త సమస్యలు సృష్టిస్తూ ఉంటే వర్సిటీ ఎలా అభివృద్ధి చెందుతుంది. ●

# సముద్ర కాలుష్యాన్ని నివారించాలి

ఎస్.ఆర్.కిష్టయ్య

మానవజీవితం నీటితో ముడిపడి ఉన్నది. ప్రపంచ మొత్తం మహాసముద్రాల బలం మీదనే ఉందని మనకు ఇప్పటికే తెలుసు. భూమిలో 70 శాతం మహా సముద్రాలున్నాయి. మహాసముద్రాలు మన జీవితాన్ని మాత్రమే కాకుండా మొత్తం భూమి, పర్యావరణాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. భూమిపై లభించే మొత్తం నీటిలో 97శాతం మహాసముద్రాలలో ఉంది. మనం ఊపిరి పీల్చుకోవాల్సిన ఆక్సిజన్‌లో 70 శాతం మహాసముద్రాల ద్వారా ఉత్పత్తి అవుతుంది. జీవుల శరీరంలో 70–80శాతం నీరే ఉంటుంది. సముద్ర సంపదను తన ఆర్థిక ప్రగతికి పునాదిగా మార్చుకున్నాడు మనిషి. నేడు ఒక అంచనా ప్రకారం ప్రపంచ జనాభాలో 25 శాతం సముద్ర తీర ప్రాంతాలలోనే నివసిస్తున్నారు. నీరులేనిది జీవుల మనుగడ ఉండదు. ఏ ప్రాణీ బతకదు. సాగర జీవసంపద విశేషమైనది. సాగరంలో దొరికే జీవ సంపదలో ప్రధాన స్థానం చేపలదే. తరువాత తాబేళ్లు, తిమింగళాలు, సీల్సు, మున్నగునవి. సముద్ర తీరాన్ని ఆధారంగా చేసుకొని లభించే పక్షిజాతి అనేకం. ఇవికాక కోరల్స్, ముత్యాలనిచ్చే ఆల్చిప్పలు మున్నగునవి. సముద్రంలో పనికిరాని పదార్థం లేదు. సముద్రాలలో గ్యాస్ లభిస్తుంది. ప్రపంచ సముద్ర దినోత్సవం ప్రతి యేటా జూన్ 8న ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుతుంది. సముద్ర రక్షణగురించి ప్రజల్లో అవగాహన పెంచడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1992లో బ్రెజిల్‌లోని రియోడి జనీరోలో ధరిత్రి సదస్సు జరిగింది. ఆ సందర్భంగా సముద్రాల మీద అవగాహన పెంచాలని నిర్ణయించారు. నాటి వరకు తుఫాన్‌లను మాత్రమే చూసిన తీర ప్రజలకు 2005లో వచ్చిన సునామీ అది సృష్టించిన బీభత్సం తర్వాత ఇక సాగర దినోత్సవం ద్వారా సముద్రాల మీద ప్రజల ఆలోచనలను మార్చాల్సిన అవసరం ఉందని తీర్మానించుకున్నారు. 2008లో ఐక్యరాజ్యసమితి చేసిన తీర్మానం ద్వారా 2009 నుండి ప్రపంచ సాగర దినోత్సవ నిర్వహణ ప్రారంభమైనది. నాటి నుండి ప్రతియేటా జూన్8న సముద్ర దినోత్సవంగా జరుపుకుంటున్నారు. ప్రపంచ సముద్ర దినోత్సవం మహాసముద్రాలు సంబంధిత విషయాలు, ఆహార భద్రత, జీవవైవిధ్యం, పర్యావరణ సమతుల్యత, సముద్ర వనరులు వినియోగం, వాతావరణ మార్పు మొదలైన వాటి ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి ప్రజలకు అవగాహన కల్పిస్తుంది.



ఇంటర్నేషనల్ హైడ్రోగ్రాఫిక్ ఆర్గనైజేషన్ వారు జలభాగాన్ని మొత్తం ఐదు మహాసముద్రాలుగా విభజించారు. ఐదు మహాసముద్రాలతో కలిపి మొత్తం 100 నుండి 110 సముద్రాలను గుర్తించవచ్చును. వీటిలో అట్లాంటిక్‌లో అత్యధికంగా 40, పసిఫిక్‌లో 33, ఆర్కిటిక్‌లో 17, అంటార్కిటిక్‌లో 11, హిందూమహాసముద్రంలో 9 ఉన్నాయి. భూగోళం మీద మూడింట రెండు వంతుల మేర సముద్రం ఆవరించి ఉంది. విస్తారమైన ఉప్పు నీటి భాగాన్నే సముద్రం అంటారు. మానవులు వినియోగించే అధిక శాతం ప్రోటీన్లు సముద్ర జీవులైన చేపలు, రొయ్యలు, మొదలగు మత్స్యసంపద ద్వారా వస్తున్నదే. వాతావరణంలో మార్పులను మానవ నివాసానికి అనుకూలంగా మారుస్తున్నది సముద్రాలే. మానవులకు నీటివనరులను అందించే వర్షాలు కురిసేది సముద్ర జలాలు నీరు ఆవిరవడం వల్లనే. గాలి విస్తున్నది. ఉష్ణోగ్రతను నియంత్రిస్తున్నది సముద్రాలే. మనిషి సహజ వాయువు, ముడి చమురు నిక్షేపాలను సముద్ర గర్భం నుండే పొందుతున్నారు. సముద్ర జీవులను ఆహార, ఔషధ తయారీలో వినియోగించడం జరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ వాణిజ్యంలో 80 శాతం ప్రజలకు, సమాజానికి అంతర్జాతీయ షిప్పింగ్ ఉపయోగపడుతుంది. నీటి ఉపరితలంపై పదివేల నౌకలు ప్రయాణిస్తాయి. సైనిక జలాంతర్గాములు నీటికింద ఉన్నాయి. ప్రతిరోజూ వేలాది టన్నుల చేపలను లోతుల నుండి తీసి, సముద్రపు అడుగుభాగం నుండి చమురు బయటకు పంపుతారు. నీటి ఉపరితలంపై ఏదైనా పరికరాల పనిఎగ్జాస్ట్ వాయువుల ఉద్గారంతోపాటు, తరచూ వివిధ సాంకేతిక ద్రవాల లీకేజీతో కూడిఉంటుంది. సముద్రాలకు జరిగే ప్రధాన నష్టంకాలుష్యం. ఏదైనా సముద్రానికి కాలుష్యానికి, ప్రత్యేకమైన స్థిరమైనమూలం ప్రవహించే నదులు. అనేక నగరాల నుండి వెళుతున్న నీరు కాలువలు, నదుల ద్వారా అదనపు కాలుష్యంతో సముద్రాలలో కలుస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల క్యూబిక్ మీటర్ల రసాయనాలు, ఇతర ద్రవ వ్యర్థాలు సముద్రాలలో చేరుతున్నాయి. ప్రస్తుతానికి మానవ అవసరాలకు, అనియంత్రిత చమురు తీయడం సమస్యగా మారింది. ఇది సముద్ర జీవులకు కోలుకోలేని నష్టాన్ని కలిగిస్తుంది. సముద్రజలం వల్ల లబ్ధిపొందుతున్న మానవుడు తాను కలిగిస్తున్న నష్టం గురించి గాని, సముద్ర జలాలలో వస్తున్న మార్పును అంతగా పట్టించుకోవడం లేదు. తన చర్యల వల్ల కాలుష్యం అధికమై భూతాపం పెరిగి ధృవాలలోని మంచు కరిగిపోతుందని సముద్ర మట్టం పెరుగుతుందని గమనించి మానవుడు మేల్కొనక తప్పదు. నేటి వరకు పర్యావరణమంటే అడవులు, నదుల వరకే అనుకుని వాటికి సంబంధించిన అవగాహన మాత్రమే కల్పిస్తున్న అంతర్జాతీయ సంస్థలు సముద్ర జలాల గురించి ప్రజలకు తెలియచెప్పాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ●

# చెరువుల అనుసంధానమే లక్ష్యం!



డా.సంగని మల్లేశ్వర్

తెలంగాణలో వ్యవసాయం పూర్తిగా చెరువులపైనే ఆధారపడి ఉండేది. నిజాం పాలన వరకు తెలంగాణ ప్రాంతంలో ట్యాంకులలో 244 టిఎంసిల సామర్థ్యం ఉండేవి. 1956లో 70వేల ట్యాంకుల కింద సాగునీరు (ఆయకట్టు) దాదాపు 25 లక్షల ఎకరాలు ఉండేది. 2014 నాటికి 46,531 ట్యాంకులు మిగిలిఉన్నాయి. వాటిలో దాదాపు సగం ఎండిపోయాయి. రైతులు సాగునీటి బావులపై ఆధారపడటం ప్రారంభించారు. నీటి మట్టం తగ్గడంతో బావులు ఎండిపోవడంతో రైతులు బోర్‌వెల్‌లు తవ్వడం ప్రారంభించారు. అవి కూడా భూమి, భూగర్భజలాలు లేకపోవడంతో ఎండిపోయాయి. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ కార్యక్రమం వల్ల రాష్ట్రంలోని చెరువులు, కాలువలు నీటితో కళకళలాడాలన్న ఉద్దేశంతో కెసిఆర్ ప్రభుత్వం మిషన్ కాకతీయ (మన ఊరు, మన చెరువు)ను ప్రారంభించింది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, కొన్ని దశాబ్దాలుగా పూడుకుపోయిన దాదాపు 46 వేలకుపైగా చెరువులను మళ్లీ పునరుద్ధరించడమే మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యంగా చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 46,531 చెరువులు, సరస్సులలో 265 టిఎంసి నీటిని నిల్వ చేయడం కోసం ఇది రూపొందింది. చెరువులను నింపడంలో సిఎం మానసపుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు కీలక భూమిక పోషిస్తున్నది. మూడేళ్ల క్రితం అందుబాటులోకి వచ్చిన కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ రూపురేఖలను మారుస్తున్నది. 2014 జూన్‌లో తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన తొలి కార్యక్రమం ఇది. నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడానికి పూడిక తొలగించడానికి ట్యాంకులు, సరసులను తవ్వారు. ఆయకట్టు ప్రాంతంలో గృహ వ్యవసాయాదాయం కూడా 78.50 పెరిగింది. నీటి వనరుల సంరక్షణ, చెరువుల పరిరక్షణ అంశంలో ఇప్పుడు యావత్తు దేశానికే ఈ పథకం దిక్సూచిగా నిలుస్తున్నది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కాకతీయ, రెడ్డిరాజులకు దండం పెట్టి మేం కచ్చితంగా మా చెరువులు కళకళలాడేటట్టు చేసుకుంటామని ఉద్యమ సందర్భంలో చెప్పినట్టుగానే మరో చరిత్రాత్మక సంకల్పాన్ని తెలంగాణ భుజానికెత్తుకున్నది. అగజూడు వాళ్లు కాకతీయ మిషన్ ఎట్ల చేసుకున్నారో, అగజూడు రొడ్లెట్ల చేస్కుంటున్నారో అని చెప్పి అద్భుతంగా దేశం ముందు మనం



నిలిచి, గెలిచి చూపెట్టాలే సమైక్య పాలకుల దశాబ్దాల వివక్షను సమాధి చేస్తూ కొత్తరాష్ట్రంగా అవతరించిన తెలంగాణ తన ఆయువుపట్టయిన చెరువులను పునరుద్ధరించుకునేందుకు ఇప్పుడు మరో ఉద్యమానికి సిద్ధమైంది. వేల ఏళ్లపాటు తెలంగాణను సస్యశ్యామలం చేసి, దశాబ్దాలుగా నిర్లక్ష్యం పూడుకుపోయిన దాదాపు 46వేలకుపైగా చెరువులను మళ్లీ జలకళలాడించేందుకు కంకణం కట్టుకున్నది. మునుపైతే ఎండకాలమొస్తే చాలు ఎడ్లబండ్లతోనైనా సరే చెర్లమట్టంతా పొలాల్లకు కొట్టేది. భూమిలో మంచి సారం పెరిగేది. చెర్లన్నీ పూడిక తీయించుకున్నాం. దాని ఫలితంగా చెర్లన్నీ తాంబాళంలాగా మారిపోయినాయి. పూడికతో నిండిపోయిన పాత చెరువు ఇప్పుడు కొత్త కాంతులీనేందుకు తయారైంది. రాష్ట్రంలో పాత చెరువుల రూపురేఖలు మార్చేందుకు ఉద్దేశించిన ప్రతిష్టాత్మక మిషన్ కాకతీయ కార్యక్రమానికి అంకురార్పణ చేసిన ముఖ్యమంత్రి దీనిని పవిత్ర యజ్ఞంలా భావించాలని సిఎం కెసిఆర్ గడ్డపార చేతబట్టి చెరువులోని పూడిక మట్టి తట్టఎత్తి ఉత్సాహాన్ని నింపినారు. ఎరువులకు తోడుగా చెరువులు నుంచి తవ్విన పూడికలో మట్టి పోషకాలు అధికంగా ఉన్న మట్టిని రైతులు తమ పొలాలకు తరలించుకున్నారు. తాంబాళాలుగా ఉన్న చెరువులు గంగాళాలుగా మారి చెట్ల జాగల నీళ్ల తళకులు కనబడి అన్నదాతలకు సంతోషమైంది. నాడు తెలంగాణలో ఎక్కడచూసినా చుక్కనీరులేక పడావు పడ్డ భూములు, చేతినిండా పనిలేక వలసపోయిన ఊళ్లు. నేడు స్వరాష్ట్రంలో కాకతీయుల స్ఫూర్తితో సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టిన మిషన్ కాకతీయ పథకంతో ఊరొక ఊట చెలిమెఅయింది. ప్రతి పల్లె కనుచూపు మేర పరుచుకొన్న పచ్చదనంతో కొత్త అందాలను సంతరించుకొన్నది. వలసెల్లిన ఎత్తిపోతల దృశ్యాలు ఎగసిపడుతూ మిషన్ కాకతీయ ప్రాజెక్టుల నుంచి చెరువుల తూముల నుంచి ఎగ్రసెలకలమీదికొచ్చి నిక్షిప్తమైంది. ఇప్పటివరకు నాలుగు దశల్లో రూ. 9,155 కోట్లతో 27,627 చెరువులను పున రుద్ధరించారు. ప్రస్తుతం 5వ దశలో భాగంగా మిగిలిన చెరువుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. మిషన్‌కాకతీయ పథకం ఇప్పుడు తొమ్మిదిఏళ్ల కాలంలోనే అద్భుత ఫలితాలను అందిస్తున్నది. ఆయా చెరువుల్లో నీటి నిల్వసామర్థ్యం గణనీయంగా పెరగడంతో గ్రామాల్లో భూగర్భ జలాల మట్టం పైపైకి వచ్చింది. గొడ్డు గొదకి నీళ్ల కొరత లేకుండా పోయింది. నీటివనరుల వృద్ధితో తెలంగాణ క్రమంగా పూర్వవైభవాన్ని సంతరించుకొన్నది. పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతుండగా రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలుసైతం క్రమంగా తగ్గిపోతున్నాయి. యేపటికేడు రాష్ట్రంలో సాధారణ వర్షపాతం కూడా పెరుగుతున్నది. ఒక్కమాటలో చెప్పాలంటే మిషన్‌కాకతీయ పథకం పల్లెకు జీవం పోయడంతోపాటు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఊతమిస్తున్నది. ప్రాజెక్టులతో చెరువుల అనుసంధానం మొత్తంగా పూర్తయితే గతంలోని పూర్తిస్థాయి ఆయకట్టుకు రెండు పంటలకు భరోసాకు ఢోకాలేదు. ఈ పథకం ఫలితాలపై యావత్ దేశమే ప్రశంసలు కురిపిస్తున్నది. నీటిరంగ నిపుణులు, శాస్త్రవేత్తలు, పర్యావరణవేత్తలు వేనోళ్ల కొనియాడుతున్నారు. ●

# ప్రజావాక్కు



## రాజకీయాలకు దూరంగా ఉండాలి

దేశం బాగుపడాలంటే ఏరాజకీయవాది విద్యార్థుల జోలికి పోకూడదు. విద్యార్థులు కూడా తమ చదువు పూర్తి అయ్యేవరకు చదువు తప్ప మరొక సంగతిని పట్టించుకోకూడదు. విజ్ఞాన సంపదలో నిమగ్నులై, భావిపౌరులుగా శిక్షణ పొందేంతవరకు రాజకీయాల్లో పాల్గొనడం, రాజకీయనాయకుల ఆదేశాల ప్రకారం ప్రదర్శనలో పాల్గొనడం విద్యార్థులకు మంచిదికాదు. విద్యార్థులు రాజకీయాలకు దూరంగా ఉంటూ, చదువు మీద దృష్టి పెట్టడం వల్ల తమలోతాము ఐక్యతతో, సోదరభావంతో తమ చదువుకు ఏమాత్రం అంతరాయం లేకుండా పూర్తి చేసుకోగలుగుతారు. ఇలా చదువు పూర్తిచేసుకున్న విద్యార్థులు తరువాత ఏ రాజకీయ పార్టీలో చేరినా, దేశాన్ని ప్రగతిపథంలో నడిపించగలవారవుతారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## రైల్వేల్లో ఖాళీలను భర్తీ చేయాలి

ఇండియన్ రైల్వేలో దాదాపు మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు ఖాళీగా పడి ఉన్నాయి. ఏటికేడు ఈ సంఖ్య పెరుగుతూపోతోంది. అలాగే రైల్వేలో రక్షకదళం అయిన ఆర్‌పిఎఫ్ కానిస్టేబుల్, ఎస్సైలాంటి పోస్టులు వేలకు వేలు ఖాళీగా పడిఉన్నాయి. వీటిని భర్తీ చేయక దాదాపు ఐదు సంవత్సరాలు కావస్తోంది. ఆర్ఆర్‌బి, ఆర్ఆర్‌సి బోర్డు నుంచి రిక్రూట్మెంట్ జరపడం లేదు. ఫలితంగా ఉన్న ఉద్యోగులపై పనిభారం పెరుగుతోంది. ప్రభుత్వంమాత్రం ఖజానా నింపుకోవడానికి ప్రయత్నం చేస్తోంది. కానీ ఖాళీగాపడి ఉన్న ఉద్యోగాల భర్తీనిగాలికి ఒదిలేసింది. ఫలితంగా రైలుప్రమాదాలు జరిగి అధిక ప్రాణనష్టం సంభవిస్తోంది. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులపై పని ఒత్తిడి తగ్గించి, ఉద్యోగాలను భర్తీ చేసి రైలు ప్రమాదాలను నిలువరించాలి.

-బిల్లు కుళ్లాయప్ప, సత్యసాయిజిల్లా

## లొసుగుల పాలనకు పరదాలు!

పోలవరం ప్రాజెక్టువద్ద మీడియాపై ఆంక్షలు, విశాఖ రుషి కొండ అక్రమాలు చూడకుండా ప్రతిపక్షాలపై నిర్బంధాలు, ఇకముఖ్యమంత్రి గారిపర్యటనలో విధిస్తున్నఆంక్షలు ప్రత్యేకంగాచెప్పనవసరంలేదు. ప్రజాభిమానం చూరగొన్న నేతకు ఇన్ని నిర్బంధాలువిధిస్తున్నాయంటే అర్థం ఏమిటి? పాలన వైఫల్యాలుప్రజలకు తెలియకూడదన్న భయమే ఈ నిర్బంధకాండకు అసలు కారణం! ఈ పోకడలు చూస్తుంటే అసలురాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేదు అని చెప్పాల్సి వస్తుంది. ప్రతిదానికి గగ్గోలుపెట్టిన మేధావులుపెదవివిప్పడం లేదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## ఎరువులపై సబ్సిడీ తగ్గింపు

పోషక విలువలుగల ఎరువులపై ఇస్తున్న సబ్సిడీని తగ్గించాలని కేంద్రం నిర్ణయించడం రైతుల పాలిట ఆశని పాతం. రుతుపవనాల రాక ఆలస్యమవుతుందన్న వార్తలు రైతుల్లో గుబులు పుట్టిస్తున్న తరుణంలో ఇటువంటి నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి. ప్రభుత్వ నిర్ణయంవలన ఎరువుల ధరలు పెరుగుతాయి. రైతులు ప్రకృతివైపరీత్యాల వల్ల విపరీతంగా నష్టపోతున్నారు. ముఖ్యంగా అకాలవర్షాలు, వర్షాభావపరిస్థితుల వలన రైతులకు పెట్టుబడి వ్యయం కూడా లభించడం లేదు. ఎరువుల వాడకం అధికం కావడం వల్ల రైతుల పెట్టుబడి వ్యయం బాగా పెరిగిపోయింది. నీటి సౌకర్యాలు పెరిగినా ఆ మేరకు ఎరువులు, క్రిమిసంహారక మందుల వ్యయం తడిసి మోపెడు కావడం వల్ల రైతులకు వ్యవసాయం గిట్టుబాటుకావడం లేదు. సంప్రదాయక పద్ధతులను పాటించాలని రైతులకు వ్యవసాయ నిపుణులు ఎంత నచ్చచెప్తున్నారు. వారు ఆధునిక పద్ధతుల పేరిట ఎరువుల వాడకానికే ప్రాధాన్యం ఇస్తున్నారు.

-సి.హెచ్.సాయిప్రతాప్, శ్రీకాకుళం

## కట్టిన పన్నులు ఏమవుతున్నాయి?

ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కడుతుంటే మీడియాకు వచ్చిన ఇబ్బంది ఏమిటని పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రశ్నిస్తున్నారు. నిజంచెప్పాలంటే గతంలో లేని పన్ను ఇప్పుడు ఎందుకు చెల్లించాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు! అసలు ఆ చెత్త పన్ను లక్ష్యం ఏమిటి? కట్టిన పన్నులు ఏమవుతున్నాయి. అనే మీడియా ప్రశ్నిస్తున్నది. అది మీడియా బాధ్యత. మీడియాలో వచ్చిన కథనాలకు కార్యదర్శి ఎదురు ప్రశ్నలు బాధ్యతారాహితం అని చెప్పాలి. ప్రజాస్వామ్యవ్యవస్థలో మీడియాపాత్ర కీలకం అన్న మౌలిక అంశాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం వారి దురహంకారాన్ని తెలియచేస్తున్నది.

-జి.భారతి, ఏలూరు, ఏలూరుజిల్లా

## తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి

దశాబ్దాలుగా అన్నిరంగాల్లోవెనుకబడి కుంగిపోతున్న తెలగ కులాన్ని బిసిగా గుర్తించాలి. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాల్లో కాపుకులంతో తెలగ కులాన్ని జతచేయడం వల్లనే ఉత్తరాంధ్రలో ఉన్నతెలగ కులాన్నిబిసిగా గుర్తించడం లేదు. ఎందుకంటే కాపులు ఆర్థికంగా బలమైన వారు కాని తెలగ కులస్తులు కేవలం వ్యవసాయాన్ని నమ్మి ఆర్థికంగా ఎదగలేకపోయారు. రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఉద్యోగాలు సంపాదించలేకపోయారు. రాజకీయాల్లో రాణించలేకపోయారు. వారిజీవితాల్లో ప్రగతిసూర్యోదయాన్ని చూడలేక పోతుంది.

-గన్ని అశోక్‌కుమార్, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఉద్యోగం మానేస్తున్నారని 8 మంది హత్య!

**మెక్సికో, జూన్ 7:** మెక్సికోలో దారుణం చోటు చేసుకుంది. కాల్‌సెంటర్‌లో ఉద్యోగం మానేసేందుకు సిద్ధమైన ఎనిమిది మంది యువతీ, యువకులను చంపిన ఘటన కలకలం రేపుతోంది. అమెరికన్లను లక్ష్యంగా చేసుకొని మోసాలకు పాల్పడుతున్న మెక్సికోలోని ఓ డ్రగ్ కార్టెల్‌లో జరిగిన ఈ ఉదంతం ఆలస్యంగా వెలుగు చూసింది. ఈ విషయాన్ని అమెరికా, మెక్సికో అధికారులు ధ్రువీకరించారు. మెక్సికోలోని గువా దలజరా సమీపంలో జలిస్కో న్యూ జనరేషన్ కార్టెల్ ఆధ్వర్యంలో ఈ కాల్ సెంటర్ నడుస్తోంది. మెక్సికోలోనే అత్యంత హింసాత్మక ముఠాగా జలిస్కో పేరుంది. అయితే అందులో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులు కనిపించకుండా పోయారు. మే 20–22 మధ్యకాలంలో ఆరుగురు పురుషులు, ఇద్దరు మహిళల జాడ కనిపించలేదు. వారంతా 30ఏళ్లలోపు వారే. దీంతో వారి కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే శరీర భాగాలతో కూడిన కొన్ని ప్లాస్టిక్ కవర్లు ఆ ప్రాంతంలో బయటపడ్డాయి. వీటికి ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించగా, అవన్నీ తప్పిపోయిన ఆ కాల్ సెంటర్ ఉద్యోగులవేనని తేలింది. మెక్సికోలో అత్యంత హింసాత్మక గ్యాంగ్‌గా పేరున్న ఈ జలిస్కో కొత్తతరం ముఠా, సాధారణ కార్యకలాపాలు కాకుండా డ్రగ్స్ అక్రమ రవాణా, దోపిడీ, కిడ్నాప్‌ల వంటి వాటికి పాల్పడుతుందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా రియల్ ఎస్టేట్ పెట్టుబడుల పేరిట అమెరికన్లు, కెనడియన్లే లక్ష్యంగా ఈ కాల్‌సెంటర్ ద్వారా మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసు దర్యాప్తులో తేలింది. అయితే అందులో పనిచేసే యువతీ, యువకుల దారుణ హత్యలకు కచ్చితమైన తెలియనప్పటికీ, వారంతా ఉద్యోగం మానేసేందుకు ప్రయత్నిస్తున్నందునే ఈ దారుణాలకు తెగబడినట్లు దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.



# బిజెపితో జెడిఎస్ టైఅప్‌కు రెడీ

**న్యూఢిల్లీ, జూన్ 7:** కర్ణాటకలో ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికల్లో దారుణంగా దెబ్బతిన్న జనతాదళ్ సెక్యులర్ పార్టీ రానున్న లోక్‌సభ ఎన్నికల్లో భారతీయ జనతాపార్టీతోనే కలిసివెళ్లాలని భావిస్తోంది. ఇందుకు సంబంధించి పార్టీపరంగా సంకేతాలు కూడా పంపిస్తోంది. కర్ణాటకలోని 28 లోక్‌సభ స్థానాల్లో 2019లో కేవలం ఒకే ఒక్కస్థానంలో జెడిఎస్ గెలిచింది. దీనికితోడు ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లోకూడా కేవలం 19 స్థానాలు మాత్రమే గెలుచుకోగలిగింది. దీనివల్ల భవిష్యత్తులో పార్టీ మనుగడకు ముప్పు వాటిల్లనున్న నేపథ్యంలో జెడిఎస్ హైకమాండ్ సర్దుబాటు కార్యాచరణను ఇప్పటినుంచే ప్రారంభించింది. ఇటీవల కర్ణాటక ఎన్నికల్లోకాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించి ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించింది. మాజీ ప్రధాని దేవెగౌడ ఆధ్వర్యంలోని జెడిఎస్ ఆయన కుమారుడు కుమారస్వామి ఇందుకు సంబంధించి ఇప్పటినుంచే సుదీర్ఘంగా ఆలోచనచేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీకి సార్వత్రిక ఎన్నికల్లో షాక్ ఇచ్చి తమ ఓటుబ్యాంకును తాము తిరిగి పొందాలంటే ఖచ్చితంగా బిజెపితో కలిసి వెళ్లాలని నిర్ణయానికి వచ్చినట్లు ఇసమాచారం. బిజెపి జెడిఎస్‌లు కలిసి కర్ణాటకలో 2006లోనే సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేశాయి. కుమారస్వామి ముఖ్యమంత్రిగాను, బిఎస్ యెడియూరప్ప డిప్యూటీసిఎంగానుపనిచేసారు. 20 నెలల పాటు అధికార పంపిణీఫార్ములాతో నడిచింది. అయితే జెడిఎస్ బిజెపికి అధికారం బదలీచేయకపోవడంతో ఆప్రభుత్వం మనుగడ సాగించలేదు. ఇపుడు పరిస్థితి తారుమారుకావడంతో జెడిఎస్ తిరిగి తన పాతమిత్రునితోనే మళ్లీ కలిసి వెళ్లేందుకు తహతహలాడుతోంది. ఇటీవలి ఒడిశా రైలు ప్రమాదానికి నైతిక బాధ్యత వహించి రైల్వే మంత్రి అశ్వినీవైష్ణవ్‌రాజీనామాచేయాలన్న డిమాండ్‌పై దేవెగౌడ స్పందించిన తీరు అనుమానాలకు తావిచ్చింది. రైల్వే మంత్రి అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నారని, దెబ్బతిన్న ట్రాక్‌ను పునరుద్ధరించారని, అవిశ్రాంతంగానపనిచేస్తున్నారని, విచారణ పూర్తికానివ్వాలని, మంత్రి తనవంతుగా శ్రేయవంతమైనకృషిచేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా ఈతరుణంలో మంత్రి రాజీనామాకోరడం తెలివైన నిర్ణయం కాదని మాజీ ప్రధాని అన్నారు. అంతేకాకుండా ఇతర విపక్ష నాయకులందరూ పార్లమెంటు భవనం ప్రారంభోత్సవాన్ని బహిష్కరిస్తే దేవెగౌడ మిన్నకుండిపోయారు. అలాగే బిజెపి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమి అనేది సాధ్యంకానిదన్నట్లుగా ఆయన ముందుగానే మాట్లాడారు. దేశంలోని రాజకీయాలపై తనకు సంపూర్ణ అవగాహన ఉన్నదని, ఏ ఒక్క పార్టీ అయినా బిజెపిని కాదని ముందుకు వెళ్లిందా బిజెపితో కలిసి వెళ్లని పార్టీ ఎక్కడా లేదే అని బదులిచ్చారు. గతనెలలో 91వ ఏట ప్రవేశించిన ప్రధాని దేవెగౌడకు ప్రధాని నరేంద్రమోడీతోపాటు అనేకమంది బిజెపి నాయకులు కూడా శుభాకాంక్షలు తెలపడం దేవెగౌడ వ్యూహాలను మారుస్తున్నట్లు స్పష్టం అవుతోంది.

## జైల్లోని సిసోడియాను గుర్తుచేసుకుని
# కేజ్రీవాల్ కంటతడి



**న్యూఢిల్లీ, జూన్7:** జైల్లో ఉన్న మాజీ మంత్రి, ఆప్ సీనియర్ నేత మనీష్ సిసోడియాను గుర్తుచేసుకుని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ భావోద్వేగానికి లోనయ్యారు. ఢిల్లీలో ఓ విద్యాసంస్థ ప్రారంభోత్సవంలో పాల్గొన్న అరవింద్ కేజ్రీవాల్ విద్యాశాఖ మంత్రిగా సిసోడియా పనితీరును గుర్తుచేసుకున్నారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఈ యేడాది ఫిబ్రవరి 26న సిసోడియాను సిబిఐ అరెస్ట్ చేయగా, ఇదే కేసులో ఇడి కూడా ఆయనపై కేసు నమోదు చేసి మార్చి 9న అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మనీష్ సిసోడియాకు జ్యుడీషియల్ కస్టడీ కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ వ్యక్తులు ఢిల్లీలో విద్యావ్యవస్థను నాశనం కావాలని కోరుకుంటున్నారు. ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్యను అందించాలని మనీష్ జీ కలగన్నారు అని అన్నారు. నిరాధారమైన ఆరోపణలు, తప్పుడు కేసులతో అటువంటి మంచి వ్యక్తిని అనేక నెలలుగా జైల్లో ఉంచారు. ఆయన్ను ఎందుకు కటకటాల వెనక్కి నెట్టారు? ఈ దేశంలో అనేక మంది దొంగలు స్వేచ్ఛగా తిరుగుతున్నారు. వాళ్లను ఎందుకు అరెస్ట్ చేయరు. మనీష్‌సిసోడియా పిల్లల కోసం పాఠశాలలను ఏర్పాటు, నాణ్యమైన విద్యను అందిస్తున్నందున జైలుకు పంపారు. నాణ్యమైన విద్య కారణంగా ఆప్ ప్రచారంతో వాళ్లు విసుగు చెందారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఢిల్లీ స్కూళ్లను ప్రజలు మెచ్చుకుంటున్నారు అని మరోవైపు ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో మనీష్‌సిసోడియాకు హైకోర్టు రెండు రోజుల కిందట బెయిల్ నిరాకరించిన విషయం తెలిసిందే. తీవ్రమైన నేరారోపణలు ఉన్నందున సాక్షులను ప్రభావితం చేయగలరని వ్యాఖ్యానించింది. తన భార్య అనారోగ్యం దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని సిసోడియా అభ్యర్థించారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య వారి నివాసం లేదా ఆసుపత్రిలో ఒకరోజు ఆమెను కలవడానికి అనుమతించారు. మీడియాతో మాట్లాడవద్దని షరతులు విధించారు.

# ప్రపంచదేశాల్లో 69 కోట్లకు చేరిన వైరస్‌కేసులు
## 68.88 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 7:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. బుధవారం నాటికి మొత్తం 69 కోట్లకుపైగా కరోనా బాధితులుతంటే వారిలో 68.88 లక్షలమందిచనిపోయారు. మరో 37,696మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 66.24 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.94 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5654 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదు కాగా మరో 19.08 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా నమోదుకాగావారిలో 16.34 లక్షలమందిచనిపోయారు. మరో 6028 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.18 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు. మరో 15,259 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.14 కోట్లవరకూ ఉనానయి. మరో 1.47 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదు కాగా వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,108 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా ఉన్నాయి.

# ఒడిశా రైలు దుర్ఘటన సిగ్నల్ వైఫల్యం వల్ల కాకపోవచ్చు!



భువనేశ్వర్, జూన్ 7: యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిన ఒడిశా రైలు దుర్ఘటనకు గత కారణాలు ఏంటనేది తెలియరావట్లేదు. సిగ్నలింగ్ వ్యవస్థలో వైఫల్యం కారణంగానే ఈ ఘోర ప్రమాదం చోటు చేసుకుందని రైల్వే శాఖ సంయుక్త దర్యాప్తు నివేదికను విడుదల చేసిన విషయం విదితమే. అయితే ఈ దర్యాప్తు బృందంలో ఒకరైన ఓ సీనియర్ రైల్వే ఇంజినీర్ ఈ నివేదికను వ్యతిరేకించినట్లు తాజాగా తెలిసింది. కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మెయిన్‌లైన్‌లో వెళ్లేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారని, అయినప్పటికీ అది లూప్‌లైన్‌లోకి వెళ్లిందని ఆ ఇంజినీర్ తెలిపారు. దీనికి సంబంధించినే డేటాలాగర్' రిపోర్ట్‌ను ఆయన ప్రస్తావించారు. ప్రమాదం తర్వాత ఈ దుర్ఘటనపై దర్యాప్తు చేసేందుకు రైల్వేశాఖ ఐదుగురు సభ్యుల ప్యానెల్‌ను ఏర్పాటు చేసింది. ప్రమాదం జరిగిన తీరును పరిశీలించిన అనంతరం వీరు ప్రాథమిక నివేదికను బయటపెట్టారు. మెయిన్‌లైన్‌లో నుంచి లూప్‌లైన్‌లోకి వెళ్లేందుకు కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ డ్రైవర్‌కు సిగ్నల్ ఇచ్చారు. బహానగా బజార్ స్టేషన్‌కు చెందిన పాయింట్ నం.17ఎ రివర్స్ కండిషన్‌లో ఉంది. ఈ పాయింటో రివర్స్'లో ఉందంటే దాని అర్థం లూప్‌లైన్‌లోకి వెళ్లాలని! అదే ఈ పాయింటో నార్మల్‌లో ఉంటే రైలు మెయిన్‌లైన్ మీదుగానే వెళ్తుంది. దీంతో కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ లూప్‌లైన్‌లోకి వెళ్లి ఆగి ఉన్న గూడ్స్‌ను ఢీకొంది అని ఈ ప్యానెల్‌లోని నలుగురు సభ్యులు నివేదికలో పేర్కొన్నారు. ఈ ప్యానెల్‌లోని ఐదో వ్యక్తి అయిన సిగ్నల్ అండ్ కమ్యూనికేషన్స్ సీనియర్ సెక్షన్ ఇంజినీర్ ఏకే మహంత మాత్రం మిగిలిన నలుగురి అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. 'పాయింట్ నం.17ఎను రివర్స్ కండిషన్‌లో సెట్ చేసి ఉందంటే నేను అంగీకరించను. డేటాలాగర్ రిపోర్ట్ ప్రకారం, ఈ పాయింటో నార్మల్‌లోనే ఉందని మా విభాగం పరిశీలనలో తేలింది. రైలు పట్టాలు తప్పిన తర్వాత ఈ పాయింట్ 'రివర్స్'లోకి మారిపోయి ఉంటుంది అని మహంత నివేదికలో అభిప్రాయపడ్డారు. రైల్వేల్లో డేటాలాగర్' అనేది మైక్రోప్రాసెసర్ ఆధారిత వ్యవస్థ. ఇది రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థను మానిటర్ చేసి, డేటాను భద్రపరుస్తుంది. అయితే తొలుత మహంత కూడా సిగ్నలింగ్ వైఫల్యం కారణంగానే ప్రమాదం జరిగిందంటూ ప్యానెల్‌లోని మిగతా సభ్యుల వాదనను అంగీకరించినట్లు తెలిసింది. ఆ తర్వాత అకస్మాత్తుగా తన అభిప్రాయాన్ని మార్చుకున్నట్లు రైల్వే వర్గాలు చెబుతున్నాయి. దీంతో ఈ నివేదికపైనా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే మహంత వ్యాఖ్యలపై రైల్వే మంత్రిత్వ శాఖ అధికారులు స్పందించారు. 'ప్రాథమిక దర్యాప్తు సమయంలో విభిన్న విభాగాల ప్రతినిధుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. ఇది సాధారణమే. అయితే రైల్వే భద్రత కమిషనర్ దర్యాప్తు పూర్తయిన తర్వాత వాస్తవాలు బయటపడతాయి అని ఆ అధికారులు పేర్కొన్నారు. బహానగా బజార్ స్టేషన్ వద్ద షాలీమార్– చెన్నై కోరమాండల్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలె మెయిన్‌లైన్‌లోకి వెళ్లడానికి సిబ్బంది గ్రీన్‌సిగ్నల్ ఇచ్చి, ఎందువల్లనో వెంటనే వెనక్కి తీసుకున్నారని రైల్వే ప్రాథమిక నివేదికలో తేలింది. దీంతో ఆ రైలు లూప్‌లైన్‌లోకి వెళ్లి అప్పటికే అక్కడ ఆడి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఆ తీవ్రతకు కోరమాండల్‌లోని కొన్ని బోగీలు ఎగిరి పక్కనున్న ట్రాక్కుపై పడ్డాయి. అదే సమయంలో ఆ మార్గంలో దూసుకువస్తున్న బెంగళూరు–హావ్‌డా సూపర్‌ఫాస్ట్ రైలు వాటిని ఢీకొట్టి పట్టాలు తప్పింది. ఇదంతా క్షణాల్లో జరిగిపోవడంతో పెను విషాదం చోటు చేసుకుంది. అయితే ఈ సిగ్నల్‌ను వెనక్కి తీసుకోవడం వెనుక ఉద్దేశపూర్వక చర్య ఏదైనా ఉందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

## 16 వేల మందికి గుండె ఆపరేషన్లు చేసిన డాక్టర్
# గుండెపోటుతో మృతి

**గాంధీనగర్, జూన్7:** గుజరాత్‌లోని జామ్‌నగర్ ప్రాంతంలో ఆయనో ప్రముఖ కార్డియాలజిస్ట్. ఎన్నో వేల మందికి గుండె ఆపరేషన్లు చేశారు. అంతేకాదు గుండె జబ్బులపై నిత్యం



ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. అయితే ఆయన నిన్న అనూహ్యంగా గుండెపోటుతో మృతిచెందారు. జామ్‌నగర్‌లో 41 యేళ్ల డాక్టర్ గౌరవ్‌గాంధీ కార్డియాల జిస్టుగా సేవలంది స్తున్నారు. ఆ ప్రాంతంలో ఆయన గురించి తెలియని వారు లేరు. సుమారు 16 వేల మందికి పైగా రోగులకు ఆయన గుండె ఆపరేషన్లు చేశారు. కానీ ఆయన గుండెపోటుతో చనిపోయినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. డాక్టర్ గాంధీ మృతివార్త రోగులు, ఆసుపత్రి వర్గాలను ఆశ్చర్యానికి గురిచేసింది. ఇటీవలి కాలంలో యువకులు, మధ్య వయస్కులు ఎక్కువగా గుండెపోటుతో చనిపోతున్న ఘటనలు చోటుచేసుకుంటాన్నాయి. ఈ క్రమంలో జామ్‌నగర్ ప్రాంతంలో గుండెకు సంబంధించిన రోగాలపై డాక్టర్ గాంధీ నిర్వహించిన కార్యక్రమాలకు ఆయన వద్ద చికిత్స పొందిన వారు గుర్తుచేసుకుంటున్నారు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రోజులానే డాక్టర్ గాంధీ ఆసుపత్రిలో తన పని ముగించుకుని ప్యాలెస్ రోడ్‌లో ఉన్న ఇంటికి చేరుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి భోజనం చేసి నిద్రకు ఉపక్రమించారు. ఉదయం ఆరు గంటలకల్లా నిద్రలేచేవారని, ఆయన లేవకపోవడంతో ఎలాంటి స్పందన లేకపోవడంతో ఆసుపత్రికి తరలించామని అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని కుటుంబసభ్యులు వెల్లడించారు. డాక్టర్‌గాంధీ మృతి గురించి పలువురు సామాజిక మాధ్యమాల ద్వారా నివాళులు అర్పిస్తున్నారు. ఆయన గుండెపోటుతో చనిపోవడం దురదృష్టకరమని అంటున్నారు.

# కర్ణాటక ఆర్టీసీలో 50% పురుషులకు రిజర్వేషన్

**బెంగళూరు, జూన్ 7:** కర్ణాటకలోని ప్రభుత్వ ఆర్టీసీలో మహిళలకు ఉచితప్రయాణం ప్రకటించిన తర్వాత బస్సుల్లో పెరుగుతున్న రద్దీని పరిగణనలోనికి తీసుకుని ఆర్టీసి బస్సుల్లో 50శాతం పురుషులకు రిజర్వేషన్లుప్రకటించింది కర్ణాటక ఆర్టీసీ. ఎసి లగ్జరీ బస్సులు మినహాయించి ఇతర ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తోంది. అందులోభాగంగానే కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం ఈనెల 11వ తేదీనుంచే



ప్రార:బించారు. ఆర్టీసికి మాత్రం నష్టాలు పెరగడం ఖాయం అన్న భావన వ్యక్తం అవుతుంది. పురుషులు టికెట్లు కొనుగోలుచేస్తున్నందున బస్సుల్లో 50శాతం సీట్లను పురుషులకు కేటాయిస్తున్నట్లు ఆర్టీసీ ప్రకటించింది. బస్సుల్లో సీట్లవెనక స్త్రీలకోసంఅని రాసినట్లు ఇపుడు కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో పురుషులకు కేటాయించిన సీట్లకు స్టిక్కర్లను అతికిస్తున్నారు. బస్సులో పురుషులు లేకుండా ఆసీట్లు ఖాళీగా ఉంటేనే మహిలలు వాటిలో కూర్చోవచ్చు. పురుషులు వస్తే మాత్రం ఆసీటును ఖాళీచేసి వారిని కూర్చోరనివ్వాలి. కెస్సార్టీసీ బెంగళూరు మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్, కళ్యాణ కర్ణాటక రోడ్డు ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌లలో మహిళలకు ఉచితగా ప్రయాణించే సదుపాయం కల్పించారు. దీనివల్ల కర్ణాటక సర్కారుకు ఏడాదికి 4220 కోట్లు అవసరం అవుతాయి. ఆర్టీసీ కొత్తగా నాలుగువేలకుపైగా బస్సులను కొనుగోలుచేసింది. సుమారు 14 వేలమంది సిబ్బందినికూడా అదనంగా నియమించుకోవాల్సి వస్తోంది.

# ఖేర్సాను ముంచుతున్న ముప్పు!


**న్యూఢిల్లీ, జూన్7:** ఉక్రెయిన్‌లోని నోవా కఖోవ్కా డ్యాం దిగువ ప్రాంతాలు మెల్లగా జలమయం అవుతున్నాయి. దీంతో నీపర్ నది పరివాహక ప్రాంతంలోని 42,000 మంది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడినట్లు ఉక్రెయిన్ ప్రభుత్వం ప్రకటించింది. బుధవారం నాటికి వరద తీవ్రస్థాయిలో రావచ్చని



అంచనావేసింది. వచ్చే 20 గంటల్లో ఖెర్సాన్‌లో మూడు అడుగుల మేరకు నీరు చేరవచ్చని భావిస్తున్నారు. మరోవైపు వరద నీరు మైఖోలోవ్‌లోని వంతెలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. యెల్జావెటికోవ్ అనే గ్రామంలోని వంతెన కూలిపోయింది. హల్‌హన్సిక గ్రామంలోని వంతెన కొట్టుకుపోయింది. మరోవైపు ఈ డ్యామ్ దెబ్బతిని వరద రావడంతో దాదాపు ఏడుగురు ఆచూకీ గల్లంతైనట్లు రష్యా అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే రష్యా ఆక్రమిత ప్రాంతాల్లోని 900 మందిని ఇళ్లు ఖాళీ చేయించి సురక్షిత స్థానాలకు తరలించారు. ఈ ఘటనపై రష్యా విదేశాంగశాఖ సనపందించింది. ఇది తీవ్రమైన మానవీయ, ప్రకృతి విపత్తుకు కారణమవుతుందని పేర్కొంది. ఉక్రెయిన్ దళాలు ఈ డ్యామ్‌పై భారీగా శతఘ్ని దాడి చేశాయని ఆరోపించింది. ఉక్రెయిన్‌లోని అతిపెద్దమైన కఖోవ్కా డ్యామ్ 30 మీటర్ల ఎత్తు, 3.2 కిలోమీటర్ల పొడవు ఉంది. దీని నిర్మాణం సోవియట్ నేత స్టాలిన్ సమయంలో మొదలై నికితా కృశ్చేవ్ సమయంలో పూర్తయింది. ఉక్రెయిన్‌కు మంచినీరు అందించే నీపర్ నదిపై దీనిని నిర్మించారు. ఈ డ్యామ్‌కు 2,155 చదరపు కిలోమీటర్ల రిజర్వాయర్ ఉంది. దీని నిర్మాణం కోసం 37,000 మందికి పునరావాసం కల్పించారు. ఈ రిజర్వాయర్‌లో 18 క్యూబిక్‌కిలోలీటర్ల నీరు నిలువు ఉంటుంది. ఈ రిజర్వాయర్ నుంచి క్రిమియా ద్వీపకల్పానికి, జపోరోజియా అణువిద్యుత్ కేంద్రానికి నీటి సరఫరా జరుగుతుంది. ఇక రిజర్వాయర్ ఎగువ భాగంలో దాదాపు 100 మైళ్ల పరిధిలోని ప్రదేశాలకు నీరు అందిస్తోంది.

వీటిలో రష్యాలోని ప్రదేశాలు కూడా ఉన్నాయి. ఇక అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించి ఇప్పటికిప్పుడు వచ్చిన ముప్పేమీ లేదని ఐఎఇఎ సంస్థ తెలిపింది. ప్రస్తుతం ప్లాంట్ వద్ద పరిస్థితిని ఆ సంస్థ నిశితంగా గమనిస్తోంది. ఒకవేళ డ్యామ్‌లో అత్యల్పస్థాయి నీరు చేరినా అణువిద్యుత్ కేంద్రంలోని కూలింగ్ వ్యవస్థకు అవసరమైన నీటిని సరఫరా చేసే ఏర్పాటు ఉన్నాయన్నారు. క్రిమియాకు మరోసారి నీటి సమస్య తలెత్తే అవకాశం ఉంది. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించుకొన్న తర్వాత కఖోవ్కా డ్యాం కాలువ నుంచి నీటిసరఫరాను ఉక్రెయిన్ నిలిపివేసింది. గతేడాది రష్యా సేనలు ఉక్రెయిన్‌ను ఆక్రమించుకొన్న తర్వాత క్రిమియాకు నీటి సరఫరానుపునరుద్ధరించారు. కానీ ఇప్పుడు డ్యాం దెబ్బతినడంతో మరోసారి ఆ ప్రాంతానికి నీటి ఎద్దడి తప్పేలా లేదు.

# డబ్బు కోసం పాక్ తిప్పలు
## అమెరికాలో రూజ్‌వెల్ట్ హోటల్ తనఖా



**ఇస్లామాబాద్, జూన్ 7:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ ఏ చిన్న ఆదాయ మార్గాన్ని వదులుకోవడం లేదు. అందుకోసం విదేశాల్లో ఉన్న ఆస్తుల్ని తనఖా పెట్టడం, లీజులకు ఇవ్వడం వంటివి చేస్తోంది. తాజాగా అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని ప్రముఖ రూజ్‌వెల్ట్ హోటల్‌ను అక్కడి స్థానిక నగరపాలక సంస్థకు మూడేళ్లపాటు లీజుకిచ్చింది. దీని ద్వారా 220 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందనుంది. అమెరికా మాజీ అధ్యక్షుడు థియోడర్ రూజ్‌వెల్ట్ పేరిట ఈ హోటల్ ప్రారంభించారు. అది 1924 నుంచి న్యూయార్క్‌లో మాన్‌హట్టన్‌లో ఒక ల్యాండ్ మార్క్‌గా మారిపోయింది. దీనిని 1979లో పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ లీజుకు తీసుకుంది. తర్వాత కాలంలో దానిని కొనుగోలు చేసింది.' ఈ లీజు ఒప్పందం వల్ల పాకిస్థాన్ ప్రభుత్వం 220 మిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందే అవకాశం ఉంది. ఈ ఒప్పందంలో భాగంగా 1,025 గదులు న్యూయార్క్ యంత్రాంగానికి లభిస్తాయి. ఒక్కోదానికి 210 డాలర్ల అద్దె లభించనుంది' అని రైల్వే, ఏవియేషన్ మినిస్టర్ ఖవాజా మీడియాకు వెల్లడించారు. ఈ హోటల్‌ను కరోనా మహమ్మారి కారణంగా 2020లో మూసివేశారు. వలసవచ్చిన వారికోసం ఈ యేడాది దీనిని తిరిగి తెరిచారు. గత కొద్దికాలంగా పాకిస్థాన్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. రుణాలు పెరిగిపోయి ఉక్కిరిబిక్కిరి అవుతోంది. అప్పులు గతేడాదితో పోలిస్తే ఈ యేడాది ఏప్రిల్‌కు 34.1 శాతం పెరిగాయి. దేశం అప్పులు మొత్తం రూ.58.6 లక్షల కోట్లకుచేరినట్లు తెలిపింది. ఇందులో దేశీయ అప్పులు రూ.36.5 లక్షల కోట్లు కాగా, విదేశీ అప్పులు రూ.22 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. పాకిస్థాన్ రుణాలు ప్రతి నెలా 2.6 శాతం చొప్పున పెరుగుతున్నట్లు కథనం పేర్కొంది. విదేశీ మారక నిల్వలు అడుగంటాయి. అవి నెలరోజుల దిగుమతులకు మాత్రమే సరిపోతాయని గణాంకాలను బట్టి తెలుస్తోంది. మరోపక్క ద్రవ్యోల్బణం 36.4శాతానికి పెరిగాయి.

## ఔరంగజేబు, టిప్పుసుల్తాన్‌పై వాట్సాప్‌లో పోస్టులు
# రణరంగంగా మారిన కొల్హాపూర్

**ముంబయి, జూన్7:** సోషల్‌మీడియాలో పెట్టిన పోస్టులతో మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో తీవ్ర ఉద్రిక్తత తలెత్తింది. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను కీర్తిస్తూ కొందరు సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టారు. వీటిని ఖండిస్తూ హిందూ సంస్థలు, కొల్హాపూర్‌లో బంద్‌కు పిలుపునిచ్చి భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ క్రమంలోనే స్థానిక ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్ద నిరసనకారులు ఆందోళన చేశారు. అయితే పోలీసులు ఈ బంద్‌ను అడ్డుకునేందుకు ప్రయత్నించడంతో ఉద్రిక్తతలు ప్రారంభమయ్యాయి. నిరసనవలన పోలీసులు అడ్డుకోవడంతో హిందూ సంస్థల కార్యకర్తలు రెచ్చిపోయారు. అక్కడే ఉన్న కొన్ని దుకాణాలు, వాహనాలను ధ్వంసం చేశారు. వాటికి నిప్పు పెట్టారు. దీంతో ఈ నిరసన ప్రదర్శనలు హింసాత్మకంగా మారాయి. ఔరంగజేబు, టిప్పు సుల్తాన్‌లను పొగుడుతూ సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో పరిస్థితి చేయి జారిపోయింది. ఈ క్రమంలో శాంతిని నెలకొల్పేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. ఛత్రపతి శివాజీ మహారాజ్ చౌక్ వద్దనే కాకుండా కొల్హాపూర్‌లోని ఇతర ప్రాంతాల్లోనూ రెండు వర్గాల మధ్య ఘర్షణలు జరిగినట్లు తెలుస్తోంది. కొన్ని సంస్థలు కొల్హాపూర్ బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ సందర్భంగా వారు శివాజీ చౌక్‌లో ఒక్క చోట చేరారు. అందులో కొంతమంది రాళ్లు విసరడం మొదలుపెట్టారు. దీంతో వారిని అడ్డుకునేందుకు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది అని కొల్హాపూర్ పోలీస్ సూపరింటెండెంట్ మహేంద్ర పండిట్ తెలిపారు. కొల్హాపూర్‌లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా భారీ పోలీసు భద్రతను పెంచినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందించారు. కొల్హాపూర్‌లో నెలకొన్న పరిస్థితులపై పోలీసు ఉన్నతాధికారులతో తాను ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నట్లు సిఎం షిండే వెల్లడించారు. ఉద్రిక్తతలు చెలరేగిన వేళ మహారాష్ట్ర ప్రజలు శాంతితో మెలగాలని షిండే విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనపై విచారణ జరుగతోందని ఉద్రిక్తలకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి వెల్లడించారు. కొల్హాపూర్ పరిస్థితిని సమీక్షిస్తున్నట్లు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, హోంశాఖ మంత్రి దేవేంద్రఫడ్నవీస్ తెలిపారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 214
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,92,094

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 214 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,094కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,57,379మంది కోలుకోగా 2831 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,884 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,69,405కి చేరగా,80,20,681మంది వరకు కోలుకున్నారు.1,48,552మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,06,548కి చేరింది.అందులో 68,33,175మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,88,468కి చేరింది.అందులో 40,48,030మంది కోలుకున్నారు.40,356మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,528కి చేరింది.అందులో 35,72,418మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.

# మళ్లీ కాల్పులకు తెగబడుతున్న కుకీ మిలిటెంట్లు

**ఇంఫాల్, జూన్ 7:** మణిపూర్‌లో పరిస్థితి అదుపులో ఉందని, రెండుజాతుల వైరం సద్దుమణుగుతోందని మిలిటెంట్లు ఆయుధాలు అప్పగిస్తున్నారని అమిత్‌షా ప్రకటనచేసిన మూడురోజులకే మిలిటెంట్లు మళ్లీ కాల్పులకు తెగబడుతున్నారు. ఇప్పటివరకూ ఒక బిఎస్ఎఫ్ జవాను చనిపోగా మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. మణిపూర్ సమగ్రతకు ఏర్పాటుచేసిన సమన్వయకమిటీకి స్థానిక యువత ఆయుధాలు అప్పగించేందుకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. కుకీ మిలిటెంట్లే ఈకాల్పులకు ఎక్కువ



తెగబడుతున్నట్లు సమాచారం. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ఇచ్చిన హామీపై వారు నమ్మకంగా ఉన్నట్లు లేదు. దీనికితోడు అస్సాం రైఫిల్స్, ఇతర సెక్యూరిటీ సిబ్బంది నిస్తేజంగా ఉన్నారని, అందువల్ల మైటీ యువత కూడా ఆయుధాలు చేతపట్టక తప్పదని వారు పేర్కొంటున్నారు. కుకీ ఉగ్రవాదుల ఉల్లంఘనకు పాల్పడితే కఠిన చర్యలుంటాయని అమిత్‌ష ఆప్రకటించిన సంగతి తెలిసిందే. దీనితో ఇపుడు మణిపూర్‌లో కొత్తతరహా నిరసనలకు మైటీతెగ ప్రజలు ముందుకువస్తున్నారు. అమాయక ప్రజలను లక్ష్యంగాచేసకుని దాడులుచేస్తున్నారని, ప్రత్యేకించి అస్సాం రైఫిల్స్ ఈ ఆగడాలకు తెగబడుతోందని అస్సాం రైఫిల్స్ పరోక్షంగా కుకీ ఉగ్రవాద గ్రూపులకు సహకరిస్తోందని మైటీ ఆందోళనకారులు ఆరోపిస్తున్నారు. రెండోనెంబరు జాతీయ రహదారిని ప్రారంభిచేందుకు కేంద్ర రాష్ట్రాలు కృతనిశ్చయంతో ఉన్నాయన్నారు. మణిపూర్ సిఎం బీరేన్‌సింగ్ చెప్పిన వివరాలనుచూస్తే ఇప్పటివరకూ సాయుధ పోరాటానికి తెగబడుతున్న 40 మంది కుకీ ఉగ్రవాదులు ఎన్‌కౌంటర్‌లో హతమయ్యారని ప్రకటించారు.ఇంత జరుగుతున్నా మిలిటెంట్లు తమ కాల్పులను ఆపడంలేదు, ఆయుధాలను అప్పగించడంతేదు. బుధవారం కూడా మణిపూర్‌లోని వివాదాస్పద జిల్లాల్లో మళ్లీ ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పోలీసులతోపాటు పారా మిలిటరీ దళాలు, అస్సాం రైఫిల్స్ వీరికి కట్టడిచేసేందుకు కృషిచేస్తున్నాయి.

# కోనసీమలో సీఎం జగన్ - ఎమ్మెల్యే రాపాక ఇంట వివాహ వేడుకకు హాజరు



**అమలాపురం బ్యూరో, జూన్ 7, (ప్రభాతవార్త ):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో పర్యటించారు. రాజోలు శాసనసభ్యుడు రాపాక వరప్రసాదరావు ఇంట జరిగే వివాహానికి ఆయన హాజరయ్యారు. కత్తిమండ గ్రామంలోని ఎమ్మెల్యే రాపాక కుమారుని వివాహ కార్యక్రమానికి విచ్చేసిన సీఎం నూతన వధూవరులు వెంకట్, శ్రీ తన్మయిలను ఆశీర్వదించారు. అదే వేదిక నుండి ప్రజలకు జగన్ అభివాదం చేస్తుండగా సమస్యలపై కొందరు వినతి పత్రాలు చూపారు. సెక్యూరిటీని పంపి ఆ వినతులను సేకరించాలని సీఎం ఆదేశించారు. మధ్యాహ్నం 3.44 గంటలకు మలికిపురంలో హెలిప్యాడ్ వద్ద దిగిన ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. రోడ్డు మార్గం గుండా 4.20 గంటలకు మలికిపురం మండలంలోని కత్తిమండ గ్రామానికి విచ్చేసిన సీఎం మలికిపురం నుంచి సాయంత్రం 5.40గంటలకు బయలుదేరి వెళ్లారు. హెలిప్యాడ్ వద్ద సీఎం జగన్‌ను జిల్లాలోని ముఖ్య నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు కలిసి పలు అంశాలపై వివరించారు. సీఎం వెంట మంత్రులు జోగి రమేష్, పినిపే విశ్వరూప్, వైకాపా పార్లమెంటరీ అధ్యక్షుడు ఎంపి మిథున్ రెడ్డి, చీఫ్‌విప్ ప్రసాద్ రాజా, ఎంపిలు చింతా అనురాధ, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు.

# 14 నుండి వారాహి యాత్ర ప్రారంభం

## - జనసేన జిల్లా ఇన్‌ఛార్జి పసుపులేటి హరిప్రసాద్

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 7 ప్రభాతవార్త:** ఎప్పుడెప్పుడా అని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చేయబోవు 'వారాహి యాత్ర' ఈనెల 14 న అన్నవరం నుండి ఉభయ గోదావరి జిల్లాల్లో కొనసాగనుందని,వైసిపి పార్టీకి చెందిన పేటిఎం బ్యాచ్ మొత్తం డైపర్లను సిద్ధం చేసుకోవాలని జనసేన పిఏసి సభ్యుడు,ఉమ్మడి చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ డా॥పసుపులేటి హరిప్రసాద్ అన్నారు.బుధవారం స్థానిక అలిపిరి గరుడ విగ్రహం ముందు పవన్ చేయబోయే వారాహి యాత్రకు చెందిన పోస్టర్లను డా॥హరిప్రసాద్ ఆ పార్టీ తిరుపతి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కిరణ్‌రాయల్, నగర అధ్యక్షుడు రాజారెడ్డి,జనసైనికులతో కలిసి ఆవిష్కరించి, యాత్ర విజయవంతం కావాలని కోరుతూ కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మానికి, అధర్మానికి మధ్య జరుగుతున్న యుద్ధంలో భాగమే ఈ వారాహి యాత్ర అని అన్నారు.గత నాలుగేళ్లుగా ప్రజలు ఈ రాష్ట్రంలో వైసిపి పాలనలో నిత్యం నరకం అనుభవిస్తున్నారు.ఈ నరకం నుండి విముక్తి పొందాలంటే.. పేదల పక్షపాతి అయిన పవన్ అధికారంలోకి రావాలని వారు వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారని తెలిపారు.వాస్తవానికి ఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశ్యం ప్రజల మనోభావాలను గౌరవిస్తూ,వారు పడుతున్న కష్టాలు,ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవడానికేనని ఆయన వివరించారు.వారాహి పాదయాత్ర మొదలైన తరువాత చాలామంది వైసిపి నాయకులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, ముఖ్యంగా పేటిఎం బ్యాచ్‌కు తడిచిపోవడం ఖాయమని,అంబటి రాంబాబు, గుడివాడ అమర్నాథ్,పేర్ని నాని,కొడాలి నాని లాంటి వారు డైపర్లను సిద్ధం చేసుకోవాలని సూచించారు.14వ తేదీ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిద్రలేని రాత్రులు గడపబోతున్నారని,ప్రజల నుండి పవన్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక వారాహి యాత్రను అడ్డుకోవాలని చూస్తే.. తొక్కుకుంటూ వెళతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు ఆకేపాటి సుభాషిణి,రాజేష్ యాదవ్, కీర్తన, ఆనంద్, లక్ష్మి,చందన,దుర్గ, సుమన్‌బాబు, బాటసారి, మనోజ్, సుమన్, హేమంత్, మోహన్,హిమవంత్, సాయిదేవ్,మణి,తదితరులు పాల్గొన్నారు.



వారాహి యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న డా॥హరిప్రసాద్,తదితరులు

# జూలై 15 లోపు దళితుల సమస్యలు పరిష్కరించాలి

## లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన

### - సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్రబాబు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను జూలై 15 లోపు పరిష్కరించాలని,లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేంద్రబాబు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.బుధవారం స్థానిక బాలాజికాలనీలోని అంబేద్కర్ భవన్ నందు సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ జోన్ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన అధ్యక్షతన కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.ఈ నిర్ణయాల గురించి ఆయన మీడియాకు వివరించారు. ఇందులో 2014 నుండి ఇప్పటి వరకు గత ప్రభుత్వ హయాంలో, అలాగే ప్రస్తుత వైసిపి ప్రభుత్వంలో గరగపర్రు, రాపూరు, పెదగొట్టిపాడు, అగిరిపల్లి తదితర ప్రాంతల్లో ఎస్సీల మీద అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు.ఈ ప్రభుత్వంలో అంబేద్కర్ విదేశీ విద్య పథకంలో కొత్తగా ప్రవేశపెట్టిన సార్వత్రిక విదేశీ విద్యా పథకంలో ఎస్సీలకు తీవ్రంగా అన్యాయం జరుగుతున్నందున కొత్త విధానాన్ని రద్దు చేసి,పాత విధానాన్నే కొనసాగించాలన్నారు. ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల్లో ముద్దాయిల అరెస్టును నిరోధిస్తున్న ఎస్సీ/ఎస్టీ పోఎ యాక్ట్ 41(ఎ)ను సిఆర్‌పిసి నుండి మినహాయించాలన్నారు.దళితుల భూములను అక్రమంగా కబ్జా చేస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై త్వరతిగతిన విచారణ చేయడానికి రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలన్నారు.అలాగే ప్రభుత్వం వెనక్కు తీసుకున్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ భూమి కొనుగోలు పథకాలను వెంటనే పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ రాష్ట్ర యూత్ వింగ్ పనీంద్ర,కార్యదర్శి టిఎస్.చిరంజీవి,రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేమూరి సుధాకర్,జిల్లా క్రమశిక్షణ విభాగం అధ్యక్షుడు ఆర్కే.రాధాకృష్ణ,తిరుపతి నియోజకవర్గ అధ్యక్షుడు పున్నాక సురేష్,యూత్ వింగ్ జిల్లా అధ్యక్షుడు చెన్న కేశవులు,మహిళా విభాగం అధ్యక్షురాలు నిర్మల,తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సురేంద్రబాబు

# త్రయోదశి నుండి పౌర్ణమి వరకు శాకంబరి ఉత్సవాలు

**ఇంద్రకీలాద్రి, జూన్ 7, ప్రభాతవార్త** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో సంకట హర చతుర్థి సందర్భంగా బుధవారం



చిన్న రాజగోపురం ప్రాంగణంలో ఉన్న లక్ష్మీ గణపతి వారల సన్నిధిలో వేద పండితులచే స్వామి వారికి అభిషేకం, పూజ మరియు మంత్రహవనం వైభవంగా నిర్వహించడమైనది. ఈ హోమ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, వైదిక సిబ్బంది, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది మరియు విశేషంగా భక్తులు పాల్గొన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా సంయుక్త కలెక్టర్ పి.సంపత్ కుమార్ అమ్మవారి దర్శనం, వేదపండితుల ఆశీర్వచనం, ప్రసాదం, శేషవస్త్రం స్వీకరణ అనంతరం సంకష్ట హర గణపతి హోమములో పాల్గొన్నారు.

- ఆషాడ మాస శాఖాంబరి ఉత్సవాలు :

శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారల ఆలయంలో ఆషాఢ మాస శాఖాంబరి ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. జులై 1 శనివారం ఉదయం 8.30గంటలకు విఘ్నేశ్వర పూజ, ఋత్విక్ వరుణ, పుణ్యాహవాచనం, అఖండ దీపారాదన, అంకురార్పణ, సాయంత్రం 4 గంటలకు కలశ స్థాపన, అగ్ని ప్రతిష్టాపన, మండపారాధన హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 2 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, సాయంత్రం 5 గంటలకు మూలమంత్ర హవనములు, మండప పూజ హారతి, మంత్రపుష్పం, ప్రసాద వితరణ, జులై 3 ఉదయం 8 గంటలకు సప్తశతీ పారాయణ, మహావిద్యా పారాయణ మరియు హోమాలు, శాంతి పౌష్టిక హోమాలు, మండప పూజ అనంతరం ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, కలశోద్వాసన, మార్జనము, ప్రసాద వితరణతో శాఖాంబరి ఉత్సవ పరిపూర్తి అవుతుందని, ఈ మూడు రోజులు భక్తులకు శాఖములతో చేయబడిన ప్రత్యేక కదంబ ప్రసాద వితరణ జరుగుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలియచేశారు.

- వినియోగంలో లేని బంగారం గోల్డు బాండ్ల స్కీమ్‌లోకి మార్పిడి :

శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో హుండీల ద్వారా వచ్చిన మిశ్రమ బంగారం, నిరుపయోగంగా ఉన్న బంగారు వస్తువులు, అలంకారమునకు వినియోగించని బంగారు ఆభరణాలను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారము గోల్డు బాండు స్కీము రూపములో మార్చుటకు కమిటీ ఏర్పాటు చేసి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, రీజనల్ జాయింట్ కమీషనర్, మల్టీజోన్-1, దేవదాయ శాఖ రాజమహేంద్రవరం ఎంవి సురేష్ బాబు,జ్యుయలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ దుర్గాభవానీ, ప్రధాన అర్చకులు ఆర్ శ్రీనివాస శాస్త్రి, పర్యవేక్షకులు కె.శ్రీనివాసరావు, ఆలయ గోల్డ్ అప్రైజర్ డి.షమ్మి, ఎస్‌పిఎఫ్ సిబ్బంది సమక్షములో బంగారు వస్తువులను అప్రైజ్‌మెంట్ చేసి బంగారాన్ని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గాంధీనగర్, విజయవాడ వారికి గోల్డు బాండు స్కీము నిమిత్తం అప్పగించడమైనది.

# వినాయకునికి సంకటహార చతుర్ధశి హోమాలు

**శ్రీకాళహస్తి,జూన్ 7 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో అడుగుపెడితే ముక్కోటి దేవతలను ఒక్కసారిగా దర్శించుకున్నంత భావం కల్గుతుంది. ఆలయంయంలో అడుగుపెట్టినప్పటి నుంచి ఏదో తెలియని తన్మయత్వం చోటు చేసుకుంటుంది. అంతేకాక ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి ప్రత్యేక పూజలు జరపటంతో భక్తుల కోలాహలం కనబడుతుంది.ఈ నేపథ్యంలో నెలకొక మారు నిర్వహించే పూజా కార్యక్రమాలకు కూడా ఎంతో ప్రాధాన్యత చోటు చేసుకుంటుంది.ఈ నేపథ్యంలో బుధవారం సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద పూజలు,హోమాలు నిర్వహించారు.ఈ హోమాల్లో భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు. వినాయకునికి పూజలు,హోమాలు, భక్తులకు వరాలు అవకాశం కల్గింది.



వినాయకునికి హోమాలు:భక్తుల సంబరాలు:

దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి వేసవి సెలవుల సందర్భంగా భక్తుల తాకిడి ఓ మోస్తరుగా ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం సంకటహార చతుర్థశి సందర్భంగా ఆలయంలోని అంజంజి వినాయక ఆలయం వద్ద విశేష పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని అంజంజి వినాయక ఆలయం మహిమాన్వితమైనది. ఈ ఆలయం మోక్షగోపురానికి పక్కనే వెలసి ఉంది. ఇక్కడ పూజలు నిర్వహిస్తే తమ కోరికలు నెరవేరుతాయనే నమ్మకం ఉంది.

సంకట హర చతుర్థశి పూజలు:

శ్రీకాళహస్తీశ్వరాలయం ముక్కంటీ దేవతలకు నిలయంగా ఉంది. ఈ నేపథ్యంలో అంజంజి వినాయక ఆలయం ఎంతో ప్రసిద్ధ మైనది. బుధవారం సంకట హర చతుర్థశి సందర్భంగా 'ప్రత్యేక హోమాలు, అభిషేకాలు ఏర్పాటు చేసారు. గతంలో ఇక్కడి ఆలయ మహిమ కొంత మందికి మాత్రమే తెలిసేది. అయితే ప్రస్తుత ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చైర్మెన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత 'అంజంజి వినాయక ఆలయం వద్ద సంకటహార చతుర్థశి' సందర్భంగా నిర్వహించేపూజలను 'సేవగా ' అమలుచేసారు. దాంతో ఎందరో భక్తులకు ఇక్కడ సంకటహార చతుర్థశి సందర్భంగా హోమాలు, అభిషేకాలు నిర్వహించుకునే అవకాశం లభించింది.ఈ నేపథ్యంలో మంగళవారం సంకట హర చతుర్థశి సందర్భంగా చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొనగా శాస్త్రోక్తంగా కలశ స్థాపన కార్యక్రమాలను ఆలయానికి చెందిన పూజారి ఎస్ ఎం కె శ్రీనివాసులు గురుకుల్ సారధ్యంలో శాస్త్రోక్తంగా కలశ స్థాపన గావించారు. తరువాత వందలాది లీటర్ల పాలతో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. అలాగే హోమగుండం ఏర్పాటు చేసి వేదపండితులు వేద మంత్రాలను పఠిస్తుండగా హోమాలు నిర్వహించారు.

ఈ ఆర్జిత సేవలో పట్టణ వాసులు పాల్గొని తమ మొక్కులను తీర్చుకున్నారు.తరువాత పూర్ణాహుతి జరిపించారు. పూజలను శ్రీనివాసులు గురుకుల్ నిర్వహించగా ఏర్పాట్లను సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, వేదపండితులు హేమంత కుమార్, పరిచారకులు గోవిందస్వామి పర్యవేక్షించారు. ఆలయాధికారులు, భక్తులు పాల్గొని స్వామి కృపా కటాక్షాలను అందుకున్నారు.

# రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందిస్తాం

## - ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతాంగానికి వెన్నుదన్నుగా నిలుస్తుందని, రానున్న వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రైతులకు పూర్తిస్థాయిలో సాగు నీరు అందిస్తామని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు గ్రామంలోని కాచవరం ఛానల్ సప్లై కాల్వ పూడికతీత పనులను బుధవారం ఉదయభాను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టిసారించారన్నారు. రూ.15.35 లక్షలతో కాచవరం కాల్వ పూడికతీత పనులు చేపట్టామని, రైతులకు సాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నియోజకవర్గ పరిధిలో పంటకాల్వల ఆధునీకరణ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగానే మునేరు ఛానల్ అభివృద్ధికి రూ.4.20 లక్షలు, పెనుగంచిప్రోలు బ్రాంచి కెనాల్‌కు రూ.2.74 లక్షలు, రెబ్బవరం బ్రాంచ్‌కెనాల్‌కు రూ.1.58 లక్షలు, జగ్గయ్యపేట పట్టణంలోని ఎర్రకాల్వ, వేపలవాగు అభివృద్ధికి రూ.40 లక్షల నిధులతో నిర్మాణ పనులు చేపట్టామన్నారు. కాగా పెనుగంచిప్రోలు మండలం కొల్లికుళ్ళ గ్రామంలో రూ.10.95 లక్షలతో ఆధునీకరించిన సొసైటీ భవనాన్ని ప్రారంభించి, నిర్మించిన ప్రహరీని ఆయన పరిశీలించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పలు సొసైటీల అధ్యక్షులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు పాల్గొన్నారు.



కాచవరం ఛానల్ కాల్వ పూడికతీత పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను.

# మంచినీటి సరఫరాకు నాలుగు రోజులపాటు బ్రేక్

## యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్న పైపులైన్, వాల్వ్ మరమ్మతులు

**జగ్గయ్యపేట, జూన్ 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ పట్టణంలో రక్షిత మంచినీటి సరఫరాకు అంతరాయం వాటిల్లింది, మండు టెండల్లో నాలుగు రోజులపాటు పట్టణంలోని పలు ప్రాంతాలకు మంచినీటి సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌లో కలెక్షన్ వెల్ పక్కనేగల వాటర్ వాల్వ్ శిధిలావస్థకు చేరి పగుళ్ళివటంతో పట్టణంలోని రిజర్వాయర్లకు మంచినీటి సరఫరా మంగళవారం నుండి ఆగిపోయింది. ఇప్పటికే నీటితో నిండివున్న రిజర్వాయర్ల నుండి కొన్ని ప్రాంతాలకు మంగళ, బుధ వారాల్లో నీటిని సరఫరాచేశారు. అన్‌సర్వ్డ్ ఏరియాలను గుర్తించి అక్కడకు వాటర్ ట్యాంక్‌ను పంపుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ప్రజారోగ్య ఇంజనీరింగ్‌శాఖ కార్యనిర్వాహక ఇంజనీర్ డి భూషణం విచ్చేసి హెడ్‌వాటర్ వర్క్స్ యూనిట్‌లో యుద్ధప్రాతిపదికన జరుగుతున్న పనులను మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్రతో కలిసి పరిశీలించారు. ఈక్రమంలో ముక్త్యాల రోడ్‌లోని పెట్రోల్ బంక్ పక్కనగల శ్రీఆంజనేయస్వామి వారి ఆలయం ఎదురుగా ప్రధాన రహదారి పక్కనే గల వాల్వ్ పూర్తిగా బురదనీటితో నిండివుండటం, వాల్వ్ ప్యాకెన్లు లీక్ అవుతుండటాన్ని గమనించిన చైర్మన్ ఇంజనీరింగ్ అధికారులు సత్వరమే ఈవాల్వ్ లీకేజిని అరెస్ట్ చెయ్యాలని, లేకుంటే ప్రధానపైపులైన్‌లోకి దీని వలన కలుషిత నీరు చేరుతోందని అన్నారు. అధికారులు కూడా ఈపనులు కూడా యుద్ధప్రాతిపదికన చేస్తామన్నారు. రెండు రోజుల్లో పనులు పూర్తిచేసి పూర్తిస్థాయి మంచినీటి సరఫరా చెయ్యాలని చైర్మన్ ఇంజనీర్లను ఆదేశించారు. పట్టణ పౌరులు నీటిని పొదుపుగా ఉపయోగించుకోవానలని ఆయన సూచించారు. కాగా ఈకార్యక్రమాల్లో కౌన్సిలర్ కొలగాని రాము, వైసిపి నాయకులు కాశీ కిషోర్, కన్నమాల శామ్యూల్ కూడా పాల్గొన్నారు. కాగా పట్టణంలోని ఆకులవారి వీధి, మార్కండేశ్వరాలయ వీధి,అయ్యప్పస్వామి ఆలయం వద్ద నిర్మించే రోడ్డు పనులను చైర్మన్ రాఘవేంద్ర ప్రారంభించారు. ఈకార్యక్రమాల్లో కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావు, కౌన్సిలర్లు సంగెపు బుజ్జిబాబు, గెల్లా సంధ్యారాణి, కంచేటి గీతారాణి, వైసిపి నాయకులు తన్నీరు నాగేంద్ర, శ్రీనివాస్, ముసిని శివ తదితరులు పాల్గొన్నారు.



వాల్వు మరమ్మతు పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, ఇఇ డి భూషణం, డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు, ఏఇ హనుమంతరావు, కౌన్సిలర్లు.

# రాష్ట్రంలో నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపుతాం

## టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కడప వైద్యవిభాగం, జూన్ 7, ప్రభాతవార్త:** రాయలసీమకు పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ వ్యవస్థను రూపుమాపుతామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. బుధవారం కడప నగరంలోని చిన్నచౌకు బైపాస్‌లో ఏర్పాటు చేసిన మిషన్ రాయలసీమ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వంలో గత నాలుగు సంవత్సరాల నుంచి ఒక్క పరిశ్రమ కూడా రాయలసీమకు రాలేదని నిరుద్యోగ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఆయన తెలిపారు. రాయలసీమ ప్రజలపై ఒక బాధ్యత పెడుతున్నానని వైసీపీ ఎమ్మెల్యేలను 40 మందికి పైగా గెలిపించారని అదే విధంగా రాబోయే ఎన్నికల్లో టీడీపీ తరపున అదే సంఖ్యతో టీడీపీ ఎమ్మెల్యేలను గెలిపించాలని ఆయన కోరారు. తెదేపా చిత్తశుద్ధితో పని చేస్తుందని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అన్ని రకాలుగా అన్ని వర్గాల ప్రజలు చాలా నష్టపోయారని సూచించారు. కర్నూలుకు లక్ష్మారి గ్రామం చెందిన రైతు జెట్టి వీరేష్ తమ గ్రామాల్లో వేసి ఇళ్లకు తాళాలు వేసి పని కోసం పట్టణాలకు వెళ్తున్న పరిస్థితి వచ్చిందని వ్యవసాయ భూమి ఉన్నప్పటికి వాటికి సరైన నీటి వసతి లేక వలస వెళ్లాల్సి వస్తోందని పక్కనే తుంగభద్రా నది పారుతున్నా ప్రయోజనం లేదని మంత్రాలయం నియోజకవర్గంలో నిరుద్యోగ వ్యవస్థ ఎక్కువగా ఉందని ఉపాధి కల్పించాలని కోరగా అందుకు బదులుగా లోకేష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెదేపా గెలుస్తుందని లక్షల ఉద్యోగాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, అదే విధంగా కూలీలను వలస కూలీలకు పుల్‌స్టాప్ పెడతామని పని కల్పిస్తామన్నారు. ప్రొద్దుటూరు ననియోజకవర్గం నుంచి భర్త చనిపోయిన గౌరీ అనే మహిళ తన భర్త ఉద్యోగం కావాలని వెళ్లగా ఎమ్మెల్యే రూ.5లక్షలు డిమాండ్ చేశారని ఇచ్చే స్థితి లేక తమ కుటుంబం రోడ్డు మీద పడిందని మొర పెట్టుకోగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ విధంగా రాయలసీమలోని ప్రతి నియోజకవర్గం నుంచి వవారు పడుతున్న ఇబ్బందులు, సమస్యలు తెలిపారు. అందుకు బదులుగా నారా లోకేష్ ఇచ్చేది వచ్చేది తెదేపా ప్రభుత్వంలో అని అన్ని రకాల వర్గాల ప్రజలకు, అందరికీ న్యాయం చేస్తామని టీడీపీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. ప్రభుత్వంపై వ్యతిరేకంగా పోరాడిన వారిపై హత్యలు చేయడం వారిపై కేసుల్లో ఇరికించి జైలుకు పంపడం ప్రస్తుత ప్రభుత్వం చేస్తోందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పిస్తామని మధ్యధలారులు లేకుండా ప్రభుత్వమే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేస్తుందని సూచించారు. రాయలసీమలో ప్రజల కన్నీరు తుడిచి పెద్దఎత్తున ప్రాజెక్టులు, పరిశ్రమలు తెస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సభ్యులు పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, హరిప్రసాద్, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడినడ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి, టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిలు అధ్యక్ష కార్యదర్శులు సీనియర్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరిన మధ్యప్రదేశ్ ఆదివాసి యువజన నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్7:** బిఆర్ఎస్ పార్టీలోకి మధ్య ప్రదేశ్ నుంచి చేరికలు కొనసాగుతున్నాయి. మధ్యప్రదేశ్‌కు చెందిన ప్రముఖ సామా జిక కార్యకర్త మధ్యప్రదేశ్‌లో సంచలనం రేపిన వ్యాపమ్ స్కామ్‌ను వెలుగులోకి తెచ్చిన ఆనంద్‌రాయ్ బుధవారం ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీ అధినేత కెసిఆర్ వీరిని గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంద్‌రాయ్ ఆర్‌టిఐ,ట్రైబల్ రైట్స్ యాక్టివిస్టుగా ప్రజల ఆదరాభిమానాలు పొందారు. సామాజిక కార్యకర్తగా వీరికి ప్రజల్లో మంచి పట్టు ఉన్నది. మధ్యప్రదేశ్‌లో గిరిజనుల హక్కుల కోసం పోరాడుతున్న 'జై ఆదివాసి యువశక్తి సంఘటన్' అనే ప్రముఖ గిరిజన హక్కుల వేదిక బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. జై ఆదివాసి యువశక్తి సంఘటన్ ప్రస్తుత అధ్యక్షుడు లాల్‌సింగ్ బర్మన్, పంచం భీల్, అశ్విన్ దూబె,గాజీరామ్ బడోలే, కైలాశ్ రాణా తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ పాలనలో సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు మానవీయ కోణంతో ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీల అభివృద్ధే ధ్యేయంగా కొనసాగుతున్నాయని జెఎవైఎస్ ఫౌండర్ విక్రమ్ అచ్చాలియా తెలిపారు. 75ఏళ్ల స్వతంత్ర్య భారత దేశంలో పేదలు,వెనుకబడిన వర్గాలు, దళితులు, ఆదివాసీల ఆకాంక్షలు నెరవేరలేదని బిఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ దేశ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నారనే విశ్వాసం దేశ వ్యాప్తంగా కలుగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో దేశ ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా బిఆర్ఎస్ ఎదుగుతున్నదన్నారు.

బిఆర్ఎస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా జాయ్స్ జాతీయ అధ్యక్షుడు లోకేష్ ముజాల్దా, వుమన్ ఇంచార్జ్ సీమా వాస్కెలె,మధ్యప్రదేశ్ అధ్యక్షుడు రాందేవ్ కకోడియా పాల్గొన్నారు. తమ ఆత్మగౌరవ ఐక్యతకు ప్రతీక అయిన వారి సంస్థ జెండాను అధినేత సిఎం కెసిఆర్‌కు జై ఆదివాసి యువజన శక్తి వ్యవస్థాపకుడు విక్రమ్ అచ్చాలియా,ఇతర సభ్యులు కప్పారు.

# ఆయిల్ ట్యాంకర్ బోల్తా.. భారీగా ట్రాఫిక్ జామ్

**హైదరాబాద్, జూన్7 ప్రభాతవార్త:** మెహిదీపట్నం,మాసాబ్‌ట్యాంక్ రూట్‌లో ట్రాఫిక్ జామ్ అయింది. బుధవారం ఓ ఆయిల్ ట్యాంకర్ ఈ రహదారిలో బోల్తాపడడంతో ట్యాంకర్‌లోని ఆయిల్ అంతా రోడ్డుపై పడిపోయింది. దీంతో వాహనాలు జారిపోవ డంతో పలుప్రమాదాలకు దారితీసింది. దీంతో వాహనాలు అన్ని రోడ్డు పక్కగా వెళుతుండడంతో ట్రాఫిక్ మొత్తం జామ్ అయింది.

ఉదయం కార్యాలయాలకు వెళ్లే సమయం కావడంతో ఒక్కసారిగా వేలాది వాహనాలు రోడ్లపైకి రావడంతో, ఐదు కిలోమీటర్ల పరిధిలో ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ అయింది. మెహదీపట్నం, మాసాబ్‌ట్యాంక్, లక్డీకాపూల్, మెహదీపట్నం, గచ్చిబౌలి రూట్‌లలో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పోలీసులు రంగంలోకి దిగినా కూడా పరిస్థితిలో మార్పు రాలేదు. రోడ్డుపై పడిన ఆయిల్‌పై ఇసుక, మట్టి వేసినా కూడా వాహనాలు జారుతుండడంతో నిదానంతంగా తమతమ గమ్యస్థానాలకు వెళ్లారు. ఉదయం 8,9 గంటలకు ఇళ్ళ నుంచి బయలుదేరిన వాహనదారులు, ఉదయం 11 గంటల వరకు కూడా కార్యాలయాలకు చేరుకోని పరిస్థితి ఏర్పడింది.

## జలదృశ్యం నుంచి సుజల దృశ్యం వరకు

### నాడు నేడు అంటూ మంత్రి కెటిఆర్ ట్వీట్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** జలదృశ్యం నుంచి సుజల దృశ్యం దాకా, తెలంగాణ జలవిధానం, మన భారత దేశానికి కాదు, యావత్ ప్రపంచానికి ఆదర్శం అని పురపాలక, ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. నాటి పరిస్థితి, నేటి పరిస్థితికి సంబంధించి దానిపై ట్వీట్ చేశారు. నాడు ఉమ్మడి పాలనలో తెలంగాణ వ్యవసాయ రంగంలో సంక్షోభం, రైతన్నల బతుకు అత్యంత దుర్భంగా ఉండగా నేడు ఒకే ఒక్కడి సంకల్పంతో సాగునీటి రంగంలో స్వర్ణ యుగంగా మారిందన్నారు. నాడు నా తెలంగాణ కోటిరతనాల వీణ అన్నాడు దాశరథి, నేడు నా తెలంగాణాను కోటి ఎకరాల మాగాణం చేసింది కెసిఆర్. నదికే నడక నేర్పిన ధీరోదాత్తమైన నాయకత్వం, జీవం కోల్పోయిన గోదారికి ప్రాణం పోసిన చారిత్రక సందర్భం, విశ్వవేదిక మెరిసిన మానవ నిర్మిత అద్భుతం, చుక్క నీటి కోసం అల్లాడిన నేలకు ప్రతినిత్యం జలాభిషేకం, ఒక్క కాళేశ్వరం దగా పద్ద ప్రతి రైతు బిడ్డకు వచ్చే వందేళ్ల వరకు తిరుగులేని అభయం అన్నారు. ప్రతిపక్షాలు కుట్రలెన్ని పనినా, కేంద్రం నీటి వాటాలు తేల్చకున్నా, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలోనూ మెరుపు వేగం అతి త్వరలో ఆ ప్రాజెక్టు కూడా సాకారం చేస్తామన్నారు. చిన్న నీటి పారుదల రంగానికి పెద్ద పీట వేసిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణ. ఈ జల విజయంలో సిఎం కెసిఆర్ సారధ్యంలో కాలంతో పోటీపడి కదం తొక్కిన. జైకిసాన్ నినాదాన్ని నిజం చేసిన ఇంజనీర్లకు, శ్రామికులకు నీటి పారుదల శాఖ ఉద్యోగులకు పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## 15 నుంచి డిపార్ట్‌మెంటల్ పరీక్షలు

### రేపటి నుంచి హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం: టిఎస్‌పిఎస్‌సీ

**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో నిర్వహించే డిపార్ట్‌మెంటల్ పరీక్షలను ఈ నెల 15 నుంచి నిర్వహించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) ప్రకటించింది. పరీక్షలను ఈ నెల 24 వరకు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) విధానంలో ఆబ్జెక్టివ్‌టైప్‌లో పరీక్షలను నిర్వహించనున్నట్టు కమిషన్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొంది. సర్వే మరియు లాంగ్వేజ్ పరీక్షలను మాత్రమే వ్యాసరూపకంగా నిర్వహించనున్నట్టు స్పష్టం చేసింది. పరీక్షలను పాత 9 ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్నట్టు ప్రకటించారు. హైదరాబాద్‌ను రంగారెడ్డి జిల్లాలో కలిపి హెచ్‌ఎండీఏ పరిధిలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన హాల్ టికెట్లను రేపటి(గురువారం) సాయంత్రం 5 గంటల నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. హాల్ టికెట్లను జాగ్రత్తగా ఉంచుకోవాలని.. డూప్లికేట్ హాల్ టికెట్లను జారీ చేయరని కమిషన్ స్పష్టం చేసింది. హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌లో ఎలాంటి సమస్యలు వచ్చినా కమిషన్ హెల్ప్ డెస్క్ నంబర్ 040-22445566కు ఫోన్ చేయాలని సూచించారు.

## ధరణిని రద్దు చేయండి: కాంగ్రెస్ సీనియర్ నేత వి.హానుమంతరావు

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన ధరణి వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ సభలో ధరణికి సంబంధించి బలమైన స్టేట్‌మెంట్ ఇచ్చిన సిఎం కెసిఆర్ రాష్ట్రంలో ధరణి



కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులను నేరుగా తెలుసుకుని మాట్లాడాలన్నారు. దుబ్బాక ఎన్నికల సమయంలో రాష్ట్రంలో ప్రవేశపెట్టగా 1981లో ఇందిరా గాంధీ నేతృత్వంలోని రాజీవ్ కృష్ణారెడ్డికి సంబంధించి 500 ఎకరాల భూమిని నిరుపేదలకు పంపిణీ చేశారన్నారు. ప్రస్తుతం ఆ భూమి ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో ఉన్నందున ధరణి పోర్టల్ ఆధారంగా చేసుకుని రాజీవ్ కృష్ణారెడ్డి కోడళ్ల పేర్ల మీదకు తిరిగి భూములను మార్చుకున్నారన్నారు. అంతేకాకుండా నిరుపేదలకు పంచిన భూములను అక్రమంగా లాక్కునే క్రమంలో రెవెన్యూ అధికారులు సైతం వారి పేర్ల మీదకు మార్చుకుంటున్నట్లు ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని అనంతరం ధరణి గురించి మాట్లాడాలన్నారు. ధరణి వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని, అందుకు ధరణిని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుఫున గతంలో ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేదన్నారు. రాష్ట్రంలో ధనవంతులకు లబ్ది చేసేందుకు ధరణి రాష్ట్రంలో అమలవుతుందన్నారు. పేద వాడికి న్యాయం చేయడంలో కెసిఆర్ సర్కార్ విఫలమైందన్నారు. ప్రభుత్వంలో భర్తీ చేయాల్సిన ఖాళీలను రావాల్సిన వాళ్ళను రాష్ట్రంలో కెసిఆర్ సర్కార్ కాలరాస్తున్నారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల మంజూరీలో అర్హులైన లబ్దిదారులకు మొండి చేయి చూపించి తమ పార్టీ కార్యకర్తలకు, డబ్బున్న ధనవంతులకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ధరణిలో కౌలుకు చిత్తశుద్ధి ఉంటే ప్రజల్లోకి వచ్చి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా దర్బార్లో ఏర్పాటు చేయాలన్నారు.

## కెసిఆర్ అండ్‌కో కన్నా ఈ దేశంలో దళారి ఎవరు?

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** దళారి దొంగలు, కొత్త వేషాల్లో, దోపిడి దారులు అంటూ దొర మాట్లాడుతుంటే దొంగలే భుజాలు తడుముకున్నట్లు ఉందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. కెసిఆర్ అండ్ కో కన్నా ఈ దేశంలో దళారి ఎవరు అన్నారు. సర్వం దోచుకున్న దోపిడిదారులు ఎవరు అన్నారు. మూడు కోట్ల మంది తెలంగాణ బిడ్డల ఆశలు ఆకాంక్షలు నమ్మి చేతుల్లో పెడితే నట్టేట ముంచిన దోపిడి దొంగలు మీరే కదా అన్నారు. నీళ్ళ అని చెప్పి ఫాం హౌజ్ కి నిధులు దెబ్బి మీ ఖజానాకు, ఉద్యోగాలు అని మీ కుటుంబానికి ఉద్యోగాలు, బంగారు తునక రాష్ట్రాన్ని ఐదు లక్షల కోట్ల అప్పు చేశారన్నారు. పార్టీ కార్యాలయాలకు, ఐటీ నోట్లకు 30వేల ఎకరాల ప్రభుత్వ స్థలాలను కట్టబెట్టిన మీ పాలన దళారి పాలన అన్నారు. కాంట్రాక్టు బిల్లుల్లో 30శాతం కమిషన్, ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తప్పించుకుని తిరుగుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు కనిపించి, పూటకోమాట చెప్తున్నారన్నారు. రైతు రాజ్యం ఉందని, దొరల రాజ్యం నడుపుతున్నారన్నారు. వెలుగు జిలుగులు వచ్చాయని, అంధకారంలోకి నెట్టిన మీ దళారి పాలనను బొందపెట్టే గడియలు దగ్గర పడ్డాయన్నారు.

## కెసిఆర్ ఎంపిగా పోరాడితే తెలంగాణ రాలేదు

### కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఇచ్చింది

### టిపిసిసి అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి



**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** తెలంగాణ కోసం కెసిఆర్ ఎంపిగా పోరాడితే రాలేదని, కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి తెలంగాణాను ఇచ్చిందని టిపిసిసి అధికార ప్రతినిధి సంకేపల్లి సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టిపిసిసి సెక్రటరీ కోట్ల శ్రీనివాస్‌తో కలిసి మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ సిఎంగా పాలమూరు పెండింగ్ ప్రాజెక్టుకు ఎందుకు పూర్తిచేయలేదని ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో డబ్బును వృద్ధా చేశారని, ఒక్క ఎకరాకి కూడా అదనంగా నీరు రాలేదన్నారు. ఎక్కడా నీళ్ల కనబడినా అవి కాళేశ్వరం నీళ్లు అని చెప్తున్నారన్నారు. ధరణి పోర్టల్ 60శాతం బాగాలేదన్నారు. ధనికులకు, పెత్తం దారులకు మాత్రమే ధరణిబాగుందన్నారు. ధరణి పోర్టల్ ఏర్పాటు వెనుక కెసిఆర్‌కు రహస్య ఏజెండా ఉందన్నారు. ధరణిపై ప్రజాదర్బాత్ పెట్టి అడిగితే ప్రజలే చెప్తారన్నారు. ప్రత్యేక రాష్ట్రం కెసిఆర్ కుటుంబమే బాగుపడిందన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు సకాలం లో జీతాలు ఇచ్చే పరిస్థితి లేదున్నారు. బస్తీ దవాఖనాల్లో డాక్టర్లు లేరు. బస్తీ దవా ఖానాల్లో డాక్టర్లు లేరు. విద్యా, వైద్యంలో కెసిఆర్ సర్కార్ విఫలం అయిం దన్నారు. కెసిఆర్ దొర పోకడలపై బిఆర్ఎస్ నాయకులు తిరుగుబాటు చేయాలని, ఇంకా ఎన్ని రోజులు కెసిఆర్‌కు ఊడిగం చేస్తారన్నారు.

# రైతు పక్షపాతి ప్రధాని మోడీ

### పంటలకు కనీస మద్దతు ధర పెంపుపై హార్షం వ్యక్తం చేసిన బండి సంజయ్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం హార్షణీయం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ అన్నారు. ప్రధాని నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని మరోసారి రుజువు అయిందన్నారు. గత ప్రభుత్వ హాయాంతో పోలిస్తే పంటలకు రెట్టింపు ధర అందించడమే బిజెపి లక్ష్యం అన్నారు. ఆ దిశగా ఈ రోజు కేంద్ర కేబినెట్ అన్ని పంటలకు కనీస మద్దతు ధరను పెంచుతూ నిర్ణయం తీసుకోవడం అభినందనీయం అన్నారు. వరి క్వింటాలుకు రూ.143 ఊపాయలుపెంచడం వల్ల తెలంగాణలోని రైతాంగానికి ఎంతగానో మేలు జరుగుతుందన్నారు.యుపిఏ హాయాంలో సాధారణ రకం వడ్ల ధర క్వింటాలుకు రూ. 1360 ఉంటే దాజాగా రూ.2183లకు చేరుకుందన్నారు. అంటే గతంలో పోలిస్తే కనీస మద్దతు ధర రూ.823లకు పెరిగిందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పత్తి పంటకు రూ.540 నుంచి రూ.640 వరకు, పల్లీలకు రూ.527, పెసర్లు రూ.803,నువ్వులకు రూ.805,కందులకు రూ.400లు, మినుములు రూ.350లుధర పెంచడం సంతోషం అన్నారు. పెసర్ల కనీసమద్దత ధరను 10.4శాతం పెంచి కనీస మద్దతు ధర రూ.8558గా నిర్ణయించడం హార్షణీయం అన్నారు. **మద్దతు ధర పెంచడాన్ని స్వాగతిస్తున్నాం: డికె అరుణ:** ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర పెంచుతూ కేంద్ర మంత్రి మండలి నిర్ణయం తీసుకోవడాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. కనీస మద్దతు ధర పెంచిన ప్రధాని మరోసారి రైతు పక్షపాతి నిరూపించుకున్నారన్నారు. రాష్ట్ర రైతాంగం తరుపున ప్రధానికి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

# డబుల్ ఇంజిన్ సర్కారుతో తెలంగాణకు మరింత న్యాయం

### నిజాం షుగర్ ఎందుకు తెరిపించలేదు

### అప్పులు ఐదున్నర కోట్లకు చేరాయి

### మోడి పారదర్శకమైన విధానాల వల్లనే దేశం ముందుకు పోతోంది: బిజెపి ఎంపి డా.లక్ష్మణ్



బుధవారం హైదరాబాద్‌లోని బిజెపి కార్యాలయంలో మాట్లాడుతున్న లక్ష్మణ్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే తెలంగాణాకు మరింత న్యాయం జరుగుతుంని బిజెపి ఎంపి డా.లక్ష్మణ్ అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్‌కు టిఆర్ఎస్ కంటే బిజెపి తెలంగాణలో పోటీ అంటే అంటున్నాయన్నారు. అంటే ఆ రెండు పార్టీలు ఒక్కటే అన్నారు. బిజెపిని నాశనం చేస్తానన్న రాహుల్‌కు బిఆర్ఎస్ మద్దతు పలుకుతుందన్నారు. అవినీతి, కుటుంబ పార్టీలు మోడిని ఏమి చేయలేరని, మరోసారి మోడి సర్కార్ వచ్చేందన్నారు. బిసిలకు ఫెడరేషన్‌లకు డబ్బులేదు, కార్పోరేషన్‌కు నిధులు లేవు ఇప్పుడు లక్ష రూపాయలతో మరోసారి మోసం చేయాలని చూస్తున్నారన్నారు. 30శాతం కమిషన్ దళిత బందు అని కెసిఆర్ ఒప్పుకున్నాడన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకుని పోతున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు చారిత్రాత్మక నిర్ణయాలు ప్రజలకు వెల్లడిస్తున్నామన్నారు. ప్రపంచంలో భారత్ 5వ పెద్ద ఆర్థిక దేశంగా ఎదిగిందన్నారు. ఎన్నో అడ్డంకులు, రష్యా ఉక్రెయిన్ యుద్ధం, కరోనా వచ్చిన మోడి నాయకత్వంలో 10వ స్థానం నుంచి 5వ స్థానంలో ఎగబాకామన్నారు. మౌలిక వసతుల మోద మోడి సర్కార్ డబ్బులు వెచ్చించి మూందు చూపుతో వ్యవహారం చేసిందన్నారు. జీఎస్‌టి మీద అపహాస్యం చేశారు, కానీ మోడి విజయం సాదించారన్నారు. పారదర్శకమైన విధానాల వల్లనే ఇదంతా సాధ్యమైందన్నారు. రాష్ట్రాలకు కూడా ఆదాయ మార్గాలు పెరిగాయన్నారు. నెలకు లక్షన్నర కోట్ల ఆదాయం వస్తుందన్నారు. కార్పోరేటర్ పన్నులు పెరిగాయని, ఎఫ్‌డిఐలు పోటీపడి వస్తున్నాయన్నారు. లేబర్ చట్టాలు సరళీకృతం చేయడం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. 2014 ముందు 75 విమానాశ్రయాలు ఉంటే ప్రస్తుతం 150 విమానశ్రయాలు ఉన్నాయన్నారు. చైనా కూడామాంద్యంతో కొట్టుమిట్టాడుతుందన్నారు. ద్రవ్యోల్బణం తగ్గివృద్ధి పెరిగిందన్నారు. యాపిల్ ఫోన్‌ల తయారీ కేంద్రంలో 19నెలల్లో లక్షల ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. మేకిన్ ఇండియా వల్ల ప్రత్యామ్యాయ దేశంగా మారిందన్నారు. మొబైల్ ఎగుమతుల్లో రెండో దేశంగా మారిందన్నారు. ఎఫ్‌డిఐల ఆకర్షణ కోసం విదేశీ మంత్రిత్వశాఖకూడా ప్రయత్నంచేస్తుందన్నారు. స్టార్టప్ పెట్టుబడులు పెరి గాయని, 90వేలస్టార్టప్‌లు వచ్చాయన్నారు.100యూనికార్న్ సంస్థలు వచ్చాయన్నారు. తెలంగాణ వస్తే ఆత్మగౌరవం, కొలువుల, నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయన్నారు. దళితులను మొదట మోసం చేశారని, ఐటి మంత్రి పచ్చి అబద్దాలు చెప్తూ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. 1.27లక్షల ఉద్యోగాలు ఇచ్చామని పచ్చి అబద్ధం చెప్తున్నారని, వీటిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వందల ఎకరాల భూమిని అప్పనంగా కట్టబెడుతున్నారన్నారు. తెలంగాణ అప్పుడు ఐదున్నర కోట్లకు పెరిగాయి, 35శాతం అప్పులు పెరిగాయన్నారు. విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించారన్నారు. తెలంగాణ వస్తే నిజాం షుగర్ తెరిపిస్తానన్నారు. ఎందుకు తెరిపించలేదన్నారు. మోడి సర్కార్ రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని తెరిపించారన్నారు. సింగరేణిలో ఉద్యోగాలు ఎందుకు తగ్గించారు. తాడిచర్లలో సింగరేణి బొగ్గుబ్లాక్ ఎందుకు ప్రైవేటు ఇచ్చారంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. వచ్చే బిజెపి ప్రభుత్వం అన్నారు.

# గుర్తింపులేని జూనియర్ కాలేజీలను రద్దు చేయాలి

### ఇంటర్ బోర్డు ముందు ఎబివిపి ధర్నా

### అడ్డుకొని అరెస్టు చేసిన పోలీసులు



**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ బోర్డు గుర్తింపు లేకుండా కొనసాగుతున్న ప్రైవేటు జూనియర్ కాలేజీలను రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్(ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు బుధవరం ఇంటర్ బోర్డు ముందు ధర్నాకు ప్రయత్నించారు. ధర్నాకు అనుమతి లేదని పేర్కొంటూ పోలీసులు ఏబీవీపీ నాయకులు, విద్యార్థులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ధర్నా కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ, నాయకులు శ్రీకాంత్, పృథ్వీ, శ్రీనాథ్, జీవన్, మహేష్, రాజు, కళ్యాణి, మనీషా, శ్యామ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన నాయకులు, విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తుందని ఝాన్సీ విమర్శించారు. పేద విద్యార్థులకు అన్యాయం చేస్తూ.. కార్పొరేట్ విద్యా సంస్థలకు కొమ్ము కాస్తుందని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు లేకుండా నడిపిస్తున్న ఇంటర్ కాలేజీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న కాలేజీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో ఫీజ్ రెగ్యులేటరీ కమిటీ వేసి దానికి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఝాన్సీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య పూరిత వైఖరి విడనాడి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

# బిసి బంధు పెట్టకపోతే వారి ఆగ్రహాన్ని చవిచూడాలి

### మంచిర్యాల సభలో సిఎం ప్రకటించకపోతే ప్రత్యేక కార్యాచరణ

### బిసి కుల సంఘాల విస్తృత స్థాయి సమావేశం హెచ్చరిక



బుధవారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్న జాజుల శ్రీనివాస్‌గౌడ్, బాలగౌని బాలరాజ్‌గౌడ్, కుందారం గణేష్‌చారి తదితరులు

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీబంధు పెట్టకపోతే బిసి వర్గాల ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. బుధవారం నగరంలోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వ వాగ్దానాలు-బీసీ కులాల ఆర్థిక సహాయం చేయూతనిస్తుందా' అంశంపై బీసీ కుల సంఘాల విస్తృత స్థాయి సమావేశం బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 90 కుల సంఘాల రాష్ట్ర అధ్యక్షులు, 22 బీసీ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. జాజుల శ్రీనివాస్‌గౌడ్‌మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం హడావిడిగా లక్ష ఆర్థిక సహాయం అంటూ జీవో విడుదల చేయడం పట్ల కుల సంఘాలు తీవ్రంగా తప్పుబట్టాయి. ఇతరవర్గాలకు రూ.10లక్షలు ఇచ్చి బీసీలకు మాత్రం బిక్షం వేసినట్లు లక్ష ప్రకటించి అందులో కూడా కొన్ని కులాలకే ప్రకటించి మిగతా 90కులాలను అందులో చేర్చకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఇదే సమయంలో బీసీ కులాలను బిచ్చగాళ్ళుగా రాష్ట్ర ప్రభుత్వం చూస్తోందని, బీసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందన్నారు. బీసీలకు జనాభా దామాషా ప్రకారం నిధులు, బీసీ కార్పొరేషన్‌కు రూ.1000కోట్లు, ప్రతి కుల ఫెడరేషన్‌కు రూ.100కోట్లు, సంచార జాతుల ఫెడరేషన్‌కు రూ.100కోట్లు కేటాయిస్తామని చెప్పి నేటికి వాటి అతీగతీ లేకపోగా అమలుకు నోచుకోలేదన్నారు. ఇప్పటికే బీసీ రుణాల కోసం రాష్ట్రవ్యాప్తంగా 9లక్షల20 వేలమంది దరఖాస్తులు చేసుకుంటే ఒక్కరికి కూడా రుణాలు ఇవ్వలేదని అన్నారు. బీసీ కులాలంతా సంఘటితంగా ఏర్పడి ఐక్యంగా ముందుకు సాగి త్వరలోనే మంచిర్యాల సభలో సిఎం కెసిఆర్ 'బీసీ బంధు' ప్రకటించకపోతే అదే సభ తర్వాత బీసీ సంఘాల ఉద్యమం తీవ్రంగా రూపొందించడానికి మరోసారి సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వంపై, బిఆర్ఎస్ పార్టీపై బీసీల రాజకీయ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యఉడు బైరి రవికృష్ణ, కులకచర్ల శ్రీనివాస్, బాలగౌని బాలరాజ్‌గౌడ్, పిట్ల నగేష్ ముదిరాజ్, కనకల శ్యామ్ కుర్మ, తాటికొండ విక్రమ్‌గౌడ్, రఘురామ్ నేత, కవుల జగన్నాథం, రంగాచారి, కర్నే రాజు, బూర మల్సూర్‌గౌడ్, తన్నీరు రాంప్రభు, సంపత్, కుమార్ మేరు, రాము మేరు, మొగ్గ అనీల్‌కుమార్ రజక, సిద్దాంతం శ్యామల, వరలక్ష్మి, గణం నరసింహా, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిల సమగ్రాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### 9న కెసిఆర్‌చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

### జిల్లా కలెక్టర్లు, సంక్షేమాధికారులతో విడియోకాన్ఫరెన్స్ నిర్వహించిన మంత్రులు గంగుల, హారీష్ రావు



**హైదరాబాద్, జూన్ 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న నిర్వహించనున్న సంక్షేమ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. కులవృత్తుల్లో ఉన్న వారికి ఆర్థిక సాయం అందించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం బ్యాంకు లింకేజీ లేకుండా రూ. లక్ష గ్రాంటును అందించే కార్యక్రమానికి సంబంధించి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావుతో కలిసి గంగుల కమలాకర్ జిల్లా కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహిం చారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు. 9వ తేదిన మంచిర్యాలలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేయనున్నారు. పథకం దుర్వినియోగానికి ఆస్కారం లేకుండా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రులు సూచించారు. ఇది నిరం తరం జరిగే కార్యక్రమం అని.. ప్రతినెలా 15వ తేదిన లబ్ధిదారులకు సంబంధిత ఎమ్మెల్యేలచే చెక్కులు పంపిణీ చేస్తామని మంత్రి గంగుల తెలిపారు. దరఖా స్తులను పూర్తి పారదర్శకంగా ఆన్‌లైన్‌లోమాత్రమే స్వీకరిస్తామని మంత్రి స్పష్టం చేశారు. పథకం గ్రౌడింగ్‌లో ఆయా కులవృత్తులకు దోహదపడే పనిముట్లు, పరికరాలు కొనుగోలు చేసుకోవడానికి లబ్ధిదారులకు సహకరించడంతోపాటు వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. రెండేళ్ల వరకు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా లబ్ధి దారులు ఆర్థికంగా ఉన్నతస్థితిని సాధించడంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ మహి స్తుందన్నారు.



## యూత్ డిక్లరేషన్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తాం

### యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** యూత్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుని వెళ్లనున్నట్లు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి తెలిపారు. బుధవారం నగరంలో ఒక హోటల్‌లో యువజన కాంగ్రెస్ జాతీయ కార్యవర్గ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. జాతీయ జెండాను ఎగురవేసి సమావేశాలను ప్రారంభించారు.ఈ సమావేశానికి తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి అధ్యక్షతవహించారు. ఈ సమావేశాలు మూడు రోజులు పాటు జరగనున్నాయి. ఈ సందర్భంగా శివసేనారెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు జరిగే ఈ సమావేశాల్లో ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలలో యువత పాత్ర అనే అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. యువజన కమిషన్ ఏర్పాటు చేసిన నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు రూ.10లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించేలా వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుం దన్నారు. అదేవిధంగా గజ్వేల్ నుంచి బస్సు ను యాత్రను ప్రారంభిస్తామన్నారు. ఈ సమావేశంలో జాతీయ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బివి శ్రీనివాస్, ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి,ఏఐసిసి కార్యదర్శి వంశీచందర్‌రెడ్డి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెం ట్ మహేష్‌కుమార్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఇంచార్జ్ కృష్ణలు పాల్గొన్నారు.

## వాళ్లవి నినాదాలు - మావి ఆచరణలు

### బిజెపిపై కవిత ఘాటు విమర్శలు



**నిజామాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** బిజెపి నేతలు కేవలం మాటలకే పరిమిత మని, డబ్బాలో రాళ్లు వేసి ఊపినట్లు ఒర్రుడే గాని కిసాన్, జవాన్‌కు చేసిందేమీ లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. నిజామాబాద్‌లో బుధవారం జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కుటుం బం చాలా పెదద్దని, కేసీఆర్ మనస్సు ఇంకా పెద్దదని అన్నారు. పార్టీ నిర్వహి స్తున్న ఆత్మీ సమ్మేళనాలు ఇతర పార్టీల బహిరంగ సభల కంటే పెద్దగా జరుగుతు న్నాయని ఆమె అన్నారు. గులాబీ కండువా కప్పుకున్నామంటే ప్రజలకు గులా ముల్లా పనిచేయాలని, సిఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలను సామా న్యులకు అందేలా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. కొన్నిరాజకీయ పార్టీల్లో నినాదాలే కాని ప్రజలకు చేసిందేమీ లేదని ఆమె అన్నారు. నిజమైన దేశ భక్తులు ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆరేనని ఆమె చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రంలోని 65 లక్షల మంది రైతులకు 65 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆమె వివరించారు. రైతులు బాగుంటేనే మనం బాగుంటామనే లక్ష్యంతో కేసీఆర్ పనిచేస్తున్నారని, కాబట్టి ఆయన మనకు ఇచ్చిన బాద్యతను సమర్థవంతంగా నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. కేవలం నినాదాలకే పరిమితమైన పార్టీలను వదిలిపెట్టి అందరూ బిఆర్ఎస్‌లోకి వస్తున్నారని, బిఆర్ఎస్ అంటే ఒక మహా సముద్రమని ఆమె అన్నారు. స్థానిక ఎమ్మెల్యే గణేష్ గుప్తా ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ఆమె కితాబు ఇచ్చారు. ఆయన చేస్తున్న పనులు చూసి ఇతర పార్టీల నేతలు బిఆర్ఎస్‌లో చేరడానికి ముందుకు వస్తున్నారని అన్నారు. ఇతర పార్టీల వారు సామాజిక మాధ్యమాల్లో విష ప్రచారం చేస్తున్నారని, వారు ఒక అబద్ధం చెబితే మనం వంద నిజాలు చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గణేష్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి కార్మికులు ఏకమై కెసిఆర్‌ను గద్దెదించాలి

### మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఆర్‌టిసి కార్మికులు ఏకమైన బిఆర్ఎస్ పార్టీని గద్దె దించాలని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ పోరాటంలో ఆర్‌టిసి కార్మికుల పోరాటం మరువలేనిదన్నారు. తెలంగాణ ఏర్పాటు అయితే ఆర్‌టిసిసి ప్రభుత్వంలో విలీనం చేసుకుని ప్రభుత్వ ఉద్యోగులకు సమానంగా జీతాలు ఇస్తామన్నారు. ఆంధ్రాలో ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేసుకున్నారు. కానీ ఇక్కడ విలీనం ఎందుకు చేయలేదన్నారు. కార్మికులు సమ్మె చేసినప్పుడు కెసిఆర్ స్వయంగా ప్రగతి భవన్‌కు పిలిచి మాట్లాడి అనేక హామీలు ఇచ్చారు. ప్రతి యేటా వెయ్యి కోట్లు ఇచ్చి ఆదుకుంటుమన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఒక్క హామి నెరవేరలేదన్నారు. ఉద్యోగులు రిటైర్డ్ అయిన కూడా ఎలాంటి సదుపాయాలు కల్పించడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే టిఆర్ఎస్ కార్మికులను ఆదుకుంటామన్నారు.

## నిమ్స్ నూతన డైరెక్టర్‌గా డాక్టర్ బీరప్ప



**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త :** నగరంలోని నిమ్స్ ఆస్పత్రి నూతన డైరెక్టర్‌గా డాక్టర్ ఎన్.బీరప్ప నియమితులయ్యారు. ఈ మేరకు డాక్టర్ బీరప్పను డైరెక్టర్‌గా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఆయన నిమ్స్ అదనపు డైరెక్టర్‌గా కొనసాగుతున్నారు. అలాగే హాస్పిటల్‌లో ఆయన సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

## చెరువులో ప్రత్యక్షమైన రసాయన బస్తాలు

### ఆందోళనలో రెండు గ్రామాల ప్రజలు

**చిన్నశంకరంపేట,జూన్ 7, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం రుద్రారం,చందంపేట రెండు గ్రామాలను కలుపుకొని ఉన్న పెద్ద చెరువులో రసాయన బస్తాలు కనిపించడంతో రెండు గ్రామాల ప్రజలు ఉలిక్కి పడ్డారు. బుధవారం సాయంత్రం రైతులు పొలం వద్దకు వెళ్లి వస్తుండగా చెరువులో గుర్తు



రుద్రారం-చందంపేట శివారులోని పెద్ద చెరువులో వేసిన రసాయన బస్తాలు

తెలియని బస్తాలు వారికి కనిపించాయి. దగ్గరికి వెళ్లి చూడగా దుర్వాసన రావడంతో రెండు గ్రామాల సర్పంచులు లక్ష్మణ్, శ్రీలతలకు సమాచారం అందించారు. వారు బస్తాల వద్దకు వెళ్లి పరిశీలించగా బస్తాలో ఇనుప వస్తువులు, రసాయనంతో కూడిన పౌడర్ అందులో ఉన్నాయి. గ్రామాల చుట్టూ ఉన్న పరిశ్రమ వారే ఉద్దేశపూర్వకంగా చెరువులో పడవేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. చెరువులో నీరు నిండుగా ఉంటే రసాయనం నీటిలో కలిసిపోయి పెను ప్రమాదం సంభవించేదని వారు తెలిపారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని వారు తెలిపారు. గ్రామాలు ఉన్న చెరువుల వద్ద రసాయన బస్తాలను వేస్తే ఊరుకునేది లేదని, అవసరమైతే గ్రామాల చుట్టూ ఉన్న పరిశ్రమల వద్ద ఆందోళన చెపడుతామని ఇరు గ్రామాల సర్పంచులు హెచ్చరించారు.

## ఇక నుంచి ప్రతి శనివారం రీ థింక్ డే

### పురపాలక శాఖ కమిషనర్ అండ్ డైరక్టర్ సత్యనారాయణ

**హైదరాబాద్, జూన్ 7 ప్రభాతవార్త:** పాత వస్తువులను పునరుపయోగించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మున్సిపాలిటీల పరిధిలో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు పురపాలకశాఖ కమిషనర్ అండ్ డైరక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు.అందులో భాగంగానే ప్రతి శనివారం రీ థింక్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ రోజున ప్రజలకు ఆర్‌ఆర్‌ఆర్ అంటే రెడ్యూస్, రీయూస్, రీ సైకిల్‌పై అవగాహన కల్పిస్తామన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీలలో రీ థింక్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆయా పట్టణాల్లోని ప్రజలు తాము వినియోగించని వస్తువులను ఆయా సెంటర్లకు డోనేట్ చేయాలని కోరారు.


# నష్టపోయిన అరటి, ఆయిల్ పామ్ రైతులను ఆదుకోవాలి



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : ఈనెల 4న వచ్చిన ఈదురు గాలుల వలన నష్టపోయిన అరటి, ఆయిల్ పామ్ రైతులకు నష్ట పరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్. లింగరాజు డిమాండ్ చేశారు. బుధవారం సాయంత్రం ఎం. నాగులపల్లి, నారాయణపురం గ్రామాలలో పర్యటించి ఈదురు గాలుల వలన నష్టం జరిగిన పంటలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ,సిపిఎం నాయకులు పరిశీలించారు. నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏ సందర్భంగా కె.శ్రీనివాస్, ఆర్.లింగరాజు మాట్లాడుతూ ఈ-క్రాప్ తో నిమిత్తం లేకుండా పంట నష్టాలను నమోదు చేసి నష్ట పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, బాధిత రైతులు వీరవల్లి శ్రీనివాసరావు, గురజాల వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# డెల్టా అగ్నిశిఖ



నరసాపురం ప్రభాతవార్త : డెల్టాలో మంగళవారం కాచిన ఎండ అందరిని అదరగొట్టింది రోహిణి కార్తీ కారణంగా వేస్తున్న వడగాల్పుల సమస్య తెలిసిందే.క గత వారం రోజుల్లోనూ లేని విధంగా ఈరోజు ఒక్కసారిగా చుట్టూ అగ్ని కీలలు వ్యాపించినట్లుగా ఎండ అదరగొట్టింది .నగరాల్లో వీధులన్నీ కూడా లాక్ డౌన్ విధించినట్లుగా ఖాళీగా కనబడ్డాయి 11 గంటలకే మార్కెట్ వెలవెలబోయింది ఎండను భరించలేక అనేకమంది ఆపసోపాలు పడ్డారు ప్రయాణికుల అవస్థలు వర్ణనాతీతం నరసాపురం పాలకొల్లు భీమవరం తణుకు తాడేపల్లిగూడెం ఏలూరు ప్రాంతాల్లో కాసిన ఎండతో వృద్ధులు పిల్లలు మహిళలు అల్లాడిపోయారు.

## ఆర్బికే ద్వారా ధాన్యం కొనుగోలు 12వ తేదీతో ముగింపు : వ్యవసాయ జెడి

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో పౌర సరఫరాల శాఖ ద్వారా ఆర్బీకేల ద్వారా రబీ ధాన్యం కొనుగోలును ఈ నెల 12వ తేదీతో ముగించడం జరుగుతుందని జిల్లా వ్యవసాయాధికారి వై.రామకృష్ణ బుధవారం తెలిపారు. ప్రస్తుత రబీలో జిల్లాలో ఇంత వరకు 2 లక్షల 15 వేల 438 టన్నుల ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేశామన్నారు. ఈ నెల 12వ తేదీ తరువాత ధాన్యం కొనుగోలుకు ఎటువంటి పొడిగింపు ఉండదని, కావున రైతులు వెంటనే తమ దగ్గరలోని ఆర్బికేలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వెళ్లి తమ ధాన్యం కొనుగోలు పూర్తి చేసుకోవాలని రామకృష్ణ తెలియజేసారు.

# ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేందుకు కార్యాచరణ ముఖ్యం

## జిల్లా కలెక్టర్ ప్రశాంతి



అనుకోని సంఘటనలు జరిగినప్పుడు ఆలోచనతో పనిచేయాలని అధికారులకు దిశనిర్దేశంములు చేశారు. ముందుగా ప్రజలను అప్రమత్తం, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, రిలీఫ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి ఉంచుకోవాలని ఆమె అన్నారు. గోదావరి పరివాహక ప్రాంతాలు పరిధిలోని పెనుగొండ, ఆచంట, యలమంచిలి, నరసాపురం, మండలాల్లోనీ లంక గ్రామాలు, లోతట్టు ప్రాంతంలు గోదావరి వరద ముంపుకు గురవుతుంటాయని, అటువంటి ప్రాంతాలను గుర్తించి ఇరిగేషన్ శాఖ తగు చర్యలు తీసుకోవాలని, ముందుగా ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. సంబంధిత మండలాల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లతో మీటింగులు ఏర్పాటు చేసుకుని తీసుకోవలసిన జాగ్రత్తలపై పలు సూచనలు తెలపాలన్నారు. వారి ద్వారా గ్రామాల్లో అనారోగ్యంగా ఉన్న వారిని, గర్భిణీ స్త్రీలను, వృద్ధులను, వికలాంగులను, చిన్నపిల్లలను గుర్తించి ముందుగా లిస్ట్ తయారు చేసుకొని సిద్ధంగా ఉంచాలన్నారు. స్వచ్ఛంద సంస్థలుతో మాట్లాడి వారి సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. వీలైనంత వరకు ఉపయోగించిన ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తిరిగి సేకరించి నిర్మూలించాలన్నారు. సమావేశం అనంతరం పకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ఉపయోగించే సామగ్రి ఇసుక బస్తాలు, వలలు తదితర వస్తువులు భద్రపరిచే స్టోర్స్ ను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్య తేజ, ఇరిగేషన్ సూపర్నెంట్ ఇంజనీర్ ధవలేశ్వరం జి. శ్రీనివాస్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి నాగార్జున, ఆర్డబ్ల్యూఎస్ అధికారి ఏ.రామస్వామి, జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారి డి. మహేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, ఉద్యానవన శాఖ అధికారి ఎ.దుర్గేష్, జిల్లా విద్యుత్, ట్రాన్స్పోర్ట్, రోడ్లు భవనాలు, పశుసంవర్ధక శాఖ అధికారులు, తాసిల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురం...ప్రభాతవార్త : పకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రశాంతి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు, తుఫానులు, వరదలు, వంటి పకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత శాఖల అధికారులతో బుధవారం నాడు నరసాపురం మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో సమీక్ష సమావేశంను శాఖల వారీగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రశాంతి మాట్లాడుతూ ముందుగా కార్యాచరణ రూపొందించుకుని సిద్ధంగా ఉంటే ఎటువంటి పకృతి విపత్తులనైనను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చునని ఆమె అన్నారు. రాబోయే ప్రమాదములను ముందుగా అంచనా వేసుకొని ఏటువంటి ప్రాణ, ఆస్తి నష్టములు జరగకుండా చూడాలన్నారు.



# నూతన ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల వేగవంతం చేయండి : కలెక్టర్

ప్రభాతవార్త-ఏలూరు : ఏలూరు ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని వైద్య కళాశాలగా మార్పుచేసేందుకు చేపట్టిన నిర్మాణ పనుల త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఇంజనీరు అధికారులను ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూ. 5 కోట్ల తో ఏలూరు జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాలగా మార్పు చేసేందుకు చేపడుతున్న నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఈ పరిశీలనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో, ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలోను రాబోయే అకాడమిక్ సంవత్సరం (2023-24) ఆగస్టు 1వ తేదీ నుండి యంబిబిఎస్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభిస్తున్న దృష్ట్యా యుద్ధప్రాతిపధికన మెడికల్ కాలేజీ, హాస్టల్స్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అదే విధంగా మెడికల్ కాలేజి నిర్మాణ పనులు, ప్రగతి పై కలెక్టర్ఇంజనీర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ విద్యార్థుల హాస్టల్స్ లో ఏర్పాటు చేయవలసిన మౌలిక సదుపాయాలు, ట్రాన్స్ పోర్ట్ కు గురించి కలెక్టర్ అధికారులతో చర్చించి,తగు సూచనలు చేశారు. ఈ పర్యటనలోఇంకా డియంహెచ్ఓ కార్యాలయంలో నిర్మిస్తున్న యంబిబిఎస్ మొదటి సంవత్సరం క్లాస్ రూమ్స్ నిర్మాణ పనులు, ఏటిగట్టులో హాస్టల్ నిర్మాణానికి సంబంధించిన భూమిని



పరిశీలించారు. అలాగే జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఉన్న నర్సింగ్ విద్యార్థులు, హాస్టల్స్ కు సంబంధించి సిఎస్ఐ స్కూలును కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎంఎస్ఐసిడిసి ఇఇ రాజాబాబు, ఏలూరు ఆర్డిఓ కె. పెంచల కిషోర్, తహశీల్దారు సోమశేఖర్, మున్సిపల్ కార్పోరేషన్ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ, డిఐఓ డా. నాగేశ్వరరావు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. ఎవి మోహన్, యంహెచ్ఓ మాలతి, సోషల్ వెల్ఫేర్ జెడి జెవి ప్రకాష్, డిప్యూటీ మున్సిపల్ కమీషనరు రాధ, హౌసింగ్ పిడి ఇంఛార్జి నరసింహరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికం వైపు మొగ్గు చూపుతున్న ప్రజలు : మేయర్ నూర్జహాన్

ప్రభాతవార్త-ఏలూరు : ఇటీవల ప్రజలు ఆధ్యాత్మికం వైపు మక్కువ చూపుతున్నారని, భగవంతుని ఆశీస్సులు ఏలూరు ప్రజలందరిపై ఉండి సుఖ సంతోషాలతో ఉండాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు అన్నారు. స్థానిక 7వ డివిజన్ బెనర్జీపేటలోని శ్రీ సీతారామ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో వివిధ దేవత మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవం రెండు రోజులు పాటు ఘనంగా జరిగాయి. బుధవారం ఉదయం జరిగిన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు దంపతులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో ముందుగా పునఃపూజ హోమం, గంగా పూజ, పీఠ, యంత్ర పూజ, నేత్రోయెళ్ళణ, కుంభం పోయుట, పూర్ణహుతి మంగళహారతి కార్యక్రమాలు అనంతరం దేవత మూర్తులు విగ్రహాలను ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ దంపతులు దేవత మూర్తులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఒకే ప్రాంగణంలో అన్ని దేవతా మూర్తులను ప్రతిష్టించడం ఎంతో సంతోషకరమని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో పయనించాలని ఆమె అన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పిల్లంగోల్ల శ్రీదేవి, నాయకులు కోమర్తి గోపి, పాలడుగు మురళి శ్యామ్, రాజా మురళి, బెనర్జీపేట భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలు నిలిపివేయాలి

భీమవరం, జూన్ 7 ప్రభాతవార్త : చించినాడలోని పెరుగులంక భూముల్లో అక్రమ మట్టి త్రవ్వకాలు నిలిపివేయాలని శాంతియుతంగా ఉద్యమిస్తున్న దళితులపై వారి అండగా నిలిచిన పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు,సీపీఎం నాయకులపై లాఠీచార్జి చేసి అక్రమ అరెస్టులకు పూనుకుని పోలీసు స్టేషన్లలో నిర్బంధించడం అక్రమం, అమానుషమని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు తీవ్రంగా ఖండించారు.బుధవారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో భీమారావు మాట్లాడుతూ పోలీసులు మహిళలను సైతం ఈడ్చుకుంటూవెళ్ళడం అత్యంత దారుణమన్నారు.ప్రజా ఉద్యమాలను లాఠీచార్జిలు ,అరెస్టులు,అక్రమ నిర్బంధాలతో అణచివేయాలనుకోవడం దురదృష్ట కరమన్నారు.బి.ఫారం పట్టాలు పొంది సుమారు 70 సంవత్సరాలుగా దళితులు సాగుచేసుకుంటున్న భూముల్లో అక్రమ మట్టి త్రవ్వకాలు జరిపి దళితుల భూములు సాగుకు పనికిరాకుండా చేయడం దురదృష్ట కరమన్నారు.దళితులు పట్ల రాష్ట్ర ప్రభుత్వం




వైఖరికి ఈచర్య అద్దం పడుతుందన్నారు. దళిత సంక్షేమం పట్ల వైసీపీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి వున్న దళిత భూముల్లో అక్రమ త్రవ్వకాలు నిలిపివేయాలని, ఇప్పటివరకూ తరలించిన మట్టికి నష్టపరిహారం చెల్లించాలని భీమారావు డిమాండ్ చేశారు. పెరుగులంక భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలకు వ్యతిరేకంగా దళితుల సాగిస్తున్న న్యాయ పోరాటానికి సీపీఐ సంపూర్ణ మద్దతును సంఘీభావాన్ని తెలుపుతుందన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్ పాల్గొనరు.

# ఎన్ సిడి సర్వేలో వెనుకబడిన మండల మెడికల్ అధికారులపై చర్యలు తప్పవు

ప్రభాతవార్త-ఏలూరు : క్యాన్సర్, రక్తహీనత, హైరిస్క్, డయాబెటీస్ కు సంబంధించిన ఎన్ సిడి సర్వేలో వెనుకబడియున్న మండలాల మెడికల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డియంహెచ్ఓ డా. డి.ఆశను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో జిల్లా వైద్య శాఖ, విద్యాశాఖ, పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల జిల్లా అధికారులతో మండలంలోని పిహెచ్ సిల మెడికల్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంబంధిత శాఖలకు సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో వైద్య ఆరోగ్యశాఖకు సంబంధించిన క్యాన్సర్, రక్తహీనత, ఐరిస్క్, డయాబెటీస్ తదితర వ్యాధుల ఎన్ సిడి సర్వేలో వెనుకబడిన మండల మెడికల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డియంహెచ్ఓను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశించారు. అలాగే ఇటీవల జిల్లాలోని వైద్యశాఖ ద్వారా వివిధ పోస్టుల భర్తీలకు సంబంధించిన పూర్తి చేసిన ప్రక్రియపై సమీక్ష చేశారు. ఎఎన్ఎం యాప్ లో ఆరోగ్యశ్రీకి సంబంధించి పెండింగ్ ల గురించి, ప్యామిలీ ప్లానింగ్, డెత్ కేసులు, వలసలు, ట్రైబల్ ఏరియాల్లో పిహెచ్ సి ల్లో నెట్ కనెక్షన్స్ సమస్యపైన, వైద్య శాఖలో విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది ముఖచిత్ర హాజరు గురించి, వైఎస్ ఆర్ హెల్త్ క్లీనిక్ భవన నిర్మాణాల పురోగతి, కంటివెలుగు, జగనన్న విద్యాకానుక కిట్స్, పదో తరగతి ఉత్తీర్ణత అయిన విద్యార్థులు ఇంటర్మీడియేట్ లో జాయిన్ అవ్వడానికి అవసరమైన సీట్లు నివేదిక, నూరుశాతం పిల్లలను బడిలో చేర్పించడానికి అవసరమైన చర్యలు, మధ్యలో బడి మానేసిన పిల్లలను బడిలో చేర్పించడానికి యాక్షన్ ప్లాన్, అంగన్ వాడీ కేంద్రాల పనితీరు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించి తగు ఆదేశాలను, సూచనలను జారీచేశారు. ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ రవికుమార్, డిఆర్డిఏ పిడి విజయరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా. ఎవిఆర్ మోహన్, డా. ప్రియాంక, డా. జోషి, పంచాయితీరాజ్ ఎస్ఇ చంద్ర భాస్కరరెడ్డి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ సత్యనారాయణ, డిఇఓ ఎన్వి.రవిసాగర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# బిపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి..

భీమవరం జూన్ 7 ప్రభాతవార్త : క్రీడలు కాలక్షేపానికి కాకుండా దేశ ప్రగతికి పాటు పడేలా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని , ఆటల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం కేజిఅర్ఎల్ కళాశాల క్రీడా మైదానంలో భీమవరం ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ 10 రోజులపాటు ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని, విజేతలకు రూ లక్ష, రన్నర్స్ రూ 50 వేలు అందిస్తామని తెలిపారు. ఎఎంసి చైర్మన్ కోటిపల్లి బాబు, ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, తోట బోగయ్య, కోడె యుగంధర్, కమిటీ సభ్యులు చుక్క కిషోర్, చందు, నర్సి, బైరెడ్డి రామకృష్ణ, జాన్, ప్రిన్స్ సురేష్, శివరాం, ఆకుల ప్రసాద్, రాజేష్, అల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# విగ్రహ ప్రతిష్ఠలో ఎమ్మెల్యే వాసుబాబు

ఉంగుటూరు (నిడమర్రు), జూన్ 7, ప్రభాతవార్త : మండల కేంద్రమైన ఉంగుటూరు గ్రామంలో శ్రీ సీతారామ లక్ష్మీ ఆంజనేయస్వామి, వినాయక స్వామివార్ల విగ్రహ ప్రతిస్థా మహోత్సవంలో ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) బుధవారం పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆలయకమిటి సభ్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ కమిటి సభ్యులు, వైసీపీ నాయకులు ఆయన వెంట ఉన్నారు.



# ఎంపీడీవో విజయకుమారికి స్వాగతం పలికిన పంచాయతీ కార్యదర్శులు



నిడమర్రు, జూన్ 7, ప్రభాతవార్త : నిడమర్రు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా జి.విజయకుమారి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బుధవారం ఆమెకు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈమె పెద్ద తిరుపతి నియోజకవర్గం వరదపాలెం మండలంలో ఈవోఆర్డీగా పనిచేస్తూ పదోన్నతిపై నిడమర్రు ఎంపీడీవోగా వచ్చారు. ఇప్పటి వరకు నిడమర్రు ఎంపీడీవోగా పనిచేసిన పీవీవీ.ప్రకాష్ బదిలీపై వెళ్ళారు.

# బాధ్యతలు తీసుకున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు

నిడమర్రు, జూన్ 7, ప్రభాతవార్త : నిడమర్రు మండలం నిడమర్రు, బువ్వనపల్లి సెక్టార్ సూపర్‌వైజర్లుగా ఎం.రూప, కె.భాగ్యలక్ష్మిలు బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఈ రెండు సెక్టార్లకు సూపర్‌వైజర్‌గా పనిచేసిన జిజిబి.విజయలక్ష్మి తాడేపల్లిగూడెం బదిలీపై వెళ్ళారు. కాగా, నిడమర్రు అంగన్‌వాడీ కేంద్రం రికార్డులను బుధవారం సూపర్‌వైజర్ ఎం.రూప తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె అంగన్‌వాడీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.



# సంప్రోక్షణలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుబాబు



నిడమర్రు, జూన్ 7, ప్రభాతవార్త : మండలంలోని చానమిల్లి గ్రామంలో వేంచేసియున్న కేశవస్వామి, పార్వతీ సమేత మల్లేశ్వరస్వామివార్ల సంప్రోక్షణఉత్సవంలో బుధవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపించారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

# పిల్లలకు వృద్ధులకు ఓఆర్ఎస్ పంపిణీ

పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త: మండలంలోని నెగ్గిపూడి ఆరోగ్య ఉపకేంద్రం నందు ఐడిఎఫ్ సి లో భాగంగా 0.5 సంవత్సరాల లోపు పిల్లలకు మరియు వృద్ధులకు ఓ ఆర్ఎస్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ డి రామకృష్ణ, ఏఎన్ఎం పి మాధవి, ఎం ఎల్ హెచ్ పి సంధ్యతోపాటు ఆశాలు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన జనసేన ధర్మరాజు

నిడమర్రు, జూన్ 7, ప్రభాతవార్త : నిడమర్రు మండలంలోని అడవికొలను, బువ్వనపల్లి గ్రామాలకు చెందిన పలువురిని బుధవారం జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. అడవికొలనుకు చెందిన నిమ్మల శ్రీనివాస్ తల్లి, బువ్వనపల్లికి చెందిన పైడిముక్కల గిరి, బాలసత్యనారాయణ ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించి, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట జనసైనికులు నిమ్మల దొరబాబు, కోటిపల్లి రాధాకృష్ణ, కె.సురేష్, తోట శ్రీను, అరుణకుమార్, షేక్ బాబ్జీ, రాజేష్, సగరంపూడి వెంకటరత్నం



తదితరులు ఉన్నారు.

# నిడమర్రు గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు



నిడమర్రు, జూన్ 7, ప్రభాతవార్త : నిడమర్రు శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం డిజిటల్ గ్రంథాలయాలు అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు. సుమారు 40 మంది విద్యార్థులు హాజరయ్యారు. గ్రంథాలయాధికారి జి.బాలరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొదలైన వరి విత్తన అమ్మకాలు

పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త: మండలంలో మారుటేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో వరి విత్తనాల విక్రయాలు లాంచనంగా ప్రారంభం అయినట్లు సహా పరిశోధన సంచాలకులు డా. ఎం. భారతలక్ష్మి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ అమ్మకాలు విత్తనాల నిలువను బట్టి ఈ నెల 9వ తేదీ వరకు జరుగుతాయని అన్నారు. మొదటి రోజు కనుక రైతులు తాకిడి ఎక్కువగా ఉన్నదని, క్రమీపీ రైతుల



సంఖ్య తగ్గే అవకాశము ఉన్నదని ఆమె తేలియజేసారు. ఎం.టి.యు రైస్ 1318, ఎం.టి.యు 1262 (మారుటేరు మషూరి), ఎం.టి.యు 3626 (ప్రభాత్), పిఎల్ఎ 1100 (బాడవ మషరి), ఎం.టి.యు 1121 (శ్రీధృతి) రకాలు రైతులు ఎక్కువగా కొనుగోలు చేసారని తెలియజేశారు. తెలంగాణ ప్రాంత రైతుల నుండి పొడవు గింజ రకాలైన ఎం.టి.యు రైస్ 1273, ఎం.టి.యు రైస్ 1293 రకాలు కొనుగోలు చేస్తున్నారని ఆమె తెలియజేశారు. ఇవికాక విడుదలకు సిద్ధంగా ఉన్న ఎం.టి.యు 1271 మరియు ఎం.టి.యు 1282 రకాలు కూడా ఎక్కువగానే కొనుగోలు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం డిమాండ్ ఉన్న దృష్ట్యా రైతులు సార్వాలో ఎం.టి.యు రైస్-1318 సాగుకు మొగ్గు చూపిస్తున్నట్టుగా తెలుస్తుందని ఆమె తెలియజేసారు.

# బిజెపి సీనియర్ నేతలకు చిరు సత్కారం

నిడదవోలు జూన్ 7 (ప్రభాతవార్త) : బిజెపి నిడదవోలు నియోజకవర్గ పరిధిలోని సీనియర్ నాయకులకు ఘనంగా చిరు సత్కారం నిర్వహించారు . స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపం నందు నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బిజెపి కన్వీనర్ బండి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. ఈ సభలో జిల్లా అధ్యక్షులు బొమ్మల దత్తు మాట్లాడుతూ సీనియర్ నాయకులు బిజెపి పార్టీ అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. సీనియర్ నాయకులు సుంకర నరసింహం గంజి పిచ్చమ్మ రమణ అచ్చయ్య జానకి రామయ్య బి వెంకటేశ్వర్లు శివ పెరిగిన రత్తయ్య తదితరులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి కృష్ణ భగవాన్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ ఓబీసీ జిల్లా అధ్యక్షులు సాయి మండల అధ్యక్షుడు రామారావు దుర్గారావు శివరాం గంగాధర్



తదితరులు పాల్గొని ప్రసంగించారు ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నాడు -నేడు పనులను పరిశీలించిన కలెక్టర్

భీమవరం జూన్ 7 ప్రభాతవార్త :పలు మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో నాడు - నేడు పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి బుధవారం భీమవరం పట్టణం పరిధిలో ఉన్న రాజరాజేశ్వరి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, టి.ఎస్.ఎస్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను జిల్లా కలెక్టర్ శ్రీమతి పి ప్రశాంతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. తొమ్మిది కంపోనెంట్స్ తో కూడిన పనులు త్వరితగతిన సకాలంలో పూర్తి చేయాలన్నారు. పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమణాలు పాటించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాఠశాల కమిటీలు, ప్రధానోపాధ్యాయులు పనులు నాణ్యతను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చెప్పటిన నాడు-నేడు పనులు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మారుతున్నాయని, ప్రాథమిక దశలో ఉన్న విద్యార్థులు విద్యను అభ్యసించే దేవాలయంను నాణ్యత ప్రమాణాలతో అందంగా తీర్చిదిద్దాలని ఆమె సూచించారు. భీమవరం పట్టణం పరిధిలో 23, 36 వ వార్డు సచివాలయాలను, కొమరాడ గ్రామంలో ఉన్న గ్రామ సచివాలయంను జిల్లా కలెక్టర్ శ్రీమతి ప్రశాంతి ఆకస్మిక తనిఖీ చేశారు. సచివాలయం బయట డిస్ ప్లే చేసిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల జాబితాలని పరిశీలించి, అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టరు శ్రీమతి పి.ప్రశాంతి పలు సూచనలు జారీ చేశారు. రికార్డులను పరిశీలించారు. శాఖల వారీగా సచివాలయం ఉద్యోగులను వర్క్ ప్లాన్ అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా ఆమె సిబ్బందితో మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఆశాజనికమైన ఫలితాలు లేవని, సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడానికి అధికారులు సిబ్బంది ఎక్కువ దృష్టి సారించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సేవలను నిరుపేదల ఇంటివద్దకు తీసుకువెళ్లేందుకు గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చే దిశగా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాబితాలను పథకాలు వారీగా నోటీసు బోర్డులో ఉంచాలని, అదేవిధంగా అనర్హుల జాబితాలను కూడా నోటీసు బోర్డులో ఉంచాలన్నారు. ప్రతీ రోజు సచివాలయం పరిధిలో స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలపై వినతి పత్రాలను స్వీకరించాలని, వాటిని అదేరోజు సంబంధిత శాఖల అధికారులను పరిష్కారం నిమిత్తం



పంపించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని అందించాలన్నారు. సచివాలయం ఉద్యోగులు, వార్డు వాలంటీర్లు సమన్వయంతో పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని ఆమె అన్నారు. ఎక్కడ ఏ సమస్య వచ్చినా పరిష్కరించే స్థాయిలో ఉండాలని, ఏ చిన్న పిర్యాదు లేకుండా చక్కగా విధులు నిర్వర్తించాలని ఆమె అన్నారు. జిల్లా కలెక్టరు వెంట జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణ, డిఎం అండ్ హెచ్ ఓ డి.మహేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, మేనేజింగ్ ఇంజనీర్ పి.త్రినాధ రావు, డిఈ నారాయణరావు, పబ్లిక్ హెల్త్ డిఈ విజయ్, ఏఈలు రవితేజ, శ్రీనివాస్ లు, విద్యా కమిటీ చైర్మన్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పంటల దిగుబడి లో నాణ్యమైన విత్తనాల పాత్ర చాలా ప్రాముఖ్యమైనది.

పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త: పంటల దిగుబడి లో నాణ్యమైన విత్తనాల పాత్ర చాలా ప్రాముఖ్యమైనదని మండలంలోని మారుటేరు ప్రాతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం సహా పరిశోధనా సంచాలకులు భరత లక్ష్మి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన విత్తనాలను ఎంపిక చేసుకొని, సిఫారసుచేసిన మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అన్ని పంటలలో అధిక దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. మన రాష్ట్రంలో పండించే ప్రధాన పంటలకు సంబంధించిన మేలైన రకాలను రైతులకు పరిచయం చేయడం తోపాటు కొద్దిమోతాదులో వారికి అందించాలనే ఉద్దేశ్యంతో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం వారు గుంటూరు, లాం ఫారం నందు ఈ నెల, అనగా జూన్ 12 వ తేదీన "మన రాష్ట్రంలో మన రైతు కోసం" మన నాణ్యమైన విత్తనం కొరకు మన వ్యవసాయ విశ్వ విద్యాలయం" అనే నినాదంతో విత్తన మహోత్సవం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పంటలకు చెందిన మేలైన విత్తనాలు రైతులకు అమ్మకం కొరకు అందుబాటులో ఉంచుతారని తెలిపారు. వివిధ పంటలలో అందుబాటులో ఉండే రకాలు చూస్తే, వరి లో 19 రకాలు, కందిలో 4, నువ్వులు 1, రాగులు 5 రకాలు, కొర్ర 3 రకాలు మరియు జొన్న 1 రకం రైతుల కొరకు అందుబాటులో ఉందన్నారు. కావున ఆసక్తిగలిగిన రైతు సోదరులు ఈ విత్తన మహోత్సవంలో పాలుపంచుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయడంతో పాటూ, వారికి కావలసిన విత్తనాలను కొనుగోలు చేసుకొని మంచి దిగుబడి సాధించాలని తెలియజేశారు. విత్తన వివరాలకు వివిధ పంటల ప్రధాన శాస్త్రవేత్తలను సంప్రదించి సలహాలు పొందగలరని కోరారు. వారి వివరాలు. డా.శ్రీనివాస్, ప్రధాన శాస్త్రవేత్త 93968 48380 (వరి), డా. ఎస్. రాజమణి, ప్రధాన శాస్త్రవేత్త 99499 07117 , (అపరాలు) డా. ప్రసన్న రాజేష్, ప్రధాన శాస్త్రవేత్త 94405 66582 (నూనె గింజలు) డా.మాధవీ లత, ప్రధాన శాస్త్రవేత్త 79819 29538 (చిరుధాన్యాలు

## మినీ మేనిఫెస్టోను క్షేత్ర స్థాయి ప్రజల్లోకి తీసుకెళ్ళాలి



భీమడోలు (నిడమర్రు), జూన్ 7, ప్రభాతవార్త : మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోను క్షేత్ర స్థాయి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు అన్నారు. బుధవారం భీమడోలు టీడీపీ కార్యాలయంలో ఉంగుటూరు నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ మినీ మేనిఫెస్టో ప్రజల్ని ఎంతగానో ఆకట్టుకుందన్నారు. దీంతో వైసీపీ నేతల్లో ఆందోళన మొదలైందన్నారు. పార్టీ ప్రవేశపెట్టిన భవిష్యత్ గ్యారంటీ పథకాలతో ప్రజల్లోకి దూసుకుపోవాలని, ప్రతీ కార్యకర్త ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భీమడోలు, ఉంగుటూరు, గణపవరం, నిడమర్రు మండలాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్టేరు గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం



పెనుమంట్ర, జూన్-07, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణా శిబిరం లో చదరంగం, క్రాఫ్ట్, సుమతీ శతకం ,కుంగ్ ఫు న్యూ మార్షల్ ఆర్ట్స్, లెమన్ అండ్ స్పూన్ , స్టోరీ టెల్లింగ్ తదితర కృత్యాలు జరిగాయి. చదరంగం మాష్టారు జె.రేవంత్ సాయి, శ్లోకంలు మరియు శతకం మాష్టారు చిర్ల సూర్యనారాయణరెడ్డి, ఎల్.వి సూర్య నారాయణ మూర్తి, కుంగ్ ఫు న్యూ మార్షల్ ఆర్ట్స్ మాష్టర్ పవన్ కూమార్, గ్రంథాలయ మాష్టారు పి.టి.యస్.కూమార్ పిల్లలకు మంచి విషయాలు గ్రంథాలయంలో వివరించారు. ఈ శిబిరంలో పిల్లలకు బిస్కెట్లు పంపిణీ చేశారు.


## మండల సమైక్య అధ్యక్షురాలిగా కృపామణిఎన్నిక

కొయ్యలగూడెం, జూన్-07, ప్రభాతవార్త: మహిళా స్వయం సహాయక సంఘాల సమాఖ్య మండల అధ్యక్షురాలిగా తోట కృపామణి ఎంపికయ్యారు. మండల సమాఖ్య ఎన్నికలు మంగళవారం మండల సమాఖ్య భవనంలో జరిగాయి. పూర్వపు అధ్యక్షురాలు అంగిన చిన్నయమ్మ ఆధ్వర్యంలో గ్రామ సంఘాల అధ్యక్షురాల్లు ఓటింగ్ లో పాల్గొని కనకాద్రిపురం గ్రామ సంఘం అధ్యక్షురాలైన కృపామణిని మెజారిటీ సభ్యులు మండల సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నుకున్నారు. మండల సమాఖ్య కార్యదర్శిగా కిచ్చప్పగూడెంకు చెందిన సున్నం గంగాదేవి ని ఎన్నుకున్నారు. కోశాధికారిగా పొంగుటూరుకు చెందిన సిర్రా కనకరత్నం ను ఎన్నుకున్నారు. మండలంలోని మహిళా స్వయం సహాయక సంఘాలకు ,మహిళల ఆర్థిక బలోపేతానికి కమిటి కృషి చేస్తామని



గౌరవ అధ్యక్షురాలు శ్రీమతి చిన్నాయమ్మ నూతన కమిటీతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా పూర్వపు అధ్యక్ష, కార్యదర్శులను సన్మానించారు.

## పుట్టినరోజున పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేసిన జర్నలిస్టు మణికంఠ ..



ఉండి. జూన్.7. ప్రభాతవార్త : తన పుట్టినరోజు వేడుకలకుఅంగు ,ఆర్భాటాలకు, విందు, వినోదాలకు, పోకుండాఎందరో యాచుకులకు, అభాగ్యులకు అనర్హులకు,పేదలకు ,ఆహార పొట్లాలు పంపిణీ చేసి వారి ఆకలి తీర్చిన మానవతావాది(ఫైవ్ నైన్ జర్నలిస్ట్ మణికంఠ.బుధవారం తన పుట్టినరోజును పురస్కరించుకొని నియోజవర్గ పరిధిలోని కాళ్ల, ఆకివీడు, ఉండి, మండలాల్లోని యాచుకులకు, అనాథుల,కు అభాగ్యులకు, పేదలకు,100 మందికి పైగా ఆహారపొట్లాలను తన స్నేహితులతో కలిసిశేషావు మణికంఠ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మణికంఠ మాట్లాడుతూతన పుట్టినరోజును పురస్కరించుకొని పేదల ఆకలి మంటలు తీర్చడంలో తనకెంతో ఆనందం ,సంతోషం సంతృప్తి కలిగిందన్నారు .దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అనే ఉద్దేశంతో తన తల్లిదండ్రుల ఆశీస్సులుతో ఈ కార్యక్రమం చేపట్టానని పేర్కొన్నారు .అన్నం పరబ్రహ్మ స్వరూపం సాటి మనిషికి ఆకలి దప్పికలు తీర్చటం నా పుట్టినరోజు బాధ్యతగా నేను భావించాను అన్నారు .ప్రతి ఒక్కరు తమ తమ పుట్టినరోజును పురస్కరించుకొని పేదలకు, యాచకులకు, అనార్తులకు అభాగ్యులకు ,అన్నదానం చేసి కడుపు నింపే విధంగా పుట్టినరోజులు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు .సాటి మనిషికిఆకలి తీర్చాననే సంతృప్తి లో కలిగే ఆనందం అంతా ,ఇంత, కాదని అది మాటలకు ,ఊహలకు అందని సంతృప్తి కలిగిస్తుందని తెలిపారు . ప్రతి ఏట నా పుట్టినరోజున సామాజిక సేవా కార్యక్రమాలు,అన్నదానం చేయాలని నిర్ణయించుకున్నాను అన్నారు.ఇలా చేస్తేనే నా జన్మకు అర్థం పరమార్థం సార్థకత కలుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .నా తల్లిదండ్రులు ఆశీస్సులు తో ఇలానే ముందుకు సాగుతానని తెలిపారు.

## పట్టెన్నపాలెం బ్రిడ్జి నిర్మించాలని టీడీపీ నేతల జలదీక్ష

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని పట్టెన్నపాలెం వద్ద ఉన్న జల్లేరు వాగుపై అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని వెంటనే పూర్తి స్థాయిలో నిర్మించాలని టీడీపీ నేతలు బొరగం శ్రీనివాసులు, డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు బుధవారం టీడీపీ నేతలతో కలిసి జల్లేరు వాగులో జలదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పోలవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఏజెన్సీలో కొలువైన గుబ్బల మంగమ్మ తల్లి ఆలయానికి వెళ్ళే దారితో పాటు పోలవరం ముంపు ప్రాంతాలైన వేలేరుపాడు, కుకునూరు మండలాల ప్రజలకు ఇది ప్రధాన రహదారి అని, ఈ బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేయాలని, ఇది ఐటీడీఏ పరిధిలో నిధులు ఉన్నాయన్నారు. టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ శ్యామ్‌చంద్రశేషు మాట్లాడుతూ ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఇప్పటికే మూడుసార్లు స్పందన, మూడు సార్లు జగనన్నకు చెబుదాం 1902 కార్యక్రమానికి ఫిర్యాదు చేశామని, ఎప్పుడు చూసినా ఒకటే సమాధానం టెండర్ ఓపెన్‌లో ఉందని, ఎవరైనా కాంట్రాక్టర్లు ముందుకు వస్తే పూర్తి చేస్తామని అంటున్నారని, బ్రిడ్జి నిర్మాణం కోసం రూ.4 కోట్లు, డైవర్షన్ రోడ్డు కోసం మరో రూ.40లక్షలు నిధులున్నాయని, అందువల్ల కాంట్రాక్టర్లు రాకపోతే ప్రభుత్వమే



సత్వర నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. రానున్నది వర్షాకాలమని, వెంటనే పనులు చేపట్టకపోతే ఈ ప్రాంత ప్రజలు, గిరిజనులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, జంగారెడ్డిగూడెం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాస్, అధికార ప్రతినిధి తాళ్ళూరి వెంకటేశ్వరరావు, మద్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంగిడిగూడెంలో ఉచిత వైద్య శిబిరం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : మండలంలోని పంగిడిగూడెం గ్రామ ప్రజల ఆరోగ్యానికి జంగారెడ్డిగూడెంలోని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు కొనియాడారు. విజయవాడ కామినేని ఆసుపత్రి, ఏలూరు శంకర నేత్రాలయం, జంగారెడ్డిగూడెం రామచంద్ర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించారు. పంగడిగూడెంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో కంటి వైద్య పరీక్షలను సింహాద్రి షణ్ముఖరెడ్డి, ఆర్థోపెడిక్ విభాగాన్ని సర్పంచ్ కోట వెంకటేశ్వరరావు, కార్డియాలజీ విభాగాన్ని ఉప సర్పంచ్ పైడిమళ్ళ సురేష్‌రెడ్డి , గైనకాలజీ విభాగాన్ని సింహాద్రి మురళీకృష్ణారెడ్డి, జనరల్ విభాగాన్ని కొప్పుల రవిచంద్రారెడ్డి ప్రారంభించారు. సుమారు 309 మంది రోగులు హాజరయ్యారు. 36మందికి కంటి శస్త్ర చికిత్సలకు ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో స్థానిక ఆర్ఎంపీ డాక్టర్ మాండ్రు చంద్రరావు ఆధ్వర్యంలో ఉచిత మందులు పంపిణీ చేశారు. శిబిర నిర్వాహకుడు



చిటికెల రాంబాబు వైద్య ఆరోగ్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు కురెళ్ల రాంబాబు, సభ్యులు రామిశెట్టి కిషోర్, వేగవరం భాను, నెమలగిరి చిరంజీవి, లక్కవరం బాబు, పంగడిగూడెం సభ్యులు మాండ్రు చంద్రరావు, ఆర్ఎంపీ డాక్టర్ గద్దే తమ్మయ్య, కుంచే కుటుంబరావు, దుద్దే విజయ్, బేతాళ నాగబాబు, మాండ్రు శ్రీనివాస్, మాండ్రు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలను అధికారులు పరిష్కరించరా...?

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ఉపాధి హామీ పని ప్రదేశాల్లో వడదెబ్బ తగలకుండా మజ్జిగ, మంచినీరు, టెంట్లు ఏర్పాటు చేయాలని ఏపీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మానుకొండ జీవరత్నం అధికారులను డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో బుధవారం ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు కోసం కార్యకర్తలు కృషి చేయాలని సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండల కార్యదర్శి అందుగుల ప్రభాకర్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షుడు జీవరత్నం మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకం పనులు నిబంధనల ప్రకారం జరగడం లేదని విమర్శించారు. మండలంలోని రెండు గ్రామాల్లో పే స్లిప్పులు ఇచ్చారని, మిగతా గ్రామాల్లో ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. గత ఏడాది పాత బకాయిలు కూడా నేటికీ చెల్లించకపోవడం దారుణమన్నారు. కొన్ని గ్రామాల్లో యంత్రాలతో చెరువుల్లో మట్టి తోలకాలు జరుగుతున్నా మండల అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సమస్యలు పరిష్కారం కోసం ఎంపీడీవో, ఏపీవో స్పందించకపోతే మండలంలోని ఉపాధి హామీ కూలీలందరినీ ఐక్యం చేసి, ఎంపీడీవో కార్యాలయాన్ని త్వరలోనే ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ప్రధాని మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తోంది

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : ప్రధాని నరేంద్రమోడీ పాలనలో భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని బీజేపీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ కొప్పాక శ్రీనివాసరావు అన్నారు. జంగారెడ్డిగూడెం పట్టణ ధార్మిక సెల్ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కన్వీనర్ కొప్పాక శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్రంలో మరో ఐదేళ్లు బీజేపీ అధికారంలో ఉంటే ప్రపంచంలోనే భారతదేశం మొదటి స్థానంలో నిలుస్తుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి దిశగా దేశాన్ని ప్రధాని ముందుకు నడిపిస్తున్నారన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న కశ్మీర్ సమస్య, అయోధ్య రామ మందిరం సమస్య పరిష్కరించారని తెలిపారు.

# నేడు ఎమ్మెల్యే పర్యటన షెడ్యూల్


**నిడమర్రు, జూన్ 7, ప్రభాతవార్త :** ఉంగుటూరు నియోజకవర్గంలో గురువారం ఉదయం నుంచి పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) పాల్గొంటారని బువ్వనపల్లి క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఉంగుటూరు మండలం చేబ్రోలులో బ్లోజమ్స్ స్కూలు, 9.30 గంటలకు చేబ్రోలు సాయిసుగీత్ ఎమర్జెన్సీ, జనరల్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలోనూ, 10 గంటలకు భీమడోలు మండలం గుండుగొలను గ్రామంలో రూ.85లక్షలు అంచనాతో మంచినీటి వాటర్ ట్యాంకు, మైక్రో వాటర్ ఫిల్టర్ శంకుస్థాపన, 11 గంటలకు ఏలూరు జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ చైర్పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే వాసుబాబు పాల్గొంటారన్నారు. సాయంత్రం 5 గంటలకు భీమడోలు మండలం సూరప్పగూడెం గ్రామంలో జరగనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనున్నారని క్యాంపు కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.

## షాక్ సర్క్యూట్ తో మూడు తాటాకు ఇల్లు లు దగ్నం



పోలవరం ప్రభాతవార్త.. 07 : షాక్ సర్క్యూట్ తగిలి మూడు తాటాకు ఇల్లు పూర్తిగా దగ్ధలమైన సంఘటన పోలవరం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ప్రకారం పోలవరం పంచాయతీ ఎడ్లగూడెం గ్రామంలో ఏటుకట్టుపై ఉన్న తాటాకు పాకలపై కరెంటు తీగలు తెగి పడిపోవడంతో పాకలు పూర్తిగా కాలిపోయాయి. అయితే ఆ తాటకిలలో చిరు వ్యాపారాలు చేసుకుంటూ కొంతమంది జీవనం సాగిస్తున్నారు. ఇళ్లల్లో ఉన్న గ్యాస్ బండలు. సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి. తాటాకు పాకలు దగ్నం అవుతుండగా ఎడ్లగూడెం గ్రామస్తులు నీళ్ల బకెట్ల సహాయంతో మంటలు నిలుపుదల చేసినప్పటికీ వేడి ఉష్ణోగ్రతలు ఉండడంతో మంటలు ఆరలేదు. దీంతో పోడుం శ్యామ్ రెవెన్యూ. విద్యుత్. పోలీస్. అగ్నిమాపక అధికారులు. మండల అధికారులకు ఫోన్ చేశారు. దీంతో అన్ని శాఖల అధికారులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు.

## రామాలయానికి షార్ట్ సర్క్యూట్ తో మంటలు..



లింగపాలెం( చింతలపూడి) ప్రభాతవార్త జూన్ 7....లపూడి ఫైర్ స్టేషన్ వద్ద గల రామాలయం గుడి దగ్గర స్ట్రీట్ లైట్ కి సంబంధించిన కరెంట్ మీటర్ లో అగ్నిప్రమాదం సంభవించింది సకాలంలో ఫైర్ సిబ్బంది స్పందించి మంటలను అదుపులో కి తెచ్చారు మరియు ఎలక్ట్రికల్ సిబ్బంది స్పందిం చి సమస్యను పరిష్కరించారు.

## 9వ తేదీ వరకు మొక్కజొన్న కొనుగోలు గడువు పొడిగింపు

ప్రభాతవార్త-ఏలూరు : ఆంధ్రప్రదేశ్ మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్న మొక్కజొన్న కొనుగోలు ఈ నెల 9వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా వ్యవసాయశాఖ జెడి వై. రామకృష్ణ బుధవారం తెలిపారు. కావున రైతు భరోసా కేంద్రం పరిధిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని ఉన్న రైతులు ఇంకా ఎవరయినా ఉన్నట్లయితే వెంటనే రైతు భరోసా కేంద్రం మ్యాప్ చేసిన సెంటర్స్ కి వెళ్ళి మొక్కజొన్న పంటని విక్రయించుకోవాలని తెలియజేశారు. మరియు 9-6-2023 తర్వాత ప్రభుత్వం ఎటువంటి పొడగింపు ఇవ్వదని అందువల్ల ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతులను ఆయన కోరారు.

## డెలివరీ కంపెనీ ఉద్యోగి ఆత్మహత్య

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెంలోని ఒక ప్రైవేట్ డెలివరీ కంపెనీలో ఉద్యోగి కాసారపు వెంకటేశ్వరరావు (25) ఆత్మహత్యకు పాల్పడగా, విజయవాడ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై సాగర్బాబు బుధవారం తెలిపారు. మృతుడు డెలివరీ కంపెనీలో 18నెలలుగా పనిచేస్తున్నాడని, సహ ఉద్యోగి అగ్గాల శ్రీనివాసరావు కంపెనీ సొమ్ము రూ.2.60లక్షలు తన సొంత అవసరాలకు వాడుకొని ఆ సొమ్మును మృతుడు వెంకటేశ్వరరావు వాడుకున్నాడని కంపెనీ అధికారులకు తెలియపర్చడంతో మనస్తాపంలో వెంకటేశ్వరరావు కంపెనీ ఆఫీసులోనే గుర్తు తెలియని పాయిజన్ తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతనిని ఆసుపత్రిలో చేర్పించగా, విజయవాడలో చికిత్స పొందుతూ మృతి చెందాడన్నారు. ఈ కేసును సమగ్రంగా దర్యాప్తు చేస్తే సొమ్ము అపహరణ ఏ విధంగా జరిగింది తెలిసే అవకాశాలు ఉన్నాయని, ఆ కోణంలో పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దర్యాప్తు జరిపించి మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని అతని కుటుంబ సభ్యులు పోలీసు ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## జగనన్న శాశ్వత భూ హక్కు డ్రోన్ సర్వే పూర్తి



పోడూరు, జూన్ 07, ప్రభాత వార్త : జగనన్న,శాశ్వత భూ హక్కు భురక్ష పథకంలో భాగంగా బుధవారం పోడూరు పరిసర గ్రామాల్లో డ్రోన్ ద్వారా ఏరియల్ సర్వే నిర్వహించారు. డ్రోన్ సర్వే వల్ల వ్యవసాయ భూములకు అత్యంత పారదర్శకంగా హద్దులు నిర్ణయించడం జరుగుతుందని, ఈ ప్రక్రియ పూర్తయ్యాక భూములకు సరిహద్దు రాళ్ళుకూడా వేసి రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలు అందజేయడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ ఆర్వి కృష్ణారావు తెలిపారు. మండలంలో రెండు రోజులు పాటు డ్రోన్ సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. దాదాపు 100 ఏళ్ల తర్వాత అత్యంత పారదర్శకంగా ఈ సర్వే జరగడంతో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అటు ప్రభుత్వానికి, ఇటు రైతాంగానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతుల ప్రయోజనాల కోసం రూపకల్పన చేసిన జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్ష పథకంలో భాగంగా మన భారత దేశంలోనే తొలిసారిగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రమే బృందావన ఈ సర్వే ప్రక్రియ జరుగుతుంది అన్నారు. ఈ పక్రియ కు రైతులంతా సహకరించాలని తాసిల్దార్ కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుంటూరు పెద్దిరాజు,ఎంపీపీ సబ్బిత సుమంగళి సాగర్, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు (చినబాబు), గ్రామ సర్పంచ్ చిట్టెబత్తుల సువర్ణ రాజు, రాష్ట్ర సీడ్ డైరెక్టర్ పోతూముడి రామచంద్ర రావు, ఏఎంసి,మాజీ వైస్ ప్రెసిడెంట్ చేరుకూరి సూరిబాబు, పోడూరు గ్రామ మాజీ ప్రెసిడెంట్, రుద్రరాజు రమేష్ బాబు, పోడూరు సొసైటీ అధ్యక్షులు రుద్రరాజు శివాజీ రాజు, దేవస్థానంప్రెసిడెంట్ పోడూరు సత్యసాయి బాబు,డిప్యూటీ తాసిల్దార్ డి.రాజేష్, ఆర్. ఐ రాంబాబు, మండల సర్వేర్ కె.ఎస్. ఎన్. మూర్తి, ఐకెపి సర్వే చిరంజీవి, వీఆర్వో కుమార్ వర్మ, మిని మించిలిపాడు గ్రామ సర్పంచ్ రామన వీర్రాజు, (ఏఐఈ) టెక్నాలజీ సంస్థ డ్రోన్ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కన్వీనర్గా సురేష్



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా కీన్వనర్గా చాకిరి సురేష్, కోకన్వీనర్గా తొర్లపాటి రాజు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య బుధవారం విలేఖర్లకు తెలిపారు. ఈ నెల 5వ తేదిన జంగారెడ్డిగూడెం రోటరి కమ్యూనిటీ హాలులో జరిగిన ఏఐవైఎఫ్ ఏలూరు జిల్లా జనరల్ బాడీ సమావేశం అనంతరం జరిగిన ఎన్నికల్లో ఏడుగురు సభ్యులు నూతన కమిటీగా ఏకగ్రీవంగా ఎంపికైనట్లు తెలిపారు. జిల్లా కన్వీనర్గా చాకిరి సురేష్ (జంగారెడ్డిగూడెం), కోకన్వీనర్గా తొర్లపాటి రాజు (చింతలపూడి), సభ్యులుగా కురసం స్వాతి (వేలేరుపాడు), బందం నాగేశ్వరరావు (వేలేరుపాడు), కురెళ్ల ప్రసాద్ (ఏలూరు), వడ్డీ రామారావు (రేచర్ల), వడ్లమనాటి శ్రీనివాస్ (జంగారెడ్డిగూడెం)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటిని ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు అభినందించారు. రాష్ట్ర మాజీ కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య, రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరి రాజేంద్ర, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణచైతన్య, ఉప్పులూరి హేమశంకర్, జెవి.రమణరాజు, కుంచే వసంతరావు తదితరులు అభినందించారు.

## ఆశ్రమానికి కూలర్ బహూకరణ




**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన సూర్య ఎలక్ట్రానిక్స్ అధినేత డాక్టర్ రాజాన సత్యనారాయణ (పండు) బుధవారం అమ్మ ప్రేమ స్వచ్ఛంద సేవా సంస్థ, పిల్లల ఆశ్రమం వారికి కెన్విస్టార్ కూలర్ను ఉచితంగా అందజేశారు. వేసవి ఎండల తీవ్రత అధికంగా ఉన్నాయని, పిల్లల కోసం కూలర్ కావాలని రాజాన పండును అడిగానని ఆశ్రమ నిర్వాహకులు రోజారమణి తెలిపారు. అడిగిన వెంటనే స్పందించి కూలర్ను బహూకరించారన్నారు. రోజారమణి, ఆశ్రమం పిల్లలు దాత పండుకు కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి సెలవులనుసద్వినియోగం

.అత్తిలి - ప్రభాత వార్త : విద్యార్థులు వేసవి సెలవులలో గ్రంథాలయానికి రావటం ద్వారా సెలవులను సద్వినియోగం చేసుకున్నారని అత్తిలి గ్రంథాలయాధికారి డి .కృష్ణారావు అన్నారు .గ్రంథాలయంలో వేసవి శిక్షణకో భాగంగా స్వాతంత్ర్య సమరయోధులను గురించి రిటైర్డ్ గ్రంథాలయాధికారి కె .కృష్ణారావు వివరించారు .విద్యార్థులు సామాజిక బాధ్యతను పెంచుకోవాలని కోరారు. .ఉపాధ్యాయులు దేవిడ్ రాజు వి .గణపతి , ఎం .శ్రీదేవి , వంశి తదితరులు పాల్గొన్నారు .

## మజ్జిగ చలివేంద్రం

అత్తిలి - ప్రభాత వార్త :విశ్వ విజ్ఞాన విద్య ఆధ్యాత్మిక పీఠం, ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన ఉమర్ ఆలీషా రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ అత్తిలి శాఖ వారు మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తున్నారు.ఇరగవరపు నరసింహ రావు కుటుంబ సభ్యులు చలివేంద్రం నిర్వహణకు సహకరించారు.పీఠం సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు .

## మానవతా సంస్థ సహాయం



. తణుకు - ప్రభాత వార్త: తణుకు మానవతా సంస్థ ఆధ్వర్యంలో హృద్రోగంతో బాధపడుతున్న జి .సుబ్బారావు అనేవ్యక్తికి 25 వేల రూపాయలు సహాయం గా అందచేశారు .సంస్థ అధ్యక్షుడు ఆలపాటి సుబ్బారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చిట్టూరి సుబ్బారావు జ్ఞాపకార్థం సత్య ఉషారాణి 10 వేలు మానవతా సంస్థ 15 వేలు కలిపి సహాయంగా అందచేసినట్లు తెలిపారు .కార్యక్రమం లో జిల్లా శాంతిర్యాలీ చైర్మన్ గమిని రాంబాబు , కోడూరి రాధపుష్పవతి కొర్లీపర సత్యనారాయణ , ఆనందం మస్తానరావు తదితరులు పాల్గొన్నారు .

### ఎస్కెఎస్డీ మహిళా కళాశాలలో క్యాంపస్ డ్రైవ్

.తణుకు - ప్రభాత వార్త :ఎస్కెఎస్డీ మహిళా కళాశాలలో వి ప్రో సంస్థ వారు క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కరుటూరి రామకృష్ణ తెలిపారు .ఈ డ్రైవ్ లో వివిధ కళాశాలలకు చెందిన 100 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు .ఈ కార్యక్రమం లో హెచ్చార్ కౌషిక్ భార్గవరావు, ప్లేసెమెంట్ ఆఫీసర్ యూ .లక్ష్మి సుందరి భాయి , కె .పద్మజారాణి పాల్గొన్నట్లు తెలిపారు .

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మద్దిపాటి



ద్వారకా తిరుమల,ప్రభాతవార్త : మండలంలోని జి.కొత్తపల్లి గ్రామం లో ఇటీవల బోడ దుర్గయ్య అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మరణించారు.వారి కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శ గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జ్ మద్దిపాటి వెంకట రాజు ద్వారకాతిరుమల మండల పార్టీ ప్రెసిడెంట్ లంక సత్యనారాయణ జి కొత్తపల్లి రేగంటి రాంబాబు ఎలమంచిలి బాబ,దుర్గారావు, కుటుంబాన్ని పరామర్శించి 50 కేజీల బియ్యం ఆయిల్ నిత్యవసర సరుకులు అందించారు.

### కేంద్ర ప్రభుత్వ విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



కైకలూరు జూన్ 7 (ప్రభాతవార్త) : ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత తొమ్మిదేళ్లలో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై ప్రచురించిన ప్రచార పత్రికను బుధవారం కైకలూరు మండలం లోని వరహాపట్నంలో ఆయన ఆవిష్కరించారు. ప్రచార కమిటీ కన్వీనర్ కోటక్రోలు కృష్ణ కైకలూరు నియోజకవర్గం కో కన్వీనర్ పామర్తి రాంబాబు, మండల అధ్యక్షుడు సమయం ఏసుబాబు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామివారికి పంచామృతాభిషేకం



**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** మండలంలోని గుర్వాయిగూడెంలో వేంచేసియున్న శ్రీహరిహర సుత అయ్యప్ప స్వామివారి దేవస్థానంలో బుధవారం సందర్భంగా స్వామివారికి పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. అయ్యప్ప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కమిటి సభ్యులు భక్తులకు తీర్థప్రసాద వినియోగం చేశారు.

# జస్వంత్ ని అరెస్టు చేసి తీరుతాం

## సోమవరం బాధితులకు జిల్లాఎస్పీ హామీ

చాట్రాయి, జూన్ 7, ప్రభాతవార్త : చాట్రాయి మండలం సోమవరం గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న కలవల శీను భార్య పుష్పావతి, కుమార్తె మహేశ్వరి లు బుధవారం ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ కుమారుని కలిశారు. ఈ సందర్భంగా నాడు సోమవరం గ్రామంలో జరిగిన సంఘటన మొత్తం ఎస్పీకి వివరించగా ఆమె సానుకూలంగా స్పందించినట్టు తెలియజేశారు. మీ కుటుంబానికి తీరని లోటు జరిగిందని మీరు ధైర్యంగా ఉండాలని నిందితులను ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హామీ ఇచ్చినట్టు కుటుంబీకులు చెప్పారు. సర్పంచ్ కుమారుడు జశ్వంత్ ను కూడా త్వరలోనే అరెస్ట్ చేస్తామని దీనిలో ఎటువంటి సందేహాలు వద్దని ఆమె చెప్పినట్లు కుటుంబీకులు తెలిపారు. మొదట్లోనే ఈ సంఘటన జరిగిన వెంటనే తనని కలిసినట్టు అయితే మీకు ఇలాంటి అన్యాయం జరిగేది కాదని చెప్పారని అన్నారు. సర్పంచ్ కుమారుడు స్వయంగా తన భర్తను కాలుతో తన్నాడని అక్కడ ఎంతోమంది సాక్షులు ఉన్నారని తమరి స్వయంగా వచ్చి విచారణ చేపట్టి జస్వంత్ ని కూడా అరెస్ట్ చేయాలని కోరినట్లు చెప్పారు. గ్రామానికి వస్తే మాకు జరిగిన అన్యాయం ప్రతివారు చెప్తారని దయచేసి ఒకసారి గ్రామానికి రావాలని కోరినట్లు వారు చెప్పారు. సర్పంచ్ కుమారుడు విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడని వెంటనే అరెస్టు చేయాలని ఆమె కోరినట్లు చెప్పారు.

## వినాయకుని ఆలయానికి శంకుస్థాపన.. ఎమ్మెల్యే..



పెనుగొండ జూన్ 7 ప్రభాతవార్త : మాజీ మంత్రివర్యులు జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట శాసనసభ్యులు శ్రీ చెరుకువాడ శ్రీరంగనాథరాజు. పెనుగొండ (బీడు లో) సంపత్ వినాయక ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు,. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అధ్యక్షులు పూతీనీడీ వెంకటేశ్వరరావు (పెద్ద), మండల అధ్యక్షులు బాబి రెడ్డి, %ూ జ% సెల్ అధ్యక్షులు పలివెల శీను, చెన్నకేశవ స్వామి గుడి చైర్మన్ అప్పారావు,కోట్ల శంకర్ గారు,నౌడు దుర్గారావు , నక్కశీను, కుసుమే నాగేశ్వరరావు పట్టణ అధ్యక్షులు తిక్కిరెడ్డి పవన్ కుమార్ , బీడు లో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# నిమ్మలకు ఎస్సీ, బీసీ నేతల మద్దతు

## అరెస్ట్ అ ప్రజాస్వామ్యం



పాలకొల్లు ప్రభాతవార్త : పెరుగులంక భూముల వివాదంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అక్రమంగా అరెస్టు చేశారని ప్రజాస్వామ్య విలువలను పూర్తిగా మంటగలిపారని ఎస్సీ, బీసీ నాయకులు పాలకొల్లులో జరిగిన మీడియా సమావేశంలో ఆరోపించారు బుధవారం జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దాసరి ఆంజనేయులు చొక్కా సాయిబాబు తదితరులు మాట్లాడుతూ శాంతియుతంగా జరుగుతున్న ఆందోళనలను పోలీసులు ఎందుకు భగ్నం చేయాలని ప్రశ్నించారు మట్టి తవ్వకపోవడం నేరం కాదా అని ప్రశ్నించారు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ ప్రకృతి విపత్తులకు రైతులను నష్టాలకు కష్టాలకు అండగా నిలిచే నేతను అది దారుణంగా హింసించి అరెస్టు చేయడం ఇతర పోలీస్ స్టేషన్లకు తిప్పడం నీచమైన చర్య కాదా అని అడిగారు. మహిళలను ఎస్సీ బీసీ నేతలను సిపిఎం నాయకులను అతి దారుణంగా కొట్టి స్టేషన్లలో తిప్పడం ఎంత మాత్రం తగదన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దళిత ద్రోహిగా మారారని విమర్శించారు పేదల శ్రీనివాస్ పశువులేటి ప్రభుదాసు కొండేటి సురేష్ తదితరులు పాల్గొన్నారు

# తాగుబోతు అటెండర్ సస్పెండ్



నరసాపురం ప్రభాతవార్త : మున్సిపల్ కార్యాలయంలో అటెండర్ గా పనిచేస్తున్న సిహెచ్ వెంకటేశ్వరరావును మునిసిపల్ కమిషనర్ బుధవారం సస్పెండ్ చేశారు తరచుగా కార్యాలయానికి మద్యం సేవించి వస్తున్నారని విధులు సక్రమంగా నిర్వహించడం లేదని మద్యం సేవించడం ద్వారా పాటించడం లేదని గుర్తించి ఒకటి రెండు సార్లు హెచ్చరించిన పట్టించుకోనందున బుధవారం బ్రీత్ టెస్ట్ చేశారు. ఈ పరీక్షలో ఆయన ఆల్కహాల్ సేవించినట్లుగా గుర్తించడంతో కమీషనర్ సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.

# కలిసికట్టుగా వైసీపీకి గుణపాఠం చెప్పాలి





ప్రభాతవార్త నరసాపురం : తెలుగుదేశం దాని మిత్రపక్షాలు కలిసి రాబోయే ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక విధానాలకు మూలమైన వైసీపీని ఇంటికి సాగనంపాలని అప్పుడే రాష్ట్రం ముందడుగు సాధిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు కొవ్వలి రామ్మోహన్ రావు నాయుడు అన్నారు. బుధవారం నియోజకవర్గ పార్టీ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ నియోజవర్గ కార్యాలయం నందు పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు మరియు నర్సాపురం నియోజవర్గ అబ్జర్వ్ గుత్తుల సాయి పాల్గొని భవిష్యత్తు గ్యారంటీ చర్చ వేదికలో పాల్గొని మాట్లాడారు ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు గ్యారెంటీ ఇస్తూ రాజమండ్రిలో జరిగిన మహానాడు వేదికపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ భవిష్యత్ ప్రణాళిక విడుదల చేయడం జరిగింది. మహిళ శక్తి 18 ఏళ్లు నిండిన స్త్రీ కి ఆడబిడ్డ కింద నెలకు పదిహేను వందల రూపాయలు ఇవ్వడం పెళ్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్న వారందరికీ ఒక్కొక్కరికి 15000 రూపాయలు ఇవ్వడం పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇవ్వడం మహిళలకు ఉచితంగా టిక్కెట్ లేని ప్రయాణం



ఏర్పాటు చేయడం యువతకు ఆంధ్రప్రదేశ్లో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడం ప్రతి నిరుద్యోగి యువ గళం నిధి ద్వారా నెలకు 3000 రూపాయలు అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి రైతుకు ఏడాదికి 20 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం బీసీలకు రక్షణ చట్టం తెచ్చి బీసీల అందరికీ తెలుస్తామని చెప్పి బీసీలకు రక్షణ చట్టం ఏర్పాటు చేయడం ఇంటింటికి మంచినీరు పథకం కింద ప్రతి ఇంటికి కులాయి కనెక్షన్ ఇవ్వడం 5 ఏళ్లలో పేదలకు ఆదాయం రెట్టింపు చేయడం పేదల సంపన్నులను చేయడానికి పూర్ టు రీచ్ చేయడం లాంటి కార్యక్రమాలను తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మేనిఫెస్టోలో పొందుపరిచినందుకు గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సాపురం పట్టణం మండల అధ్యక్షులు వివిధ అనుబంధ కమిటీ నాయకులు క్లస్టర్ యూనిట్లు బూతు కన్వీనర్లు పార్టీ ప్రెసిడెంట్లు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. సమావేశంలో జక్కం శ్రీమన్నారాయణ కొల్లు పెద్దిరాజు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ స్రిగినీడి రాజ్యలక్ష్మి తిరుమల శశిదేవి బర్రె మురళి మండల నాయకులు మొగల్తూరు నాయకులు కార్యకర్తలు విశేషంగా పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణ పనులు వేగవంతం



కైకలూరు జూన్ 7 (ప్రభాతవార్త) : వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలని కైకలూరు ఎంపిపి అడవి వెంకట కృష్ణ గుత్తేదారులు కు సూచించారు. బుధవారం కైకలూరు లోని బ్రహ్మం గుడి వద్ద రూ.7 లక్షల రూపాయలతో నిర్మించనున్న వంతెన నిర్మాణ పనులను ఎంపిపి అడివి వెంకట కృష్ణ మోహన్, శాసన సభ్యుల తనయులు దూలం వీర శ్యామ్ ఫణికుమార్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తులసి పూర్ణ, తిరుమలశెట్టి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డ కోసం ఓ దేశంపై పోరాటం ..



ఒక అమ్మ తన బిడ్డల కోసం ఏం చేయగలదు? ఏదైనా చేయగలదు! ఒక దేశానికి వ్యతిరేకంగా పోరాటమూ చేయగలదు. అని నిరూపించిందామె. తన బిడ్డలని తనకి అప్పగించాలని కొన్నేళ్ల క్రితం నార్వే ప్రభుత్వంపై సాగరిక చక్రవర్తి చేసిన పోరాటం ఇప్పుడు సినిమాగా వచ్చి అందరి ప్రశంసలు అందుకుంటోంది.

సాగరిక చక్రవర్తి కోల్‌కతాలో పుట్టిపెరిగిన అమ్మాయి. భర్త అనిరూప్ భట్టాచార్య జియో ఫిజిసిస్ట్ పెళ్లయ్యాక అందరిలానే ఎన్నో కలలతో భర్త ఉద్యోగరీత్యా నార్వేలో అడుగుపెట్టింది. మొదటి బాబు. అభిజ్ఞాన్. తర్వాత ఓ పాప. ఐశ్వర్య. ఇద్దరు పిల్లలతో ఆనందంగా రోజులు గడుపుతున్న ఆమె జీవితంలో ఓ రోజు అనుకోని సంఘటన. నార్వేలో పిల్లల సంరక్షణ చూసే బార్నివెర్‌నెట్ సభ్యులు సాగరిక నుంచి రెండేళ్ల వయసున్న అభిజ్ఞాన్‌ని, ఐదునెలల ఐశ్వర్యని బలవంతంగా తీసుకెళ్లి, ఫోస్టర్ పేరెంటింగ్‌లో ఉంచారు. ఇలా చేయడానికి సాగరిక 'బ్యాడ్ పేరెంటింగ్'నే కారణం అని వివరణ ఇచ్చుకున్నారు. పిల్లలకి చేత్తో అన్న తినిపించడం, పాలు తాగే పాపాయితో కలిసి పడుకోవడం, దిష్టిచుక్క పెట్టడం, కోపమొచ్చి పిల్లాడిపై చేయిచేసుకోవడం, అన్న దుస్తులు చెల్లికి వేయడం, మంచి బొమ్మలు ఇవ్వకపోవడం, ఇంట్లో తగినంత ఆటస్థలం లేకపోవడం ఇవన్నీ అనిరూప్ దంపతులు చేసిన నేరాలుగా చూపించారు. ఇంట్లో తగినంత ఆటస్థలం లేకపోవడం ఇవన్నీ అనిరూప్ దంపతులు చేసిన నేరాలుగా చూపించారు. బార్నివెర్‌నెట్ సభ్యులు. పిల్లలకు చేత్తో తినిపించడం, వాళ్లతో కలిసి పడుకోవడం, దిష్టిచుక్క పెట్టడం వంటివి మనకు ఎంత సహజమో నార్వేలో అంత అసహజం. అక్కడ పిల్లల సంరక్షణ కోసం కఠినమైన చట్టాలు ఉంటాయి. పిల్లలపై దెబ్బ వేయడాన్ని పెద్దనేరంగా పరిగణిస్తారు.

పైగా అభిజ్ఞా న్‌కి ఆటిజం లక్షణాలు కూడా ఉండటంతో సాగరిక తీరుని తీవ్రమైన నేరంగా పరిగణించారు. ఆమె దగ్గర ఉంటే పిల్లలు పెంపకం సరిగా ఉండదని నిరూపించి, వాళ్లకు పద్దెనిమిదేళ్లు వచ్చేంతవరకూ ఫోస్టర్ పేరెటింగ్ సంరక్షణలో ఉంచాలని నార్వే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ తీర్పు సరైంది కాదంటూ సాగరిక చేసిన పోరాటం రెండేళ్లపాటు సాగింది. ఈ కథ తెలిసి కదిలిపోయిన ప్రజలు ఆమెకు మద్దతు ఇవ్వడం మొదలుపెట్టారు. ఈ సాంస్కృతిక చిచ్చు రెండు దేశాల మధ్య వివాదంగా మారే స్థాయికి వెళ్లింది. ఈ క్రమంలో సాగరికకి భర్త, అత్తింటివాళ్లతో గొడవలయ్యాయి. చివరికి నార్వే ప్రభుత్వం తలొగ్గి పిల్లల బాధ్యతని సాగరిక అత్తింటివారికి అప్పగించింది. వాళ్లని పెంచే బాధ్యత పెళ్లికాని తన మరిదికి అప్పగించింది. ఇది మరింత బాధించింది. ఆమెని. దాంతో కోల్‌కతా హైకోర్టు ద్వారా మళ్లీ తన పోరాటం మొదలుపెట్టింది. చివరికి రెండేళ్ల తర్వాత తన పిల్లల బాధ్యతని పూర్తి తీసుకుంది సాగరిక. ఈ మొత్తం పోరాటిన్నది జర్నీ ఆఫ్ మదర్ అనే పుస్తక రూపంలోకి తీసుకొచ్చింది. 12 ఏళ్ల క్రితం జరిగిన ఈ సంఘటనే ఆషిమా చిబ్బర్ దర్శకత్వంలో రాణీ ముఖర్జీ ప్రధాన పాత్రలో ' మిసెస్ ఛటర్జీ వర్సస్ నార్వే'గా విడుదలై అందరి ప్రశంసలు అందుకుంటోంది.

నేను మంచి తల్లిని, చెడ్డతల్లిని అని చెప్పను. నేను అమ్మను. పిల్లలకోసం ఏవైనా చేయగలను. కానీ ఆ పోరాటం ఈ రోజు ఇంతమంది మనసులను గెలుస్తుందని అనుకోలేదు అంటూ కన్నీళ్లు పెట్టుకుంది సాగరిక. ❑

# ముఖానికి.. మట్టి !



ఈ తరం అమ్మాయిలను ఆకర్షిస్తున్న వాటిల్లో మట్టి.. క్లే/మడ్ మాస్కులు ఒకటి. ముఖాన్ని మెరిపించడమే కాదు. యుక్నే, ముడతలు, గీతలను తొలగించడంతో పాటు మరెన్నో ప్రయోజనాలు వీటితో సొంతం అవేంటంటే..

**బెంటోనైట్..** అగ్నిపర్వతాలు పేలడం ద్వారా ఏర్పడిన బూడిదతో దీన్ని తయారు చేస్తారట. చర్మరంధ్రాల్లో లోతుగా పేరుకొన్న మురికి, నూనెలను తొలగిస్తుంది. సోడియం, మెగ్నీషియం, క్యాల్షియం, ఐరన్ గుణాలు చర్మానికి మేలు చేస్తాయి. దీనిలోని యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు యాక్నేని దూరం చేస్తాయి. జిడ్డు చర్మతత్వం ఉన్నవారికి ఇది ఉత్తమ ఎంపిక.


**కాలిన్ క్లే..** సెన్సిటివ్, పొడిచర్మ తత్వాలతోపాటు యాక్నే ఉన్నవారు దీన్ని ఎంచుకోవచ్చు. చర్మరంధ్రాల లోపలి నుంచి శుభ్రం చేయడమే కాదు. చర్మంపై ముడతలు, గీతల్నీ తగ్గిస్తుంది.

**ఆస్ట్రేలియన్ పింక్ క్లే..** సిలికా, మెగ్నీషియం, సెలెనియం, జింక్ గుణాలెక్కువ అన్ని చర్మతత్వాలవారికీ మేలే. చర్మాన్ని బిగుతుగా మార్చే పిగ్మెంటేషన్, ఇన్‌ఫ్లమేషన్లను తగ్గిస్తుంది. ఛాయనూ మెరుగుపరుస్తుంది.

**సీ క్లే...** దీన్నే ఫ్రెంచ్ గ్రీన్ క్లేగానూ పిలుస్తారు. ఆకుపచ్చ రంగులో ఉండే దీన్నుంచి ఊరన్ ఆక్సూడ్స్, మెగ్నీషియం, క్యాల్షియం, కాపర్ వంటి మినరల్స్ కూడా అందుతాయి. మొటిమలే కాదు వాటి తాలూకు మచ్చల్నీ దూరం చేయగలదు. ఆయిల్, సెన్సిటివ్ స్కిన్ వారికిది ఉత్తమ ఎంపిక.

**ఫుల్లర్స్ ఎర్త్..** దీనికే ముల్తానీ మట్టిగా పేరు. చర్మానికి లోతైన శుభ్రతనిస్తూనే మచ్చలను తొలగించడంలోనూ సాయపడుతుంది. నూనె చర్మతత్వం పిగ్మెంటేషన్ ఉన్నవారు దీన్ని ఎంచుకోవచ్చు. ❑

# చెవిపోగులకు కాసులపేరు





మగువలకు బంగారు ఆభరణాల మీద ఉన్న మక్కువ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా కాసులపేరుని ఇష్టపడని వారుండరు. వీటిని ఇప్పటి వరకు హారాలు, నల్లపూసలకు మాత్రమే చూశాం. కానీ అవే హొయలు చెవిదుద్దులకూ అద్దుతున్నారు. అభిరుచులను బట్టి ఒకటి, రెండు కాసులతోనూ వివిధ రకాల చెవి కమ్మలను తయారు చేసేస్తున్నారు ఇలా.















# ఎక్కువ కాలం మన్నేలా..



ఓ పక్క ఆఫీసుకు లేటవుతూ ఉంటుంది. కూరగాయలు తరుగుతుంటే చాకేమో మాట వినదు. హడావుడిగా ఏ కూరగాయలో ఫ్రై చేస్తూ ఉంటే బాండీకి అంటుకొని విసిగిస్తుంటాయి. ఇలా కాకుండా అసలు కిచెన్‌లో ఉండే వస్తువుల వాడకం గురించి తెలుసుకుందాం...

- ఇనుము, నాన్‌స్టిక్ బాణలిలను తోమే ముందు వాటికి ఏమైనా అంటుకొని ఉంటే నీళ్లు పోసి నానబెట్టుకోవాలి. అలా కాకుండా వాటిని స్టీలు, గట్టి స్క్రబ్బర్లతో రుద్దితే వాటిపై ఉండే పొర పోతుంది. దాని వల్ల కూరలు బాణలికి అంటుకుంటాయి. వాటిని సున్నితమై స్పాంజ్‌లతో మాత్రమే శుభ్రం చేసుకోవాలి. కూరలు కలిపేందుకు స్టీలు గరిటెలు ఉపయోగిస్తే బాణలిలో గీతలు పడి పొర దెబ్బతింటుంది. అలాగే అవి తడి ఆరిపోయేంత వరకూ కప్‌బోర్డ్‌లో భద్రపరచ కూడదు. లేదంటే తుప్పులాగా వస్తుంది. కాబట్టి తుడిచి పూర్తిగా ఆరనివ్వాలి.
- కూరగాయలు కోసేందుకు సాధారణంగా చాపింగ్ బోర్డులను ఉపయోగిస్తాం. వీటిల్లో ప్లాస్టిక్ వైతే చాకు పదునుపోతుంది. దాంతో కూరగాయలు కోయడానికి ఇబ్బంది. ప్లాస్టిక్‌కు బదులుగా చెక్క రకాలు ఉపయోగించాలి. చాకుల పదును అలాగే ఉంటుంది. పని తేలిక ఆరోగ్యం కూడా.
- చెక్క గరిటెలను డిష్‌వాషర్‌తోనూ, అంట్లుతోమే సబ్బుతోనూ శుభ్రం చేయకూడదు. అలా చేయటం వల్ల వాటిపైనున్న సున్నితమైన పొర తొలగి, పొడి బారి తొందరగా పాడవుతాయి. కాబట్టి చెక్క చాపింగ్ బోర్డులు, గరిటెల్ని వేడి నీళ్లలో కొద్ది లిక్విడ్ సోప్ వేసి కడగాలి.తర్వాత తడి దానంతట అదే ఆరుతుంది వదిలేయక కొద్ది శ్రద్ధ పెట్టి తుడిచి ఆరబెట్టుకుంటే ఎక్కువ కాలం మన్నుతాయి. ❑

**చెలి చిట్కా**

పావుకప్పు గులాబీ నీళ్లలో చెంచా బేకింగ్ సోడా కలిపి అందులో ముంచిన దూదితో హ్యాండ్‌బ్యాగ్ లోపల తుడవండి. క్రిములు దూరమవుతాయి. మంచి సువాసనా వస్తుంది. ❑

# సమోసా బిర్యాని..



వంటల్లో సరికొత్త ప్రయోగాలు చేస్తూ మన్ననలు పొందుతున్న వారిని ఎప్పటికప్పుడు చూస్తూనే ఉంటాం. దిన్నే వ్యాపకంగా మార్చుకుని రొటీన్‌కు భిన్నంగా ఆహారాన్ని అందిస్తున్న వారు కోకొల్లలు. ఎవరి పంథాలో వారు నచ్చి వంటకాన్నీ చేసి సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటున్నారు. అందులో ఒకటే ఇప్పుడు నెట్టింట్లో చక్కర్లు కొడుతుంది. అదే నమోసా బిర్యాని.. వేడి వేడి సమోసాను చూస్తే.. ఆవురావురమంటూ ఎప్పుడు తిందామా అనిపిస్తుంది. తలచుకుంటేనే నోటిలో నీళ్ల ఊరుతుంటాయి కొందరికి. మరి బిర్యాని గురించి చెప్పనక్కర్లేదు. బిర్యాని ప్రియులకి కొదవే లేదు. ఈ రెండు వంటకాల్లో దేని ప్రత్యేకత దానిదే. కానీ రెండు కలిపి చేసిన వంటకమే నమోసా బిర్యాని. ఇదేం కొత్త వంట అనుకోకండి. సమోసాలో ఆలూ, ఉల్లి, చికెన్, మొక్కజొన్న గింజలు స్టఫ్‌గా చేర్చడం ఒకప్పటి మాట. బిర్యాని మరికొందరు మాత్రం బిర్యానీ పరువు తీశారు అంటూ బాధపడుతున్నారు. ❑

# వివేకంతో వ్యామోహం తగ్గుతుంది..

**ప్రశ్న:** మాకు ఒకతే అమ్మాయి. ఆశలన్నీ ఆమె మీదే పెట్టుకున్నాము. కొడుకు అయినా, కూతురయినా ఒకతే అనుకున్నాము. కష్టపడి చదివిస్తున్నాము. అయితే ఆమెకు మాకంటే దారిన పోయే ఒకని ప్రేమే ఎక్కువయ్యింది. రెండేళ్ళ క్రితం ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుండగా అతనితో వెళ్ళిపోయింది. సకాలంలో ఆమె స్నేహితులు అందించిన సమాచారం వల్ల ఇద్దరిని పట్టుకోగలిగాము. అబ్బాయి తల్లిదండ్రులే వారిద్దరిని వారి బంధువుల ఇంటిలో దాచిపెట్టారు. మరుసటి రోజు గుడిలో పెళ్ళిచేయాలని నిర్ణయించుకున్నారు. ఇవన్నీ తెలియడంతో పోలీస్‌స్టేషన్‌లో కేసుపెట్టాము. పోలీసులు అబ్బాయికి, అతని తల్లితండ్రులను స్టేషన్‌కు పిలిపించి మందలించారు. అమ్మాయి మైనర్ కాబట్టి కిడ్నాప్ కేసు పెట్టవలసి వస్తుందని హెచ్చరించారు. దీంతో అబ్బాయి, అతని తల్లిదండ్రులు భయపడి అమ్మాయిని వదిలిపెట్టి వెళ్ళిపోయారు. అయితే అమ్మాయిలో ఎలాంటి మార్పు రాలేదు. ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నదానిలా ఉంటోంది అన్నం తినడం క్రమంగా తగ్గించివేసింది. బాగా బక్కచిక్కిపోయింది. చదువులో బాగా వెనకబడింది. మొదటి సంవత్సరం అత్తెసరు మార్కులతో పాసయ్యింది. రెండవ సంవత్సరం రెండు సబ్జెక్టులు ఫెయిలయ్యింది. ఇంటిలో ముభావంగా ఉంటోంది. అప్పుడప్పుడు తలనొప్పి, కాళ్ళు సలుపులు, నీరసం అంటున్నది. పదిరోజుల క్రితం తెలిసిన మెడికల్ స్టోరులో నిద్రమాత్రలు తీసుకుని పదిబిల్లలు మింగేసింది. షాపు అతనికి అనుమానం వచ్చి ఆమె మాత్రలు తీసుకున్న విషయం చెప్పారు. ఆమె నాకు సరిగా నిద్రపట్టడంలేదని, అబద్ధం చెప్పి నిద్రమాత్రలు తీసుకొచ్చింది. షాపు నుంచి ఫోన్ రాగానే ఇంటికివెళ్ళి చూస్తే బెడ్‌రూమ్‌లో ఘాడంగా నిద్రపోతున్నది. టాబ్లెట్‌లు చింపిన పేపర్లు మంచం కింద వేసింది. దీంతో విషయం అర్థమై ఆసుపత్రికి తీసుకెళ్ళి చికిత్స చేయించాము. రెండురోజుల తరువాత అనునయంతో ఆమెను బుజ్జగించి విషయం అడిగాము. తన మనసులో ఇప్పటికీ ఆ అబ్బాయే ఉన్నాడని చెప్పింది. అతను లేని జీవితం వృధా అనిపిస్తుందని తెలిపింది. చదువులో రాణించలేక, ఇష్టమైన వ్యక్తిని పొందలేక బాధపడటంకంటే చనిపోవడమే మేలని భావించానని చెప్పింది. గతంలో ఒకసారి చేతి మణికట్టువద్ద కోసుకుని చనిపోవాలని ప్రయత్నించినట్టు తెలిసింది. అమ్మాయి తెలివైనది. పదవతరగతి చదివే సమయంలో తాను డాక్టరు లేదా ఐఎఎస్ అధికారి కావలసి లక్ష్యంగా పెట్టుకున్నాని చెప్పేది. పదిలో మంచి మార్కులు సాధించింది. అయితే ఇంటర్‌లో చేరగానే ఆ అబ్బాయితో ప్రేమలో పడి జీవితాన్ని చెడగొట్టుకుంటున్నది. అతను ఇంటర్ ఫెయిలై ఒక షాపులో గుమాస్తాగా పనిచేస్తున్నాడు. అతని తండ్రి కూలి, తల్లి నాలుగిళ్ళల్లో పాచిపని చేసుకుని బ్రతుకుతున్నారు. ఉన్నత లక్ష్యాలు ఉన్న అమ్మాయి అతని మోజులో ఎలా పడిందో అర్థం కావడం లేదు. సమాజంలో డబ్బు, హోదా, సౌకర్యాలు, గౌరవం లాంటి అనేక అంశాలను గూర్చి వివరించినప్పటికి ఆమెలో మార్పు రావడం లేదు. అన్నింటికంటే ప్రేమే గొప్పదని వాదిస్తున్నది. బాగా చదువుకుని స్థిరపడేవరకు అబ్బాయిని దూరంగా పెట్టి, తరువాత కూడ నచ్చితే అతన్నే పెళ్లి చేసుకోమన్నాము. దానికి ఆమె వితండంగా వాదించింది. వాదన పెరిగితే మంచిది కాదని అంతటితో ఆపేశాము. ఈ వివరాలు విన్న నా మిత్రుడు ఆమెను సైకాలజిస్టు వద్దకు తీసుకెళ్లమని సలహా ఇచ్చారు. కన్న వారు ఇన్ని హితోపదేశాలు చేసినా మారని అమ్మాయి సైకాలజిస్టు చెప్పే మాటలు మాత్రం వింటుందా అన్నది మా అనుమానం. ఈ దశలో ఆమె మనసు మార్చి చదువుపై ఏకాగ్రత కుదిరేందుకు తగిన మార్గాలు సూచించ గలరు. - ఒక సోదరి,చిత్తూరు.





డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు


**జవాబు:** అమ్మా, మీ అమ్మాయి ఉద్వేగ లోపాలతో బాధ పడుతున్నది. జీవితం లో సాధించవలసిన లక్ష్యాలను గూర్చి ఆలోచించినట్లే అనేక అంశాలను గూర్చి ఆలోచిస్తుంటారు. అయితే కొన్ని ఆలోచనలు మనసును దారి తప్పిస్తుంటాయి. అలాంటి వారిలో ప్రేమ ఒకటి. సాధారణంగా మనసులో మెదిలే మోహం, కోర్కెలు నిలకడలేకుండా చేస్తుంటాయి. చిన్న వయస్సు అంటే యుక్త వయస్సులో ఉన్నవారు కొందరు ఆకర్షణకు గురవుతుంటారు. దీనికి హార్మోన్ల ప్రభావం ప్రధానమైనదిగా భావించాలి. ఆకర్షణ మోహాన్ని కలిగిస్తుంది. ఆ మోహానికి కొందరు ప్రేమ ముసుగు వేస్తుంటారు. యుక్త వయస్సులో ప్రేమలో పడేవారిలో అధిక శాతం ఆకర్షణ లేదా వ్యామోహానికి గురయ్యేవారే అంటే అతిశయోక్తికాదు. వ్యామోహాన్ని కలిగించే హార్మోన్లు ఎక్కువయినప్పుడు వివేకం నశిస్తుంది. అందుకే పెద్దలు అంటుంటారు 'కామాతురానాం నలజ్జనభయం'అని అంటే మోహం తలకెక్కినప్పుడు సామాజిక విలువలు, వ్యక్తిగత లక్ష్యాలు గుర్తుకురావు. దీనికీ భయపడని స్థితికి వస్తారు. అయితే అవరోధాలు ఏర్పడినప్పుడు బాధ, దిగులు, ఒత్తిడి పెరిగి డిప్రెషన్‌కు గురవుతారు. ఆత్మహత్యా ప్రయత్నాలు చేస్తుంటారు. ఈ దశలో సైకాలజిస్టులు వారికి కాగ్నెటివ్ బిహేవియర్ థెరపి చేస్తారు. వారి మనసు, వ్యక్తిత్వం, పరిస్థితిని గమనించి నెమ్మదిగా వివేకం కల్పిస్తారు. ఉపశమన మార్గాల ద్వారా ఒత్తిడి తగ్గించి మనసుకు స్వస్థత కలిగిస్తారు. వివిధ మార్గాలద్వారా మనసును మార్చి లక్ష్యంపై గురి కుదిరిస్తారు. సహజంగా మోహం పెరిగితే వివేకం నశిస్తుంది. అలాగే వివేకం కలిగిస్తే మోహం తగ్గుతుంది. ఈ సూత్రం ఆధారంగా సైకాలజిస్టులు కౌన్సెలింగ్ చేస్తుంటారు. ఒక్కోసారి హార్మోన్ల అసమతుల్యత అధికంగా ఉంటే సైకియాట్రిస్టుల వద్ద చికిత్స చేయించవలసి ఉంటుంది. ❑

వ్యధ

# శ్రద్ధ

ఆధ్యాత్మికం

సాయి అందరకూ తెలిపేది శ్రద్ధ వహింపుమని, సబూరీ (ఓర్పు) చూపుమని. నాగుల వెల్లటూరు వాస్తవ్యుడు శ్రీరాములునాయుడు. ఈయన గొలగలమూడి వెంకయ్య స్వామిని ఆరాధించేవాడు. ప్రతిరోజు వెంకయ్య స్వామి పటమునకు నైవేద్యమును రెండు వేళలా సమర్పించేవాడు. పటము ఏ సత్పురుషుని పటమైనా ఒకటే. అది సజీవమే. ఒకనాడు ఆయన పుల్లని నిమ్మపండును కోసి, స్వామి వారికి నైవేద్యంగా ఉంచాడు. ఆయన ఆ నిమ్మపండు రుచి చూడలేదు. ఆ పూట గడచినది. ఇంటి వద్దనుంచి ఆయనకు పేలపిండి వచ్చినది. దానిలో కొంత రాత్రికి దాచుకుని, కొంత భాగమును స్వామివారి పటమునకు నైవేద్యముగా పెట్టాడు. కొంచెం పిండిని తన నోటిలో వేసుకున్నాడు. అది పుల్లగాఉన్నది. అదేమిటని రాత్రికి దాచి ఉంచుకున్న పిండిని తిని చేస్తే అది మామూలుగానే ఉన్నది. వెంటనే వెంకటయ్యస్వామివారి పటం వైపు చూచాడు. 'నాకైతే నిమ్మపండు నైవేద్యం పెట్టావే? ఆ పులుపు నీవు తినగలవా? అని వెంకయ్యస్వామివారి హక్కు వినిపించింది. ఆ పులుపు తినలేకనే శ్రీరాములునాయుడు నిమ్మపండును రుచి చూడలేదు. తనకు పనికిరాని పండును నైవేద్యంగా పెట్టటమా? నాయుడుగారికి తెలిసివచ్చింది తన తప్పిదము. చేసే పని శ్రద్ధగా చేయాలని స్వామి తినగలిగినా పదార్థాలనే సమర్పించి ఉండవలసినది. సాయి బాబా మహాసమాధి చెందాడు. స్థూల శరీరం మహాసమాధిలోనే ఉన్నది. ఆ మహాసమాధికి మంగళ స్నానాలు చేయిస్తారు. అనంతరం రుతువును బట్టి వలువలను అంటే వస్త్రాలను ఆ మహాసమాధిపైన కప్పటం జరుగుతుంది. వేసవి కాలంలో ప్రత్తి వస్త్రాలను, శిశిర కాలంలో ఉన్ని వస్త్రాలను కప్పుతారు. ఆ రోజు మార్చి 8, 1936. అది కాకాడ ఆరతి సమయం. సాయి మహా సమాధిపై ఉన్ని వస్త్రాలు సమాధికి దూరంగా పడి ఉన్నాయి. సమాధిలోనువ్వ సాయికి వేసవి వేడి తగలకుండా ఆ వస్త్రాలు ప్రక్కకు జరిగాయి. ప్రత్తి వస్త్రాం మాత్రం కప్పబడి ఉన్నది. ఈ వింతను శ్యామా మొదలైన వారెందరో చూచారు. ఆ నాటి నుండి వేసవిలో ప్రత్తి వస్త్రాలను, శీతాకాలంలో ఉన్ని వస్త్రా లను కప్ప నారం భించారు సమాధిపై. జీవమున్న మనమే కాదు నిర్జీవ ములు (వస్త్రములు) సహితము బాబా సేవలో తరించాయి. తరిస్తాయి కూడా. మహనీయులు చిత్రపటాలైనా, మహాసమాధులైనా అవి సదా సజీవములే. వాటినుండే వారు తామ భక్తులనుకాపాడుతుంటారు. ప్రతి పనిని శ్రద్ధగా చేతుముగాక !



- యం.పి.సాయినాథ్

# సెమీస్‌కు దూసుకువెళ్లిన స్వియాటెక్

**పారిస్:** ఫ్రెంచ్‌ఓపెన్ గ్రాండ్‌స్లామ్‌లో మహిళల టెన్నిస్ నెంబర్‌వన్ ఇగా స్వియాటెక్ సెమీస్‌కు దూసుకుపోయింది. హ్యాట్రిక్‌ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌పై కన్నేసిన స్వియాటెక్ దానిని సొంతంచేసుకోడానికి మరో రెండడుగుల దూరంలో ఉంది. బుధవారం క్వార్టర్‌ఫైనల్‌లో ఆరోసీడ్ అమెరికాకు చెందిన కోకోగాఫ్‌పై 6-4, 6-2 వరుససెట్లలో గెలిచింది. మ్యాచ్‌లో ఒక ఏస్ సంధించిన



స్వియాటెక్ నాలుగుబ్రేక్‌పాయింట్స్ సాధించగా రెండు ఏస్‌లు సంధించడంతోపాటు రెండు డబుల్ ఫాల్ట్స్ చేసిన కోకోగాఫ్ ఒకే ఒక్కబ్రేక్‌పాయింట్ సాధించింది. మరో క్వార్టర్‌లో బ్రెజిల్‌కు చెందిన హదాద్ మయియా ట్యునీషియాకు చెందిన జెబర్‌పై 3-6, 7-6, 6-1తో గెలిచి సెమీస్‌కు ప్రవేశించింది. గురువారం జరిగే సెమీస్‌లోబ్రెజిల్‌కు చెందిన హదాద్ మయియాతో స్వియాటెక్ తలపడుతుంది.

# సోహామ్‌ను అండర్సన్‌గా పొరబడిన హర్షాబోగ్లే

**లండన్:** క్రికెటర్లతో సమానంగా పాపులారిటీ సంపాదించిన కామెంటేటర్లలో హర్షాభోగ్లే నంబర్‌వన్ అని చెపాల్సిందే. తన వ్యాఖ్యానంతో ఆకట్టుకునే బోగ్లేకు ఇంటాబయటా కూడా ఫాన్స్ ఎక్కువే. తాజాగా ఓవల్ వేదికగా టీమిండియా ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌కు వ్యాఖ్యాతగా వచ్చాడు. అయితే 61 ఏళ్ల హర్షాభోగ్లే జేమ్స్ ఆండర్స్ విషయంలో గందరగోళానికి గురయ్యాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌మ్యాచ్‌ప్రారంభానికి ముందు టీమిండియా బౌలింగ్‌క్యాంప్‌లో జేమ్స్ ఆండర్సన్‌ప్రత్యక్షం అంటూ పేర్కొన్నాడు. టీమిండియా బౌలర్లకు బౌలింగ్‌లో టిప్స్ ఇచ్చినట్లు వ్యాఖ్యానించాడు. కానీ రియాల్టీలో ఆతడు జేమ్స్ ఆండర్సన్‌కాదు. సోహమ్‌దేశాయ్. ప్రస్తుతం టీమిండియాకు స్ట్రెంత్ అండ్ కండిషనింగ్‌కోచ్‌గా ఉన్నాడు. సైడ్ యాంగిల్‌లో సోహమ్ జేమ్స్ ఆండర్సన్‌లాగే ఉంటాడు. అందుకే బోగ్లే అదేంటి ఆండర్సన్ టీమిండియా క్యాంప్‌లో ఏంచేస్తున్నాడని కన్ఫ్యూజన్‌కు గురయ్యాడు. కాసేపటి తర్వాత విషయం తెలుసుకుని నాలుక కరుచుకన్న హర్షా తన తప్పిదాన్ని సరిదిద్దుకున్నాడు.



# ఒడిశా రైలుప్రమాద మృతులకు ఆసీస్, టీమిండియా జట్ల సంతాపం

## నల్లబ్యాడ్జీలు ధరించి మ్యాచ్‌కు హాజరు

**లండన్:** ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ మ్యాచ్‌కు ముంచేతికి నల్లటి బాండ్స్ ధరించి టీమిండియా జట్టు హాజరయింది. ఒడిశా రైలు ప్రమాద మృతులకు సంతాపంగా రెండుజట్ల ఆటగాళ్ళు,మ్యాచ్ అధికారులు ఇలా నల్ల బ్యాడ్జీలు, నల్లటి బాండ్లు ధరించి రైలుప్రమాద మృతులకు నివాళులర్పించారు.

మ్యాచ్‌ప్రారంభించే ముందు జాతీయ గీతం ఆలపించే సమయంలో రెండునిమిషాలపాటు మౌనం కూడా పాటించారు. ఈనెల 2వ తేదీ ఒడిశాలో మూడురైళ్లు ఢీకొన్ని ఘోర ప్రమాదంచోటుచేసుకున్న సంగతి తెలిసిందే. 288 మంది ప్రాణాలు కోల్పోగా వెయ్యిమందికిపైగా గాయపడ్డారు. ఇందుకు సంబంధించి నివాళులర్పించి మౌనం పాటిస్తున్న టీమిండియా ఫోటోను బిసిసిఐ విడుదలచేసింది. కాగా ఈమ్యాచ్‌లో టాస్ గెలిచి టీమిండియా ఫీల్డింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్, వాతావరణపరిస్థితు లనేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నట్లు కెప్టెన్ రోహిత్‌శర్మ చెప్పాడు.

వికెట్ పేసర్లకు అనుకూలంగా ఉండటంతో ఏకైక స్పిన్నర్‌తో బరిలోకి వస్తున్నట్లు రోహిత్ చెఅప్పడు. వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్‌ను జట్టుకూర్పులోభాగంగానే పక్కనపెట్టా మన్నాడు. ఎక్స్‌ట్రాపేసర్ శార్దూల్‌ఠాకూర్ బరిలోకి దిగితే మూడో పేసర్‌గా ఉమేష్ యాదవ్ తుదిజట్టులో చోటు దక్కించుకున్నాడు. కీపర్‌గా కెఎస్‌భరత్‌ను ఒకేచేసిన టీమ్ ఇషాన్‌కిషన్‌ను పక్కనపెట్టింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియాకు మహ్మద్‌సిరాజ్ దిమ్మతిరిగే షాకిచ్చాడు. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్‌లోనే ఓపెనర్ ఉస్మాన్ ఖవాజాను కీపర్‌క్యాచ్‌గా పెవిలియన్‌కు పంపించాడు. క్రీజులోకి వచ్చిన మార్నస్ లబుషేన్‌తో కలిసి వర్నార్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపిస్తున్నాడు.

# రెండుపిచ్‌లు సిద్ధం చేసిన ఐసిసి

**లండన్:** ఓవల్‌వేదికగా జరుగుతున్న ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌కోసం ఐసిసి రెండు పిచ్‌లను సిద్ధంచేసింది. ఏదైనా అనుకోని ఘటన వల్ల మ్యాచ్‌మధ్యలో ఆగిపోతే అనే అనుమానంతోనే రెండుపిచ్‌లు తయారుచేసింది. అయితే కేవలం ముందుజాగ్రత్తకోసం మాత్రమేనని ఐసిసి చెపుతోంది. లండన్‌లోప్రస్తుతం ఆయిల్ నిరసనలు భారీ స్థాయిలో జరుగుతున్నాయి. ఈనిరసనకారులు ఓవల్‌స్టేడియంలో మ్యాచ్ ఆడే సమయంలో అడ్డంకులు కలిగిస్తే అన్న అనుమానంతో మ్యాచ్‌మధ్యలో పిచ్‌మార్చాల్సి వస్తే అందుకు అనుగుణంగా ఐసిసి రెండుపిచ్‌లు తయారుచేసింది. భారత్, ఆస్ట్రేలియా జట్లకుముందుగానే ఐసిసి వివరించింది. ఒకవేళ వేదిక మార్చాల్సివస్తే అంపైర్లు ఇద్దరు కెప్టెన్లతో చర్చించి ఒక నిర్ణయం వెల్లడిస్తారని ఐసిసివివరించింది. ఈక్రమంలో సడెన్‌గా పిచ్‌మార్చడంవల్ల ఒక జట్టుకు అనవసరంగా మేలు




జరగకుండా చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. రెండు పిచ్‌లలో కొన్ని భేదాలు ఉన్నప్పటికీ దాదాపుగా ఒకేలా బౌలర్లకు సహకరిస్తాయని కూడా తెలుస్తోంది. ఐసిసి భయపడుతున్న ఘటనలు ఇక్కడ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటే రెండోపిచ్ అవసరం ఉండదని అక్కడి ఫ్యాన్స్ పేర్కొంటున్నారు. జస్ట్ స్టాఫ్ ఆయిల్ నిరసనకారులనుంచి ఇబ్బందులు రావచ్చని ముందుగానే అంచనావేస్తున్నారు. ఆసీస్‌టీమ్ బస్సు ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. దీనితో శిక్షణకోసం సరైన సమయానికి సైతం రాలేకపోయింది. పోలీసులు రంగంలోకి దిగిట్రాఫిక్ క్లియర్‌చేయడంతో ఆసీస్‌జట్టు ఓవల్‌కు చేరుకోగలిగింది. గతవారం ఐర్లాండ్ టెస్టుమ్యాచ్ ఆడేందుకు లార్డ్స్‌కువెళుతున్న ఇంగ్లండ్ టీమ్‌కు సైతం ఈ ఆందోళనకారులు ఇలాగే అడ్డుతగిలారు. వీటినుంచి అధిగమించేందుకే ఇపుడు రెండుపిచ్‌లను సిద్ధంచేసినట్లు సమాచారం.



# పాండ్యా కెప్టెన్సీలో కివీస్ టి20 సిరీస్

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌ముగిసిన తర్వాత టీమిండియా వెస్టిండీస్ పర్యటనకు వెళుతోంది. జులై 12నుంచి ఆగస్టు 13వరకూ రెండు టెస్టులు, మూడు వన్డేలు, ఐదు టి20లు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈపర్యటనకు సంబంధించిన షెడ్యూలును వెల్లడించారు. ముందుగా 12-16 తేదీలమధ్య తొలిటెస్టు, జులై 14-20మధ్య రెండోటెస్టు జరుగుతుంది. ఈ రెండు టెస్ట్‌మ్యాచ్‌లకు ట్రిడాడ్‌లోని డొమినికా, బ్రియాన్‌లారా క్రికెట్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనున్నాయి. మూడు వన్డేల సిరీస్ జులై 27నుంచి రెండో వన్డే జులై 29, మూడో వన్డే ఆగస్టు 1న జరుగుతుంది. ఐదు టి20ల సిరీస్ ఆగస్టు 4నుంచి 13వరకూ జరుగుతుంది. ఆగస్టు నాలుగు, ఆరు, ఎనిమిది, 12, ఆగస్టు 13న టి20 మ్యాచ్‌లు జరుగుతాయి. వెస్టిండీస్ పర్యటనలోభారత్ ఆడే మూడు సిరీస్‌లను ఓటిటి ప్లాట్‌ఫామ్ జియోసినిమా ఉచితంగా ప్రసారంచేస్తుంది. ఈ ఏడాది వన్డే ప్రపంచకప్, టెస్టుఛాంపియన్‌షిప్‌ఫైనల్‌కోసం వన్డేలు టెస్టుమ్యాచ్‌ల్లో రోహిత్ సారథ్యంలోపూర్తిస్థాయి జట్టుతో టీమిండియా బరిలోకి దిగుతుంది. అయితే టి20 సిరీస్‌కు మాత్రం హార్ధిక్‌పాండ్యా సారథ్యం తీసుకుంటాడని అంచనా.

# ఈముగ్గురూ రాణించకపోతే కెరీర్ క్లోజ్!




**లండన్:** ప్రతిష్టాత్మకంగా ఆరంభం అయిన ప్రపంచ టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌మ్యాచ్‌లో ఈముగ్గురు స్టార్లు విజృంభించి ఆడాల్సి ఉంటుంది. ముందుగా బౌలింగ్ ఎంచుకున్న ఈమ్యాచ్‌లో రాణించకపోతే ముగ్గురు టీమిండియా ప్లేయర్ల కెరీర్ ముగిసినట్లేనని క్రికెట్ పండితులు హెచ్చరిస్తున్నారు. మహ్మద్‌సిరాజ్ అద్భుతమైన ఫామ్‌తో టీమిండియాలోకి దూసుకొచ్చాడు. దీనితో ఉమేష్‌యాదవ్ స్థానం ప్రమాదంలోపడింది. అయితే టీమిండియా పేస్‌గుర్రం జస్‌ప్రీత్‌బుమ్రా గాయంతో జట్టుకు దూరం అయ్యాడు. ఈక్రమంలో ఉమేష్‌కు ఛాన్స్ వచ్చింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో చివరి రెండు టెస్టుల్లో ఆడిన ఉమేష్ కేవలం మూడు వికెట్లే తీసుకున్నాడు. పేసర్లకు అనుకూలించే ఇంగ్లండ్‌లోకూడా ఆతడు ఫెయిలయితే ఇక బుమ్రా వచ్చాక ఆతనికి జట్టులో చోటు దక్కడం మరింత కష్టంగా మారుతుంది. అజింక్యారహానె విదేశాల్లో భారత్‌తరపున ఆడి అద్భుతంగా రాణించాడు. గత ఏడాద ఇజనవరిలో దక్షిణాఫ్రికా సిరీస్ తర్వాత ఆతడిని జట్టులోనుంచి తీసేసారు.

వరుసగా విఫలం అవుతున్న ఆతడు మళ్లీ దేశవాళీల్లో సత్తాచూపించాలి. ఈక్రమంలోనే ఇరానీ ట్రోఫీలు అదరగొట్టిన రహానే ఇటీవల ఐపిఎల్‌లో కూడా చెలరేగిపోయాడు. దీనితోమళ్లీ టీమిండియాలోకి వచ్చాడు. ఈమ్యాచ్‌లో విఫలం అయితే రహానె కెరీర్ ముగిసినట్లే. ఆస్థానం భర్తీకోసం శ్రేయస్ అయ్యర్ రెడీగా ఉన్నాడు. ఇక శార్దూల్‌ఠాకూర్ విషయానికి వస్తే 2018 టెస్టుల్లో అరంగేట్రంచేసాడు. విదేశాల్లో ఆడుతున్న సిరీస్‌లకు మాత్రమే ఆతడిని ఎంపికచేస్తూ రావడంతో ఇప్పటివరకూ కేవలం ఎనిమిది మ్యాచ్‌లే ఆడాడీ ఆల్‌రౌండర్. డబ్ల్యుటిసి ఫైనల్ జీవితంలో ఒకే ఒక్కసారి దక్కిన అవకాశం అని శార్దూల్‌చెప్పాడు. ఇప్పటివరకూ ఆతను ఓవల్‌స్టేడియంలో ఒక్కమ్యాచ్ మాత్రమే ఆడాడు. ఆ మ్యాచ్‌లో 117 పరుగులుచేయడంతోపాటుమూడు వికెట్లు తీసాడు. ఇపుడు రాణిస్తే ఆతని టెస్టుకెరీర్‌కు కావలిసినంతగా బూస్టప్ అందుతుంది.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 7:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ద్రవ్యోల్బణం దిగొస్తున్న నేపథ్యంలో కేంద్ర బ్యాంకు కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించే అవకాశం ఉందన్న సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపింది. మే నెలలో చైనా ఎగుమతులు పడిపోయాయన్న వార్తల నేపథ్యంలో ఆసియా సూచీలు కూడా బుధవారం మిశ్రమంగా ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 350.08 పాయింట్లు లాభపడి 63,142.96 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 127.40 పాయింట్లు పెరిగి 18,726.40 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ. 82.54 వద్ద నిలిచింది. నెస్లే ఇండియా, టాటా స్టీల్, టాటా మోటార్స్, భారతీఎయిర్‌టెల్, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, టిసిఎస్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, యాక్సిస్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి, బజాజ్ ఫైనాన్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు క్షీణించాయి. గుజరాత్‌లో 40 మెగావాట్ల హైబ్రిడ్ ప్రాజెక్టు ఏర్పాటు నిమిత్తం కెపిఐ ఎనర్జీకి లెటర్ ఆఫ్ ఇంటెంట్ అందింది. దీంతో కంపెనీ షేరు 1.88 శాతం పెరిగి రూ.539.50కి చేరింది. ఎన్‌ఎస్‌ఇ, బిఎస్‌ఇలో కలిపి 11.1 శాతం సుజ్లాన్ ఎనర్జీ షేర్లు చేతులు మారాయి. దీంతో కంపెనీ షేరు విలువ 17.62 శాతం పెరిగి రూ. 14.35కు చేరింది.



# ఆధార్‌తో గూగుల్‌పే పేమెంట్స్

**ముంబై, జూన్ 7:** గూగుల్‌పే యూజర్లకు కొత్త ఫీచర్ అందుబాటులోకి వచ్చింది. ఆధార్‌తో యుపిఐ చెల్లింపుల కోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు యూజర్లు గూగుల్‌పే యాప్‌లో నమోదు చేసుకోవచ్చు. ఆధార్ ఆధారిత యుపిఐ ఆన్‌బోర్డింగ్ విధానం ద్వారా గూగుల్‌పే యూజర్లు డెబిట్ కార్డు లేకుండానే తమ యుపిఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు. కోట్లాది మంది యుపిఐ చెల్లింపులను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇది చాలా మంది వినియోగదారులకు యుపిఐ ఐడీలను సెటప్ చేసుకునేందుకు, డిజిటల్ చెల్లింపులు చేయడానికి ఈ ఫీచర్ వీలు కల్పిస్తుందని భావిస్తున్నారు.




ఆధార్‌తో యుపిఐ పేమెంట్ అవకాశం ప్రస్తుతానికి ఎంపిక చేసిన కొన్ని బ్యాంకుల కస్టమర్లకు మాత్రమే ఉండగా త్వరలో మరిన్ని బ్యాంకులు ఈ సదుపాయాన్ని తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆధార్ ద్వారా యుపిఐ చెల్లింపులను వినియోగించుకోవాలంటే ఆధార్, బ్యాంకులో నమోదు చేసుకున్న ఫోన్ నంబర్ ఒకటే అయి ఉండాలి. అలాగే బ్యాంకు ఖాతా ఆధార్‌తో లింక్ చేసి ఉండాలి. గూగుల్ పే యాప్‌లో వినియోగదారులు డెబిట్ కార్డు లేదా ఆధార్ ఆధారిత యుపిఐ నమోదును ఎంపిక చేసుకోవచ్చు. ఆధార్‌ని ఎంచుకుంటే నమోదు ప్రక్రియను ప్రారంభించడానికి వారి ఆధార్ నంబర్‌లోని మొదటి ఆరు అంకెలను నమోదు చేయాలి. ప్రామాణీకరణ దశను పూర్తి చేయడానికి ఆధార్, బ్యాంకు నుంచి వచ్చిన ఒటిపిలు నమోదుచేయాలి. తర్వాత ప్రక్రియను బ్యాంకు పూర్తి చేశాక యుపిఐ పిన్‌ని సెట్ చేసుకోవచ్చు.

# కృత్రిమ మేధలో టిసిఎస్ పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జూన్ 7:** వ్యాపారాల్లో కృత్రిమ మేధ వంటి అత్యాధునిక సాంకేతికతల ప్రాధాన్యం పెరుగుతోందని ఐటి దిగ్గజం టిసిఎస్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు. అలాగే క్లౌడ్, ఐఒటి వంటి వాటిలో ఉన్న శక్తిని కంపెనీలు అందిపుచ్చుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టిసిఎస్ ఆయా సాంకేతికతలపై పెట్టుబడులు పెడుతోందని తెలిపారు. షేర్‌హోల్డర్లకు రాసిన లేఖలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత ఆర్థిక సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా వాణిజ్య రంగంలో అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ తెలిపారు. అయినప్పటికీ, టిసిఎస్ 17.6శాతం వృద్ధి సాధించిందని వెల్లడించారు. అలాగే 34.1 బిలియన్ డాలర్ల విలువ చేసే ఆర్డర్లతో గత సంవత్సరాన్ని బలంగా ముగించామని పేర్కొన్నారు. పరిశ్రమలు, వ్యాపారాల్లో వస్తున్న మార్పులకు




అనుగుణంగా టిసిఎస్ ఏఐ సాంకేతికతలో పెట్టుబడులు పెడుతోందని చంద్రశేఖరన్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్త సాంకేతికతలు, ఆవిష్కరణల్లో గణనీయ పెట్టుబడులు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే ఐటి ఇండస్ట్రీ వృద్ధికి దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఏఐ ఆధారిత ఉత్పత్తులపై టిసిఎస్ దృష్టిసారించిందని పేర్కొన్నారు. 5జి, ఐఒటి, జనరేటివ్ ఏఐ, వర్చువల్ రియాలిటీ, మెటావర్స్, డిజిటల్ ట్విన్ వంటి కొత్తతరం సాంకేతికల్లో రానున్న రోజుల్లో పెట్టుబడులు భారీ ఎత్తున పెరుగుతాయని చంద్రశేఖరన్ అంచనా వేశారు. మరోవైపు వీటికి అనుగుణంగా తమ ఉద్యోగుల నైపుణ్యాలను పెంపొందిస్తామని తెలిపారు. ఇటీవలే కంపెనీని వీడిన సిఇఒ రాజేశ్ గోపీనాథన్‌కు ఈ సందర్భంగా చంద్రశేఖరన్ కృతజ్ఞతలు తెలిపారు. కంపెనీ వృద్ధిలో ఆయన పాత్రను కొనియాడారు.

# బిఎస్ఎన్ఎల్ పరిరక్షణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్

**న్యూఢిల్లీ, జూన్ 7:** భారత టెలికం రంగంలో ప్రస్తుతం అతి పెద్ద పోటీ కొనసాగుతోంది. ఒకప్పటిలా కాకుండా ఇప్పుడు కంపెనీల సంఖ్య భారీగా తగ్గింది. ప్రధానంగా పోటీ రెండు, మూడు కంపెనీల మధ్యనే కొనసాగుతోంది. ఈ క్రమంలో ప్రైవేటు టెలికం ఆపరేట్లకు గట్టిపోటీ ఇచ్చేందుకు ప్రభుత్వ యాజమాన్యంలోని బిఎస్ఎన్ఎల్ వేగంగా దూసుకొస్తోంది. ఇప్పటికే 4జి సేవలను ప్రారంభించిన సంస్థ సేవల నాణ్యతను పెంచుకునేందుకు టాటాలకు చెందిన టిసిఎస్‌తో జతకట్టింది. టెక్నాలజీని అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇదే క్రమంలో బిఎస్ఎన్ఎల్ ఉనికిని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలుస్తోంది. ఇందుకుగాను కేంద్ర మంత్రివర్గం 89,047 కోట్ల రూపాయలతో అతిపెద్ద పునరుద్ధరణ ప్యాకేజీని ఆమోదించిందని ఒక నివేదిక వెల్లడించింది. అత్యంత విశ్వసనీయమైన వ్యక్తుల నుంచి అందిన సమాచారం మేరకు ఈ వివరాలు వెల్లడిస్తున్నట్లు పేర్కొన్నారు.




దీనికి ముందు అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలి కమ్యూనికేషన్స్ కంపెనీ మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్‌ని మూసివేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కూడా తెలిపింది. ఈ క్రమంలో దేశంలో బిఎస్ఎన్ఎల్ తన 4జి నెట్‌వర్క్ విస్తరణ కోసం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఐటిఐకి 3,889 కోట్ల రూపాయలు విలువైన ముందస్తు కొనుగోలు ఆర్డర్‌ని అందచేసింది.

# టొరెంట్ పవర్‌కు జాక్‌పాట్..

**ముంబై, జూన్ 7:** ప్రముఖ పునరుత్పాదక శక్తి సంస్థ టొరెంట్ పవర్ ఇప్పుడు స్టోరేజ్ సొల్యూషన్స్ స్పేస్‌లోకి ప్రవేశించింది. 3 హైడ్రో ప్రాజెక్టుల కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. దీంతో ఇంట్రాడేలో టొరెంట్ పవర్ షేర్లు రికార్డుస్థాయిలో దాదాపు 9శాతం మేర లాభపడ్డాయి. 5,700మెగావాట్ల సామర్థ్యం గల 3 పంప్డ్ స్టోరేజీ హైడ్రో ప్రాజెక్ట్‌ల కోసం ఈ ఒప్పందం జరిగినట్లు తెలుస్తోంది. 'ఈ ప్రాజెక్టుల పెట్టుబడి సుమారు 27 వేల కోట్లు. నిర్మాణ కాలంలో సుమారు 13,500 మందికి ఉపాధిని కల్పిస్తాయి. వీటిని 5 సంవత్సరాల వ్యవధిలో అమలు చేయాలని టొరెంట్ భావిస్తోంది' అని ఎక్ఛేంజ్ ఫైలింగ్‌లో కంపెనీ తెలిపింది. ఈ వార్తల నేపథ్యంలో టొరెంట్ పవర్ ఇంట్రాడే డీల్స్‌లో 8.8శాతం పెరిగి రికార్డు గరిష్టస్థాయి 666కి




చేరుకుంది. దీంతో జనవరి 30, 2023న నమోదైన యేడాది కనిష్టస్థాయి 430.90 కంటే 54 శాతం ఎక్కువగా ఉన్నట్లయింది. గత యేడాదిలో 33శాతం, 2023 నుంచి ఇప్పటి వరకు 35శాతం స్టాక్ పురోగమించింది. మే తర్వాత జూన్‌లో ఇప్పటి వరకు 19శాతానికిపైగా పెరిగింది. రాయ్‌గఢ్ జిల్లాలోని కర్జాత్‌లో 3వేల మెగావాట్లు, పుణె జిల్లాలోని మావల్‌లో 1,200 మెగావాట్లు, జున్నార్‌లో 1,500 మెగావాట్లతో టొరెంట్ గుర్తించిన మూడు ప్రదేశాలలో ఈ ప్రాజెక్టులను అమలు చేయనున్నట్లు కంపెనీ తెలిపింది. రోజువారీ ప్రాతిపదికన కనీసం ఆరు గంటల ఎనర్జీ స్టోరేజ్‌ను అందించే విధంగా ఈ ప్రాజెక్టులు రూపొందించబడినట్లు వెల్లడించింది.

# భారత్ అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్

**ముంబై, జూన్ 7:** ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ వరకు వ్యాపారాలను టాటా గ్రూప్ కలిగి ఉంది. దేశంలో పురాతనమైన వ్యాపారసంస్థల్లో ఒకటిగా ఉన్న టాటాలు సమాజానికి సంపదను తిరిగి ఇచ్చేందుకు తమ లాభాలను వినియోగిస్తుంటారు. ఈ క్రమంలో భారతదేశపు అత్యంత విలువైన బ్రాండ్‌గా టాటా గ్రూప్ తనస్థానాన్ని నిలుపుకుంది. బ్రాండ్ ఫైనాన్స్ విడుదల చేసిన నివేదిక ప్రకారం టాటా గ్రూప్ 26.4 బిలియన్ డాలర్ల విలువతో అత్యంత విలువైన బ్రాండ్‌గా నిలిచింది. ఇదే క్రమంలో దేశీయ ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ రెండో స్థానాన్ని నిలబెట్టుకుంది.




కరోనా తర్వాత అనిశ్చిత రాజకీయ భౌగోళ పరిస్థితుల్లో దేశంలోని టాప్-100 అత్యంత విలువైన బ్రాండ్‌లు సమిష్టిగా వృద్ధిని ప్రదర్శించాయి. టాటా గ్రూప్ బ్రాండ్ విలువ గత సంవత్సరంతో పోలిస్తే 10.3 శాతం పెరిగి 26.4 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంత అత్యధిక విలువను సాధించిన మొదటి కంపెనీ ఇది. ప్రపంచవ్యాప్తంగా టాప్-500 కంపెనీల జాబితాలో నిలిచిన ఏకైన భారతీయ బ్రాండ్‌గా టాటా గ్రూప్ నిలిచింది. సాంకేతిక వినియోగం ద్వారా గత రెండేళ్లలో టాటా గ్రూప్ వ్యూహాత్మక పరివర్తనకు గురైందని బ్రాండ్ ఫైనాన్స్ డైరెక్టర్ సావియో డిసౌజా తెలిపారు. ఇదే క్రమంలో దేశంలో అత్యంత విలువైన కంపెనీల జాబితాలో ఇన్ఫోసిస్ అనిశ్చితుల మధ్య రెండవ స్థానాన్ని కొనసాగించింది. ఇదే సమయంలో మహీంద్రా గ్రూప్ టాప్-10 అత్యంత విలువైన బ్రాండ్‌ల జాబితాలోకి ప్రవేశించింది. ఈ క్రమంలో మహీంద్రా గ్రూప్ 7 బిలియన్ డాలర్ల బ్రాండ్ విలువతో ఏడవ స్థానంలో నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.